సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com/leaderramanamurthy/

మంగళవారం • 30 జనవరి 2018 । సంపుటి : 20 సంచిక : 183 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

వెబ్‌సైట్ ఉన్నా... లేనట్టే..!



Server Error

404 - File or directory not found.

The resource you are looking for might have been removed, had its name changed, or is temporarily unavailable.

నిరుపయోగంగా 'విశాఖపట్నం' అధికారిక వెబ్‌సైట్

- "404 ఫైల్ నాట్ ఫౌండ్" అంటూ సంకేతాలు
- అధికారుల అలసత్వం.. మొక్కుబడిగా నిర్వహణ
- కనీస సమాచారం లేదు.... కీ కాంటాక్ట్స్ విభాగంలో ప్రయోజనం ఉండదు
- ముఖ్యమైన సమాచారం దొరకక ఇబ్బందులు.. పలువురి అసహనం

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

విశాఖపట్నం జిల్లాకు సంబంధించిన అధికారిక వెబ్‌సైట్ www.visakhapatnam.nic.in ఏదో ఉందంటే ఉందన్న పేరుకే తప్ప నిజంగా అవసరం అయ్యే సరికి పనికి రావడం లేదు. అధికారులు కూడా దీని నిర్వహణను మొక్కుబడిగా వదిలేయడంతో ఉన్నా లేనట్టే అవుతోంది. జిల్లా సమాచారం కోసం ఈ వెబ్ సైట్‌ని ఎవరైనా సందర్శిస్తే ఒకటికి పది సార్లు ప్రయత్నించినా వారు కోరుకున్న సమాచారం లభించడం లేదు. భారత ప్రభుత్వం ఐటీ శాఖ, ఆంధ్రప్రదేశ్ నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ హోస్ట్ చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ద్వారా నిర్వహించబడుతున్న ఈ వెబ్ సైట్ ఓపెన్ చేయగానే సాధారణ సమాచారంతో పాటు ముఖ్యమైన సమాచారం కూడా దొరకకపోవడంతో చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. ప్రధాన వెబ్‌సైట్ ఓపెన్ చేశాక, వివిధ కాటగిరీలకు సంబంధించిన సమాచారాన్ని అందించే బటన్‌లు ఉంటాయి. అవసరాన్ని బట్టి మనకు కావలసిన బటన్‌ను నొక్కడం ద్వారా సైట్‌లో కొత్త పేజీ ఓపెన్ అయ్యి, సంబంధిత సమాచారం లభిస్తుంది. అయితే ఈ వెబ్ సైట్‌లో చాలా బటన్‌లు పనిచేయడం లేదు. ప్రధానంగా జిల్లాకు చెందిన ప్రముఖుల ఫోన్ నెంబర్లు, మొదలైన వివరాలు తెలిపే బటన్‌లు నిరుపయోగంగా ఉంటున్నాయి. జిల్లా మంత్రులు, మిగతా 2లో ▶



ప్రకృతి శాంతికై సాగరతీరాన జరిగే మహా సంకల్పం సందర్భంగా నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న హనుమాన్ చాలీసా భక్తులు - వార్త 3వ పేజీలో

అక్రమనిర్మాణాల కూల్చివేతకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

2019 డిసెంబరు నాటికి అందరికీ గృహాలు

ఆన్‌లైన్ ప్లాన్ అప్రూవల్‌కు విశేషస్పందన

విశాఖకు 1.58 గృహాలు అవసరం

మున్సిపల్‌శాఖామంత్రి నారాయణ

న్యూస్‌లీడర్ @ విశాఖ సిటీ

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అక్రమనిర్మాణాల కూల్చివేతకు ప్రత్యేకంగా డైరెక్టర్ ఆఫ్ ప్లానింగ్ విజయవాడ ఆద్వర్యంలో మిగతా 3లో ▶



ఏసీబీ వలలో.. అవినీతి కుమారుడు



వుడా అధికారిపై ఏసీబీ దాడులు

- రూ.10 కోట్లకు పైగా అక్రమ ఆస్తులు
- కీలక పత్రాలు, సొత్తు, బ్యాంకు లాకర్లు స్వాధీనం
- ఏకకాలంలో 12 చోట్ల తనిఖీలు

బంధువులు, స్నేహితుల ఇళ్లలో సోదాలు

బినామీ ఆస్తులు, వ్యవసాయ భూములు, అక్రమ ఆస్తులు గుర్తింపు



సోదాల్లో బయటపడిన కత్తి, ఆభరణాలను చూపిస్తున్న ఏసీబీ డీఎస్పీ ప్రసాద్

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

విశాఖ నగరపాలక సంస్థ (వుడా)లో మరో కుంభకోణం వెలుగుచూసింది. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నారన్న ఫిర్యాదులపై ఏసీబీ అధికారులు వుడా అడిషనల్ చీఫ్ అర్బన్ ప్లానర్ పసుపర్తి ప్రదీప్‌కుమార్ నివాసంతో పాటు, బంధువులు, స్నేహితుల ఇళ్లలో సోమవారం ఉదయం సోదాలు నిర్వహించారు. సంపత్ వినాయక గుడి సమీపంలోని నటరాజ్ టవర్స్‌లో ఆయన మిగతా 2లో ▶

ఇంజనీరింగ్ మాకొద్దు బాబోయ్

సాఫ్ట్‌వేర్‌లో తగ్గిన అవకాశాలు

20 శాతానికే మంచి ఉద్యోగాలు

ఇతర కోర్సులను సూచిస్తున్న నిపుణులు



న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

ప్రస్తుత కాలంలో ఇంజినీరింగ్ డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థుల పరిస్థితి దయనీయంగా ఉంటోంది. లక్షలు ఖర్చుచేసి, నాలుగేళ్ళ పాటు కష్టపడి చదివినా సరైన ఉద్యోగం దొరికే పరిస్థితులు కనబడడం లేదు. గతంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం అభివృద్ధి పథంలో ఉన్నప్పుడు సాఫ్ట్‌వేర్ పరిశ్రమకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. వందల సంఖ్యలో సాఫ్ట్‌వేర్ సంస్థలు పుట్టుకు రావడంతో సాఫ్ట్‌వేర్ నిపుణులకు డిమాండ్ ఏర్పడింది. పెద్ద సంఖ్యలో ఇంజనీరింగ్ విద్యార్థులకి ఉపాధి అవకాశాలు లభించాయి. జీతాలు కూడా మిగతా 2లో ▶

గట్టిగా మాట్లాడితే జీతాలివ్వను

వీవీ రమణ షుగర్స్ కార్మికులపై మంత్రి సోమిరెడ్డి విరగబాటు

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

ఏయ్... ఏంటి గట్టిగా మాట్లాడుతున్నారు.. గట్టిగా మాట్లాడితే జీతాలివ్వను... ఇంకా ఎక్కువ మాట్లాడితే అసలు మీకు ఎప్పటికీ జీతాలు రాకుండా చేస్తాను అంటూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి తుమ్మపాల వీవీ రమణ సుగర్స్ ఒప్పంద కార్మికులపై విరుచుకు పడ్డారు. న్యాయంగా తమకు రావాల్సిన జీతాలను అడగడానికి, తమ ఇబ్బందులు చెప్పుకోవడానికి మంత్రిని కలిస్తే అటు నుంచి సమాధానం అనూహ్య రీతిలో రావడంతో ఒప్పంద కార్మికులకు దిక్కుతోచలేదు. ఇక్కడ గల ఆర్ఎఆర్ఎస్‌లో సోమవారం నిర్వహించిన రైతు సదస్సుకు మంత్రి సోమిరెడ్డి,మంత్రిగంటా ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. మంత్రి



సోమిరెడ్డి రాగానే సుగర్స్ ఒప్పంద కార్మికులు యూనియన్ అధ్యక్షులు వీవీ నర్సింగరావు నేతృత్వంలో వినతిపత్రం అందజేశారు. 40నెలలుగా తమకు జీతాలు ఇవ్వడం లేదని, ఇప్పుడు ఉద్యోగాలు కూడా తీసేయడం ఏమిటని అడిగారు. వినతిపత్రం స్వీకరించిన మంత్రి సోమిరెడ్డి ఎలాంటి సమాధానం ఇవ్వకుండానే వేదికపైకి వెళ్లిపోయారు. తర్వాత తన ప్రసంగంలో మిగతా 2లో ▶

జగమేమాయ!



మా టీచర్ అడిగితే బాహుబలిని కట్టప్ప ఎందుకు చంపాడో వెంటనే చెప్పేశా.. గాంధీని గాడ్సే ఎందుకు చంపాడని అడిగితే "గాంధీ సినిమా" చూడలేదని చెప్పా..!

భార్యను గొంతు నొక్కి చంపేశాడు

ఆనందపురం మండలంలో ఘటన

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

విశాఖలో జరుగుతున్న వరుస హత్యల ఖాతాలో మరో ఉదంతం చోటు చేసుకుంది. ఆనందపురం మండలంలో కట్టుకున్న భర్తే భార్యను అత్యంత అమానుషంగా హత్య చేశాడు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని వేమగొట్టిపాలెం గ్రామానికి చెందిన ముదిలికోటికి తన భార్య ఈశ్వరమ్మతో వివాదాలున్నాయి. ఈ క్రమంలోనే ఆదివారం రాత్రి కూడా వారిద్దరూ గొడవపడినట్టు స్థానికులు మిగతా 2లో ▶



జగన్ @ 1000 కి.మీ.

ప్రజాసంకల్పయాత్ర 74వ రోజు



నెల్లూరు : ప్రజాసంకల్పయాత్ర నేడు వెయ్యి కిలోమీటర్లు పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాక్‌విత్ జగనన్న కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఇడుపులపాయ నుంచి మొదలైన ప్రజా సంకల్పయాత్ర నెల్లూరు జిల్లాలో వెయ్యి మిగతా 2లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | మంగళవారం 30-1-2018

Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKN'S TRANSIT SERVICES
Opp: Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300

HOME LOANS
ఆదాయంతో సంబంధం లేకుండా Home/Mortgage/ Business/ Loans
SVL HOME LOANS
8886155155

WANTED

ఉద్యోగావకాశాలు
బ్యాంకుకు సంబంధించిన ఆఫీసులో (P/F Time) పనిచేయుటకు M/F
టెలికాలర్స్, మార్కెటింగ్ ఆఫీసర్స్, టీమ్ లీడర్స్
కావలెను. జీతం 10 వేల నుండి
8142485443, 8919992357

WANTED
Required any CDC & STCW to go on Ship Rig and platform
Qua : 10th, ITI, Diploma & Cook
Pujari Bhavan, Panjab Hotel Jn., VSp.
0891-2731089
94409 39760

రిసెప్షనిస్ట్ (M) కావలెను
శ్యామ్ డార్మెటరీ
2వ అంతస్తు, బైటాస్ ఎదురుగా బిల్డింగ్ ద్వారకానగర్, వైజాగ్.
92466 15866

EDUCATION
RAMANUJAN & RAMAN
Opp.R.T.C. Complex, Visakhapatnam
98850 80592
2018 IIT-NEET-BITSAT-EAMCET CRASH COURSE COACHING

PLOTS FOR SALE
అద్భుతమైన అవకాశం, నెలవారి వాయిదా పద్ధతిలో కొత్తవలస దగ్గర ఫ్లాట్స్, నెలకి 5000/- ఆనందపురం దగ్గర పుడా ప్లాట్లు NH-5 కి 1/2 కి.మీ దగ్గరలో
85018 51255
77949 39340

PLOT FOR SALE
పెందుర్తి దగ్గర హైవే ఫేసింగ్ అప్రూవ్డ్ లేఅవుట్ 25 ఎకరాల వెంచర్‌లో గేటెడ్ కమ్యూనిటీ గజం రూ.3900/- డైరెక్ట్ రిజిస్ట్రేషన్‌తో అమ్మబడును.
83328 23999

WET CLOTHES HANGER
Ph:9849400823

కావలెను
Bajaj Electricals Service Centre లో పనిచేయుటకు మెకానిక్స్, ఫ్యాన్స్, మిక్సీ, గీజర్స్ రిపేర్ చేయగల ఫీల్డ్ టెక్నీషియన్స్ కావలెను. జీతం : 6000/- నుండి 10,000/-
95331 12265
85002 63672

కావలెను
MVP ఆఫీస్‌లో పనిచేయుటకు
ఆఫీస్ బోయ్స్ కావలెను.
95503 60835

కావలెను
డైలీ శాలరీ 200/- నుండి 400/-
ఈ క్రింది స్టాఫ్ కావలెను
- * షాపింగ్, టైలర్స్ కుట్టుటకు స్త్రీ - 1
- * స్వీట్ : పద్ధతి, మిఠాయి తయారు చేయడానికి -1
- * ఐస్ క్రీమ్, మిల్క్‌షేక్ అమ్మడానికి -1
70757 11105

WANTED
- PERSONAL ASSISTANT
- CASHIER
- PHOTO GRAPHER
- DESIGNER
- OFFICE ASSISTANT
93942 93547

DISTANCE / REGULAR
10th, Inter, BA, B.com, B.Sc డిగ్రీలకు మరియు DMLT B.Sc (MLT) కోర్సులకు ప్రాక్టికల్స్ మరియు వైవా చెప్పబడును.
73960 95586
85199 18925

విశాఖ రెంటల్ ఏజన్సీ
ఇల్లు అద్దెకు కావాలన్నా / ఇవ్వాలన్నా
రెసిడెన్షియల్, ఆఫీసు, షాపులు, బ్యాచిలర్స్, గొడౌన్స్, గెస్ట్‌హౌస్, షోరూమ్స్ అద్దెలకూ మరియు ప్రాపర్టీ అమ్మాలన్నా/కొనాలన్నా సంప్రదించండి
9030208392, 8008335248

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
{T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ హోమియో చికిత్స
కొరకై సంప్రదించండి.
అభిరుచి
హోమియో క్లినిక్
డా. మోటూరి శ్రీరామకృష్ణ MD
వారణాసి మెజెస్టిక్, 2వ లైను, ద్వారకానగర్, పిజ్జాహట్ ఎదురుగా, విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణము సంప్రదించండి

కావలెను
కేటరింగ్ కొరకు
వంట మాస్టర్ & అసిస్టెంట్ వంట మాస్టర్
కావలెను. డాబాగార్డెన్స్, వైజాగ్.
Cont : VENKAT
90302 82815

వెంటనే కావలెను
సిటీ లిమిట్స్‌లో పనిచేయుటకు
ఎలక్ట్రీషియన్స్ , హెల్పర్స్
కావలెను.
79895 94848

కావలెను
ఎ.సి డార్మెటరీ లో పనిచేయుటకు
మేనేజర్స్ కావలెను
వయస్సు 45సం॥ పైబడినవారు.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత.
98494 59904
94907 90356

కావలెను
కుర్మన్న పాలెం, ఎం.వి.పి కాలనీ, పెదగంట్యాడ, గాజువాక ఏరియాలలో ప్రముఖ ఫైనాన్స్ కంపెనీకి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 గంటల డ్యూటీ, మరియు లేడీ సెక్యూరిటీ కావలెను.
9030208392, 8008335248

10th/INTER/DEGREE
ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768 8121527999

PLOTS FOR SALE
90 Sq.Yards. Rs.5,40,000/- at Padmanabham Mandalam, Vizag.
No Other Charges.
100% Bank Loan Facility
Cont : SUNIL
91004 71622

MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759

కావలెను
ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు ఈ క్రింది స్టాఫ్ (ఫుల్ / పార్ట్ టైం) కావలెను
వెయిటర్స్ (M/F)
స్టాల్‌బాయ్స్
క్యాషియర్స్
మాస్టర్స్
హోటల్ మేనేజ్‌మెంట్ చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
అరిలోవ కాంప్లెక్స్, జంక్షన్, వైజాగ్
99491 76199
99499 96867

కావలెను
కార్పొరేట్ సూపర్ మార్కెట్ నందు పనిచేయుటకు 10 పాస్ / ఫెయిల్
సేల్స్ గర్ల్స్
జీతం : 6000/- + ఇన్సెంటివ్స్
డెలివరి బాయ్స్
కావలెను. జీతం 6000 + పెట్రోలు + ఇన్సెంటివ్స్ 2 వీలర్ ఉన్న వారికి ప్రాధాన్యత
81848 36800
98484 58155

DTP ఆపరేటర్ కావలెను
తెలుగు, ఇంగ్లీషులలో టైపింగ్ అనుభవం కలిగి
Net, Photoshop నందు పరిజ్ఞానం గల
DTP ఆపరేటర్ కావలెను
విశాఖ వాసులకు ప్రాధాన్యత
బాలాజీనగర్, సిరిపురం, వైజాగ్-03.
90320 33967
90633 68823

కావలెను
ప్రముఖ దినపత్రికలో పనిచేయుటకు
సేల్స్ ప్రమోటర్స్
కావలెను.
కమీషన్ + బస్‌పాస్
89787 77537

లీడర్
చదవండి ! చదివించండి!!

వెబ్‌సైట్ ఉన్నా లేనట్టే...

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, అధికారుల వివరాలు తెలియజేసే బటన్‌లు ఏవీ పనిచేయడంలేదు. అంతేకాకుండా కీ కాంటాక్ట్స్ విభాగంలో అలిండియా సర్వీసెస్, జిల్లా అధికారులు, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్, ఎమ్మార్వోలు, ఎంపీడీవోల సమాచారాన్ని అందించే బటన్‌ల వల్ల ప్రయోజనం ఉండడంలేదు. దీంతో ముఖ్యమైన సమాచారం దొరకక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. జిల్లాకు సంబంధించిన సమాచారం అందించే వెబ్‌సైట్ నిర్వాహణలో అలసత్వం వహించడమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

విశాఖ నగరం టూరిస్ట్ ప్రాంతంగా ప్రపంచ స్థాయి ఖ్యాతి గడిస్తోందగా, టూరిజం సమాచారం అందించే బటన్ కూడా పనిచేయకపోవడం దురదృష్టకరమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఓటో మొక్కుబడిగా వెబ్‌సైట్‌ను నిర్వహిస్తున్నట్లు ఉందని, అధికారులు దీనిపట్ల ఏమాత్రం శ్రద్ధ వహించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. త్వరితగతిన అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరం ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందని, దేశ విదేశాలలో సైతం ప్రజలకు విశాఖ పట్ల ఒక ఆకర్షణ ఉందని, ఇటువంటి ముఖ్యమైన నగరానికి సంబంధించిన అధికారిక వైబ్‌సైట్ సరిగా పనిచేయకపోవడం ఇటీవల విదేశాల నుంచి వచ్చిన ఒక ఎన్నారై వ్యాఖ్యానించారు. నగరానికి సంబంధించిన తాజా సమాచారం కోసం ఇటీవల తాను వెబ్‌సైట్‌ను సందర్శించానని, అయితే అందులో అనేక మీటలు పనిచేయకపోవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందంటూ ఆయన విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖల జాబితాలో కూడా కొన్ని శాఖలు మాత్రమే కనబడుతున్నాయని, మిగిలిన శాఖలకు సంబంధించిన సమాచారం లేదని పలువురు చెబుతున్నారు. చాలా వరకు బటన్‌లు నొక్కినా ఓపెన్ అయిన పేజీల్లో, ఎటువంటి సమాచారం లేకుండా ఖాళీ పేజీలు ఉంటున్నాయని చెబుతున్నారు. దానికి కారణంగా సదరు సమాచారం అందించేందుకు అవసరమైన "404 ఫైల్ నాట్ ఫౌండ్" అంటూ వెబ్ సైట్ వైఫల్యానికి సంబంధించిన సంకేతాలు వస్తున్నాయి. ఇలాంటి వాటికి సంబంధిత అధికారులే బాధ్యత వహించాలని సూచిస్తున్నారు. నిర్వహణకు సంబంధించి సాంకేతిక కారణాల వల్ల సమాచారం అందించడంలో సమస్యలు ఉత్పన్నమైనా, ఆ విషయాన్ని వెబ్‌సైట్‌లో పొందుపరచాలని, తిరిగి ఎప్పుడు సేవలు పునరుద్ధరిస్తారో తెలపాలని పలువురు సూచిస్తున్నారు.

ఇంజనీరింగ్ మాకొద్దు బాబోయ్

(మొదటి పేజీ తరువాయి)

పెద్ద మొత్తంలో లభించేవి. ఇంజనీరింగ్ పూర్తయిన వెంటనే ఎటువంటి అనుభవం లేకపోయినా పెద్ద మొత్తంలో జీతం ఆఫర్ చేసేవారు. సంస్థకి ఇతర దేశాల నుంచి మంచి వ్యాపారం లభిస్తూ ఉండడం, డాలర్లలో అక్కడి నుంచి పెద్ద మొత్తాలు రావడంతో సంస్థ యాజమాన్యం ఉద్యోగులకు పెద్ద మొత్తంలో జీతాలు చెల్లించడానికి వెనుకాడేవారు కాదు. దీంతో ఇంజనీరింగ్ పూర్తి చేయడం, సాఫ్ట్‌వేర్ జాబ్ సంపాదించడం, ఆపై అమెరికా వెళ్ళడం దీంతో లైఫ్ సెటిల్ అయిపోవడం అనే ట్రెండ్ కొనసాగింది. అయితే ఈ జోరు ఎంతో కాలం నిలవలేదు. ప్రపంచ వ్యాప్తంగా వ్యాపార, ఆర్థిక రంగాల్లో వచ్చిన మార్పుల కారణంగా సాఫ్ట్‌వేర్ బూమ్ కళ కోల్పోయింది. దీంతో సాఫ్ట్‌వేర్ సంస్థల సంఖ్య గణనీయంగా పడిపోయింది. ఆపై వారిచ్చే జీతాలు కూడా తగ్గాయి.

ఇబ్బడిముబ్బడిగా బిటెక్ కళాశాలలు :

ఇదిలా ఉండగా మరోవక్క ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉన్న డిమాండును దృష్టిలో ఉంచుకొని పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కళాశాలలు ఎక్కడపడితే అక్కడ పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. వ్యాపార దృష్టితో కొందరు ఐటిఐ సంస్థకి కూడా చాలని ఏర్పాట్లతో ఇంజనీరింగ్ కళాశాలలు మొదలుపెట్టేశారు. లాభదాయక వ్యాపారంగా భావించిన పలువురు బడా వ్యాపార వేత్తలు ఇంజనీరింగ్ కళాశాలలు నెలకొల్పి విద్యార్థులను చేర్చుకోవడం మొదలైంది. దీంతో విద్యలో నాణ్యత లోపించింది. విద్యార్థుల సంఖ్య పెరగడంతో పోటీ పెరిగింది. మరోవక్క ఉద్యోగావకాశాలు కూడా తగ్గుముఖం పట్టాయి. ప్రతీ ఏటా లక్షల సంఖ్యలో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు పట్టాలు పుచ్చుకొని ఉద్యోగాల కోసం ప్రయత్నాలు మొదలుపెడుతున్నారు. ప్రస్తుతం ఇంజనీరింగ్ పూర్తి చేసిన వారిలో 20 శాతం మందికి మాత్రమే ఉద్యోగాలు లభిస్తున్నాయంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటోందో తెలుస్తోంది. ఇంత చదువు చదివి వేరే ఉద్యోగాలు, చిన్న ఉద్యోగాలు చేయలేక, మంచి ఉద్యోగాలు దొరక్క విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. చివరకు చదివిన డిగ్రీని పక్కకు పెట్టి సంపాదన కోసం ఏదో ఒక ఉద్యోగం చేసుకుంటూ గడుపుతున్నారు.

నియంత్రణ ఉండాలి: ఇంజనీరింగ్ కళాశాల సంఖ్యపై నియంత్రణ ఉంటే పరిస్థితి ఇంత అధ్వానంగా ఉండేది కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. డిమాండుకు అనుగుణంగా ఇంజనీరింగ్ కాలేజీలు నెలకొల్పడం అవసరమే కాని డిమాండుకు మించి పెద్ద సంఖ్యలో కాలేజీలు ఉన్నాయని దీనివల్ల నాణ్యత లోపించడంతో పాటు విద్యార్థుల మధ్య అసాధారణ పోటీ నెలకొందని చెబుతున్నారు. ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్లు మిగిలిపోతున్నాయంటే డిమాండుకి మించి పెద్ద సంఖ్యలో కాలేజీలు ఉన్నట్లు స్పష్టమవుతోందని అంటున్నారు.

ప్రఖ్యాత కాలేజీలకే తొలి ప్రాధాన్యం: సాఫ్ట్‌వేర్ సంస్థలు కూడా పేరున్న కళాశాలల విద్యార్థులకే తొలి ప్రాధాన్యత ఇస్తూ ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారు. టెక్నాలజీ విద్యలో సాధారణ ఇంజనీరింగ్ కళాశాలల కంటే మొదటి నుంచి ఐఐటిలదే పైచేయి. దీంతో ఐఐటిల్లో చదివిన వారికి మంచి అవకాశాలు లభిస్తున్నాయి. ఆ తరువాత ఇంజనీరింగ్ కళాశాలల్లో మంచి పేరున్న వాటినుంచి విద్యార్థులను తీసుకుంటున్నారు. అప్పటికే మార్కెట్‌లో ఉన్న ఖాళీలు దాదాపు పూర్తవుతున్నాయి. ఆపై ఇంకా మిగిలి ఉంటే వాటికోసం సాధారణ కాలేజీ విద్యార్థులు పోటీ పడుతున్నారు. దీంతో సాదాసీదా కాలేజీల్లో చదివిన వారి పరిస్థితి మరింత అధ్వానంగా ఉంటోంది.

ఇతర కోర్సుల వైపు మొగ్గుచూపాలి:

ఇంజనీరింగ్ విద్యార్థుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు తమ పిల్లలను ఇతర కోర్సుల్లో చేర్పించాలని పలువురు సూచిస్తున్నారు. సహజంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పట్ల పిల్లలకు ఉండే ఆసక్తి కారణంగా ఇంజనీరింగ్ చదవాలని పట్టుబడుతూ ఉంటారని అయితే ఇతర కోర్సుల పట్ల అవగాహన కలిగించి వాటిపై ఆసక్తిని పెంచాలని చెబుతున్నారు. ఎంబిఎ, సిఎ, ఐసిడబ్ల్యుఎ, వంటి కోర్సులకు కూడా మంచి భవిష్యత్తు ఉందని, ఆ కోర్సుల విషయంలో అవగాహన కలిగితే పిల్లలు తప్పక ఆ దిశగా వెళతారని స్పష్టం చేస్తున్నారు. ఏ చదువు చదవాలి ఏ ఉద్యోగం చేయాలి అనే అంశంలో విద్యార్థులు, తల్లిదండ్రులు అనేక విషయాలను పరిగణనలోకి తీసుకొని నిర్ణయం తీసుకోవాలని చెప్తున్నారు. విద్యార్థులకు ఉన్న ప్రత్యేక నైపుణ్యాలు, మార్కెట్‌లో వివిధ రంగాల్లో ఉన్న ఉపాధి అవకాశాలు, తమ ఆర్థిక పరిస్థితి, భవిష్యత్తు మీద కొంత అవగాహన మొదలైన వాటి ఆధారంగా పిల్లల చదువు, ఉద్యోగాల విషయంలో నిర్ణయం తీసుకోవాలని సూచిస్తున్నారు. ఆ విధంగా చేయడం ద్వారా విద్యార్థులకు సరిపోయే ఉద్యోగాలు లభించడంతో పాటు, ఆరోగ్యకరమైన పోటీ నెలకొంటుందని, విద్యార్థులు నిరాశ, నిస్పృహలకు లోను కాకుండా ఉంటారని చెప్తున్నారు.

ఏసీబీ వలలో.. అవినీతి కుమారుడు

(మొదటి పేజీ తరువాయి)

నివాసంతో పాటు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో మొత్తం 12 చోట్ల ఏకకాలంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. నగరంలోని ఆయన నివాసంతో పాటు వుడా కార్యాలయం, పెద్దకుమారుడు హేమంత్ సాయి ఇంట్లో, ప్రదీప్‌కుమార్ స్నేహితుని ఇంట్లో సోదాలు నిర్వహించారు. అదేవిధంగా అనంతపురం, ఒంగోలులోని ప్రదీప్‌కుమార్ తండ్రి ఇంట్లో, హైదరాబాద్‌లోని అతని మామయ్య ఇంట్లో, ప్రదీప్‌కుమార్ భార్య చెల్లెలి ఇంట్లో, అనంతపురంలోని ఆయన బావ, పెద్దకుమారుడి మామయ్య ఇంట్లో, విజయవాడలోని ప్రదీప్‌కుమార్ ఇళ్లలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏసీబీ డీజీపీ ఆర్.పి.ఠాకూర్ ఆదేశాలు మేరకు ఏసీబీ డీఎస్పీ ఎస్.వి.వి.ప్రసాద్ నేతృత్వంలో ఉదయం ఐదు గంటల నుంచే సోదాలు చేపట్టారు. ఈ సోదాల్లో నాలుగు లక్షల రూపాయల నగదు, కేజీ బంగారం, ఐదు కేజీల వెండి, 20 లక్షల రూపాయల విలువచేసే బ్యాంకు డిపాజిట్లు, మూడు బ్యాంకు లాకర్లు లభించాయి. అంతేగాక పెద్ద ఎత్తున అక్రమాస్తులకు సంబంధించిన విలువైన పత్రాలు లభించాయి. సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి.

దాడుల్లో భారీగా అక్రమ ఆస్తులు : ఆదాయానికి మించి కోట్లు రూపాయలు ఆస్తులు కూడబెట్టి ఏసీబీకి చిక్కిన ప్రదీప్‌కుమార్ ఆస్తులు మరిన్ని విశాఖలో జిల్లాతో పాటు, అనంతపురం, రాజమండ్రి, మధురవాడ, కిర్లంపూడి, హైదరాబాద్, తదితర ప్రాంతాల్లో వున్నట్లు సోమవారం జరిగిన ఏసీబీ దాడుల్లో బయటపడ్డాయి. నగరంలోని కిర్లంపూడి లేఅవుట్‌లో గెస్ట్‌హౌస్, మధురవాడలోని హెచ్.ఎస్. (హేమంత్ సాయి) కనస్ట్రక్షన్ పేరిట ప్రదీప్‌కుమార్ పెద్దకుమారుడు నిర్మాణాలు చేపట్టినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. రాజమండ్రి, విజయవాడ, అనంతపురం ప్రాంతాల్లో స్థిరాస్తులు వున్నట్లు గుర్తించారు. వీటితో పాటు బ్యాంకు డిపాజిట్లు, బంగారం, వెండి వస్తువులను ఏసీబీ అధికారులు గుర్తించారు. వీటన్నింటిని లెక్కకడితే కోట్ల రూపాయలలోనే అక్రమాస్తులు వుంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

డ్రాఫ్ట్‌మేన్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభం...

కర్నూలు జిల్లాలో జన్మించిన ప్రదీప్‌కుమార్ టౌన్, కంట్రీ ప్లానింగ్ విభాగంలో 1984వ సంవత్సరంలో అనంతపురంలో డ్రాఫ్ట్‌మేన్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. అనంతరం పదోన్నతులు పొందుతూ ప్రస్తుతం వుడా అడిషనల్ చీఫ్ అర్బన్ ప్లానర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. రెండు వారాల క్రితమే పదోన్నతి మీద విజయవాడ నుంచి నగరానికి వచ్చారు. అంతకుముందు విజయవాడలో టౌన్, కంట్రీ ప్లానింగ్ విభాగం జాయింట్ డైరెక్టర్‌గా పనిచేసేవారు.

కుమారుల విద్యాభ్యాసానికి అధిక మొత్తంలో ఖర్చు...

ప్రదీప్‌కుమార్‌కు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు హేమంత్ సాయి విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించారు. స్కాట్లాండ్‌లో ఎం.ఎస్.చేసి నగరంలోని మధురవాడ వద్ద హెచ్.ఎస్.కనస్ట్రక్షన్ పేరిట వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడు. చిన్న కుమారుడు జయంత్ సాయి మణిపాల్‌లో ఇంజనీరింగ్ విద్యనభ్యసిస్తున్నారు. యేటాదికి మూడు లక్షల రూపాయలు వెచ్చించి ఇంజనీరింగ్ చదివిస్తున్నారు. కుమారుల విద్యాభ్యాసానికి అధిక మొత్తంలో ఖర్చు చేయడంపై ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు.

సింగపూర్ పర్యటనలో భార్య లత...

వుడా అడిషనల్ చీఫ్ అర్బన్ ప్లానర్ ప్రదీప్‌కుమార్ భార్య లత ప్రస్తుతం సింగపూర్ పర్యటనలో వున్నారు. ఆమె పేరిట మూడు బ్యాంకు లాకర్లు వున్నాయి. ఆమె వచ్చిన తరువాతే బ్యాంకు లాకర్లు ఓపెన్ చేయటం అవుతుందని ఏసీబీ అధికారులు తెలిపారు. బ్యాంకు లాకర్లలో బంగారం, నగదు, అక్రమాస్తులకు సంబంధించి మరిన్ని పత్రాలు వుండవచ్చునని అధికారులు తెలిపారు.

సోదాలు నిర్వహిస్తున్నాం.... ఏసీబీ డీఎస్పీ ఎస్.వి.వి.ప్రసాద్

వుడా అడిషనల్ చీఫ్ అర్బన్ ప్లానర్ పసుపర్తి ప్రదీప్‌కుమార్ అక్రమంగా ఆస్తులు కూడబెట్టినట్లు తమకు వచ్చిన ఫిర్యాదుపై ఆయన ఇంటితో పాటు ఏపీ, తెలంగాణలో మొత్తం 12 చోట్ల సోదాలు నిర్వహించినట్లు ఏసీబీ డీఎస్పీ ఎస్.వి.వి.ప్రసాద్ మీడియాకు తెలిపారు. దాడుల్లో ప్రదీప్‌కుమార్ అక్రమంగా ఆస్తులు కూడబెట్టినట్లు గుర్తించామన్నారు. వాటి విలువ సుమారు ఐదు కోట్లు ఉంటుందని తెలిపారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో ప్రదీప్‌కుమార్‌కు స్థిరాస్తులు వున్నట్లు గుర్తించామన్నారు. వీటితో పాటు బ్యాంకు మూడు బ్యాంకు లాకర్లు వున్నట్లు తెలిపారు. వీటన్నింటి విలువ లెక్కకట్టాల్సి వుందని చెప్పారు. అదేవిధంగా అతని కుమారుని విద్యాభ్యాసానికి కూడా అధిక మొత్తంలో ప్రదీప్‌కుమార్ ఖర్చు చేసారని చెప్పారు. ప్రదీప్‌కుమార్ నివాసంతో పాటు, ఆయన బంధువులు, స్నేహితులు ఇంట్లో ఇంకా దాడులు కొనసాగుతున్నాయని తెలిపారు.

భార్యను గొంతు నొక్కి చంపేశాడు

(మొదటి పేజీ తరువాయి)

చెబుతున్నారు. అయితే వివాదం బాగా ముదిరిపోవడంతో కోటి తన భార్యపై వేటు వేసుకున్నాడు. అక్కడికీ ఆక్రోశం ఆపుకోలేక కడతేర్చాలని నిశ్చయించుకున్నాడు. అనుకున్నదే తడవుగా భార్య గొంతు నులిమి ఊపిరాడకుండా చేసి హతమార్చాడు. ప్రస్తుతం హంతకుడు ఆనందపురం పోలీసుల అదుపులో ఉన్నాడు. ఆనందపురం సీఐ ఈశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేరనగరిగా విశాఖ..

సాగర నగరిగా పేరు గాంచిన విశాఖ మహా నగరం రానురాను నేరనగరిగా మారిపోతుందేమోనని భయం వేస్తోంది. మునుపెన్నడూ లేని విధంగా హత్యా సంస్కృతి విపరీతంగా పెరిగిపోతోంది. పోలీసులపై భయం పోయిందో లేక పోలీసులే హత్యలకు తెగబడుతున్నారు గనుక తాము చేయడంలో విచిత్రం ఏముందని భావిస్తున్నారో తెలీదు గానీ నేరం చెయ్యడానికి వెనుకాడడం లేదు. ఒక్క జనవరి నెలలోనే విశాఖలో అచ్చంగా ఏడు హత్యలు, 5 హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి. గడచిన మూడు రోజుల్లో మూడు హత్యలు, మూడు హత్యాయత్నాలు చోటు చేసుకున్నాయి. విశాఖ నగరంలో అశాంతి అలముకుంటోందా ?నేరాలను నిరోధించడంలో పోలీసులు విఫలమయ్యారా ? పోలీసులంటే ప్రజలకు భయంపోయిందా ? అంటే అవుననే ప్రజలు సమాధానమిస్తున్నారు. ఈ నెల 24న ఏయూ క్వార్టర్స్ వద్ద రైల్వే విశ్రాంత ఉద్యోగి వెంకట రమణను అత్యంత దారుణంగా హత్య చేసి కాల్వ పక్కన పడేశారు. ఆ ఉదంతం నుంచి నగరం కోలుకునే లోగానే విశాఖ మర్రిపాలెం పాస్‌పోర్టు కార్యాలయం వద్ద పాలమరశెట్టి వెంకట రమణ అనే యోగా టీచర్‌ను నలుగురు వ్యక్తులు రాడ్లతో మోది చంపేశారు. దీనికి సంబంధించిన సీసీ పుటేజ్ గనుక చూస్తే భయం వేస్తోంది. ఈ రెండు హత్యల నేపథ్యంలో పోలీసులు ఆందోళనకు గురవ్వగా, ఇంతలోనే ఆదివారం పెదజాలరి పేటలో మరో హత్య జరిగింది. పెదజాలరిపేటలో పట్టపగలు అందరూ చూస్తుండగానే ఒక తమ్ముడు తన అన్నను దారుణంగా హత్య చేశాడు. చేపలవేట ఆధారంగా జీవనం సాగించే మద్ది జగదీష్ అనే వ్యక్తి మద్యం సేవించి వచ్చి నిరంతరం ఇంట్లోని వారితో గొడవలు పడుతుంటాడు. ఇదే క్రమంలో ఆదివారం ఉదయం తన తమ్ముడితో తగాదాకు దిగగా ఆ తమ్ముడు కత్తితో పొడిచి చంపేశాడు.తాజాగా సోమవారం ఆనందపురం మండలంలో ముదిలి కోటి అనే వ్యక్తి తన భార్య ఈశ్వరమ్మను గొంతు నులిమి చంపేశాడు. ఇలా ఎడతెరిపి లేకుండా చోటు చేసుకుంటున్న హత్యాఘటనలు విశాఖ నగరాన్ని రోజుకోసారి ఉలిక్కిపడేలా చేస్తున్నాయి. ప్రశాంత నగరంలో చోటుచేసుకుంటున్న ఈ అశాంతి ప్రజలకు కంటి మీద కునుకు ఉండ నివ్వడం లేదు.

గట్టిగా మాట్లాడితే జీతాలివ్వను

(మొదటి పేజీ తరువాయి)

కూడా ఎక్కడా సుగర్సు గురించిన ప్రస్తావన తేలేదు. కార్మికులు ఇచ్చిన వినతిపత్రంపై కనీస స్పందన లేకపోవడంతో సభ ముగిసాక తిరుగుపయనమవుతున్న సోమిరెడ్డి నర్సింగరావు తదితరులు మరోసారి కలిసారు. తమ సమస్యలపై స్పందించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేస్తూ జీతాల కోసం గట్టిగా ప్రశ్నించారు.దాంతో వెంటనే మంత్రి సోమిరెడ్డి రివర్స్ అయిపోయారు. నాతోనే గట్టిగా మాట్లాడతారా ? అంటూ కార్మికులపై విరుచుకుపడ్డారు. అంతే కాకుండా జీతాలు అసలు ఇవ్వనే ఇవ్వనని చెప్పడంతో కార్మికులంతా తీవ్ర ఆవేదనకు లోనయ్యారు.ఇదిలావుండగా వీవీ రమణ సుగర్స్‌లో పని చేస్తున్న కార్మికులు జీతాలు ఇవ్వకపోయినా కూడా ఫ్యాక్టరీపై మమకారంతో విధులకు హాజరవుతుంటారు. వాళ్లకు 40నెలలు జీతాలు లేకపోవడంతో కుటుంబంతో సహా పస్తులుంటున్నారు.అయినా సరే కర్మాగారానికి ఖచ్చితంగా వస్తుంటారు. అయితే ఇటీవలి కాలంలో వారికి జీతాలు ఇవ్వకపోవడానికి తోడు విధుల నుంచి బహిష్కరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. కనీసం అది కూడా దృష్టిలో ఉంచుకోకుండా వ్యవసాయ మంత్రి ఇలా అమానుషంగా మాట్లాడడం పట్ల ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున మండిపడుతున్నాయి.

జగన్ @ 1000 కి.మీ.

(మొదటి పేజీ తరువాయి)

కిలోమీటర్ల మైలురాయిని దాటింది. సైదాపురం గ్రామస్థులు 18 అడుగుల విజయ సంకల్ప స్థూపం ఏర్పాటు చేశారు. దీనిని వైఎస్ జగన్ ఆవిష్కరించారు. జన నేతకు ఆహ్వానం పలుకుతూ గ్రామం నిండా ఫ్లెక్సీలు, రంగు రంగుల ముగ్గులు, పూల స్వాగతాలను ఏర్పాటు చేశారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర నేటికి 74వ రోజుకు చేరుకుంది. నెల్లూరు జిల్లా గూడూరు మండల శివారు నుంచి ఆయన సోమవారం ఉదయం పాదయాత్రను ప్రారంభించారు. అక్కడి నుంచి ముందుగా గోగినేని పురానికి పాదయాత్ర చేరుకుంది. అటుపై వెన్నూరు క్రాస్, వెంకటగిరి క్రాస్ మీదుగా వెంకటగిరి నియోజకవర్గం సైదాపురం మండలంలోకి ప్రవేశించారు. భోజన విరామం అనంతరం తూర్పు పుండ్ల మీదుగా సైదాపురం ఎంట్రన్స్‌కు ఆయన చేరుకుంటారు. అక్కడ బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు.

కావలెను
వెంకోజీ పాలెం
షీలానగర్
ఆటోనగర్
గాజువాక
శ్రీ నగర్
యందు పనిచేయుటకు
సెక్యూరిటీ గార్డ్స్
కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.
అర్హత : టెన్త్ (పాస్/ఫెయిల్)
హేమ శ్రీ దుర్గా సెక్యూరిటి
96401 18899
81427 08899
81428 08899

కావలెను
ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు అనుభవం గల
దోశ మాస్టర్
జీతం : 13,500/-
వెయిటర్స్
జీతం : 6500/-
స్టాల్ బోయ్స్
జీతం : 9000/-
కటింగ్ మాస్టర్
జీతం : 9000/- కావలెను.
అనుభవం తప్పనిసరి
దొండపర్తి జంక్షన్ విశాఖపట్నం
98663 23950
95532 28222

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖపట్నం సిటీ

ప్రపంచాన్ని శాసిస్తున్నవి రెండు డబ్బు, రాజ్యాధికారం

సింహాచలం, న్యూస్‌లీడర్: ప్రపంచాన్ని శాసిస్తున్నావి రెండు మాత్రమేనని అవి ఒకటి డబ్బు,రెండు రాజ్యాధికారమని తెలంగాణ రాష్ట్ర స్పీకరు మధుసూధనాచారి అన్నారు . సింహచలంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . అనంతరం ఏర్పాటుచేసిన సభతో ప్రజలనుద్దేశయించి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు, అనేకపోరాటాలపుణ్య ఫలంలో ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ వారి తొ పరిచయం అవడం , విశ్వ బ్రాహ్మణులూ అన్నిటిలో వెనుకబడ్డారనే ఉద్దేశ్యమోటో నాకు రాష్ట్ర స్పీకరు పదవిని ఇవ్వడం,జరిగిందని,అదేవిధంగా తనలాగే, రెండు రాష్ట్రాలలో విశ్వ బ్రాహ్మణులంటే ఎదగాలని కోరుకుంటున్నానని అన్నారు .

విశాఖపట్నం
మంగళవారం 30-1-2018

ఉత్సాహంగా వాక్ విత్ జగన్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :
రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు స్వయంగా తెలుసుకోవడానికి ప్రతిపక్ష నేత, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర వెయ్యి కిలోమీటర్ల మైలు రాయిని అధిగమియించడం చాలా ఆనందదాయకం అని వైసీపీ విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మళ్ల విజయ్‌ప్రసాద్ తెలిపారు. వైసీపీ అధ్యక్షుడు జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర వెయ్యి కిలోమీటర్లు దాటిన సందర్భంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో వైకాపా వాక్ విత్ జగన్ కార్య క్రమాన్ని సోమవారం నిర్వహించింది. ఈ సందర్భంగా విజ య్‌ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకొనేందుకు జగన్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సంకల్ప యాత్ర ను నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజాభివృద్ధి అంశాలు వదిలి పెట్టిన అధికార పార్టీ నాయకులకు త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్తారాన్నరు. పేదల ఇళ్లు మొదలు పెన్షన్ల వరకు ప్రతీ పనీ లంచాలు వచ్చే పనులే చేస్తున్నారని మండిపడ్డారు. అధికార పార్టీ అభివృద్ధిని విస్మరించిందని, విద్యార్థులకు ఉద్యోగావ కాశాలు కల్పించే ఆలోచన చేయడం లేదని చంద్రబాబు పాలనను తూర్పారబట్టారు. జగన్ సీఎం అయితే రాష్ట్ర ప్రజల కష్టాలు తొలగిపోతాయని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనాల విజయకుమార్, మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరీ , వార్డ్ ల అధ్యక్షులు ఆదాడి శ్రీను , చుక్క ప్రసాద్ రెడ్డి , జియ్యాని శ్రీధర్, ముర్రు వాణి నానాజీ, బాకీ శ్యామ్ కుమార్ రెడ్డి,ఆల్ఫా కృష్ణ, సీ హెచ్ జీవన్ కుమార్ ,అక్క పైడి రాజు, శరత్ అధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉత్తర నియోజకవర్గంలో...
రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు స్వయంగా తెలుసుకోవడానికి ప్రతిపక్ష నేత, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర వెయ్యి కిలోమీటర్ల మైలురాయిని అధిగమించిన సందర్భంగా విశాఖ ఉత్తర నియోజక వర్గంలో సోమ వారం వాక్ విత్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఊర్వశీ జంక్షన్ నుంచి మహారాణీ పార్లర్ వరకు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని వైసీపీ విశాఖ నియో జకవర్గ ఇన్ ఛార్జ్ మైనాల విజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్తలు ససపల చంద్రమౌళి, సత్తి రామ కృష్ణారెడ్డి, పసుపులేటి ఉషాకిరణ్, ఎ.శివగణేష్ పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రతిపక్షనేత, వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప యాత్ర చేపట్టి వెయ్యి కిలోమీటర్లు పూర్తి అయిన సందర్భంగా తూర్పు నియోజకవర్గం వైసీపీ నాయకులు వంశీకృష్ణ అధ్వర్యంలో వాక్ విత్ జగన్ కార్యక్రమాన్ని సోమవారం బీచ్‌రోడ్డు 7వ వార్డు వాసవానీపాలెం యల్లమ్మతోట గుడినుండి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొయ్యప్రసాద్‌రెడ్డి, రవిరెడ్డి, పేర్లవిజయచంద్ర, మొల్లి అప్పారావు, నాడంపల్లి కృష్ణంరాజు, బీసీ సెల్ కెజర్ పాత్రుడు బోనిశివరామకృష్ణ సునీల్, రాజు, ఫరూకీ, ఎం ఆదినారాయణ, గొలగాని శ్రీను, కనక రాజు, వాసుపల్లి యల్లాజీ, ఆకెళ్ళ రమణమూర్తి, గుడ్ల గణేష్‌రెడ్డి, మూగడ సురేష్, నీలరెడ్డి, కుమార్, నక్కెళ్ళ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



ఏయూలో...
రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు స్వయంగా తెలుసుకోవడానికి ప్రతిపక్ష నేత, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన విజయవంతం అవ్వాలని వై.యస్.ఆర్ విద్యార్థి విభాగ నాయకులు బి. కాంతారావు అన్నారు. ప్రజా సంకల్ప పాదయాత్ర వెయ్యి కిలోమీటర్ల మైలురాయిని అధిగమిస్తున్న నేపథ్యంలో 'వాక్ విత్ జగనన్న' (జగనన్నతో కలిసి నడుద్దాం) కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం ఏ.యూ ప్రాంగణంలోని వై.యస్.ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలతో సత్కరించారు. యూనివర్సిటీలో తల పెట్టిన ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటు వర్సిటీలోని వై.యస్.ఆర్ విగ్రహంనుండి అప్పుఘర్ లుంబిని పార్కు వాక్ విత్ జగన్ అన్న కార్యక్రమం పాదయాత్ర కొనసాగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వై.యస్ ఆర్ విద్యార్థి విభాగ నాయకులు కాంతారావు,మోహన్జానకిరామ్,రాధాకృష్ణ,మణికంఠన్ ,బాల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ రథయాత్ర

3న బీచ్‌లో మహాయజ్ఞం



దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్:
విశ్వశాంతిని కాంక్షిస్తూ, ప్రళయాలు నుండి రక్షించాలని కోరుతూ హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం ఫిబ్రవరి 3వ తేదీన ఆర్కేబీచ్‌లో సాయంత్రం 4 గంటలలకు నిర్వహించనున్నట్లు కార్యసిద్ధి హనుమాన్ సేవా సంఘం ప్రతినిధులు తెలియజేశారు. సోమవారం జగదాంబ జంక్షన్ నుండి బాసీ హనుమాన్ రథయాత్ర ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు నిర్వాహకులు మీడియాతో మాట్లాడుతూ అవధూత, దత్తపీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామిజీ మహాసంకల్పంతో ప్రకృతి శాంతికై సాగతీరంలో సామూహిక పారాయణం చేపట్టడం జరగుతుందన్నారు. ఈ ర్యాలీ అధిక సంఖ్యలో భక్తులు, ప్రతినిధులు పాల్గొని ప్రచార కరపత్రాలు పంపిణీ చేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో, భజనలు, కోలాటాలతో హనుమాన్ విగ్రహ ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. వేలాది భక్తులను ఒకే చోట చేర్చి మహాకార్యక్రమం చేయాలని స్వామివారి సంకల్పమన్నారు. ముక్తకంఠంతో చేసే పార్థనకు అనంతమైన శక్తి వుంటుంది. ఆశక్తి మన పకృతిని కాపాడుతుందని అన్నారు. పకృతి చల్లగా వుంటే మనమందరం సుఖంగా వుండగలమన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరకి హనుమాన్ రక్షతో పాటు మహా ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిం చనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు తాడేపల్లి రమేష్, పరమగిరి, కృష్ణ ప్రసాద్, దుర్గాప్రసాద్ తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా భిక్ష కాదు ఆంధ్రుల హక్కు

రాజమండ్రిలో బహిరంగ సభను జయప్రదం చేయండి

రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మేడా శ్రీనివాస్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్:
ప్రత్యేకహోదాకోసం కేంద్రం వద్ద మోకరిల్లడానికి అదేమి నారుపడేసే భిక్షకాదని, ఆంధ్రుల హక్కని సాధించే వరకూ ఉద్యమిస్తామని రాష్ట్రీయ ప్రజాకాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో ఆత్మగౌరవ పోరాట భూమి రంగసభ ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ బీజేపీలు హోదా ఇస్తామని నమ్మపలికి అధికారం చేజిక్కించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రజల్ని మోసం చేశారన్నారు. ప్రత్యేకహోదా హక్కును సాధించుకోవడంకోసం ఏప్రిల్ 20తేదీన రాజమండ్రిలో భారీ బహిరంగసభ నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా ఈ సభలో పాల్గొని ఢిల్లీకి వినపడేలా మనఘోష వినిపించి సభను విజయవంతం చేయాలన్నారు. ఇచ్చినమాట తప్పితే కాంగ్రెస్‌కు పట్టినగతే టీడీపీ బీజేపీలకు పడతాదన్నారు. ఎన్నికల్లో ప్రజలు తగినబుద్ధి చెబుతారన్నారు. ఈ సభలో టీడీపీ, బీజేపీ నేతలు మినహా మిగతా అన్ని పార్టీలనేతలు, మహిళా సంఘాలు, వివిధ జేఏసీలు, విద్యార్థిసంఘాలు, ప్రజాసంఘాలు పాల్గొంటాయన్నారు. ఏపీజెఏఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణాంజనేయులు మాట్లాడుతూ పార్లమెంటులో మన్మోహన్ సింగ్ యిచ్చిన హామీలను తప్పకుండా మేము అధికారంలోకి వస్తే అమలు చేస్తామని అప్పటి బీజేపీ ఎంపీలు మాటిచ్చి ఇప్పుడు అధికారంలోకి రాగానే ప్రత్యేకహోదా, విభజన హామీలు, విశాఖ రైల్వేజోన్, దుగ్గిరాజుపట్నం పోర్టు, కడపస్టీల్ ఫ్యాక్టరీ వంటి వివిధ అంశాలను తుంగలో తొక్కేసి ఆంధ్రులకు అన్యాయం చేస్తున్నారన్నారు. రెవెన్యూలోటు భర్తీకి నిధులు కేంద్రం సమకూర్చాల్సివున్నా, ఇప్పటివరకూ ఒక్కరూపాయికూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. అమరావతి నిర్మాణానికి 1.45 లక్షల కోట్లు కేంద్రం ఇవ్వాలని విభజన హామీల్లో వుందని, గుంటూరు, విజయవాడల భూగర్భ డ్రైనేజీలకు రూ.10వేల కోట్లు ఇచ్చి ఆనిధులను రాజధాని నిర్మాణానికే ఇచ్చామనడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ అవదానుల హరి, చైర్మన్ బెల్లకూరి సురేంద్రరెడ్డి, విశాఖ కన్వీనర్ జీవీఎస్ కుమారి, సభ్యుడు జేటీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీర బ్రహ్మేంద్ర స్వామి, గోవింద మాంబ కల్యాణ మహోత్సవం

సింహాచలం, న్యూస్‌లీడర్:
సింహాచలంలో వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవింద మాంబ కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. శ్రీ కామాక్షి యార్యమ్మారేశ్వర సనాతన ధర్మపీఠం అధ్వర్యంలో ఊరూరా బ్రహ్మంగారు, కార్యక్రమంలో భాగంగా, స్వామి , అమ్మవార తిరువీధి జరిపారు. అనంతరం స్థానిక పుష్కరిణీ సత్రంలో వీర బ్రహ్మేంద్ర స్వామి కళ్యాణాన్ని ఘనంగా జరిపారు. గణపతి పూజతో ప్రారంభించి, జీలకర్రబెల్లం, కల్యాణాన్ని పురోహితులు జరిపించారు. అనంతరం తలంబ్రాల కార్యక్రమాన్ని జరిపించి, భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కల్యాణ ఘట్టాన్ని స్థానిక దేవస్థానం ఉద్యోగి సాంబ మూర్తి జరిపించారు. కళ్యాణానికి తెలంగాణ రాష్ట్ర స్పీకర్ మధుసూధనాచారి పాల్గొన్నారు.


స్వామివారి కళ్యాణమహోత్సవంలో సాంబమూర్తి


ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తాం


ధర్నాలో మాట్లాడుతున్న పి. బాబు రెడ్డి

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్:
దీర్ఘకాలికంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఎఫ్ఏపిటిఓ) రాష్ట్ర చైర్మన్ పి.బాబు రెడ్డి హెచ్చరించారు. ఉపాధ్యాయ సమస్యల పై సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పరిస్థితి మరీ దారుణంగా ఉందని చెప్పారు. ఎన్ని సార్లు ప్రభుత్వానికి విన్నవించిన పట్టించుకోవటం లేదని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి కంటే ప్రభుత్వం అప్ప జెప్పే బయట పనులే ఎక్కువగా ఉన్నాయని ఆరోపించారు. పాఠశాలలను ప్రచార వేదికగాలుగా మార్చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పుష్కరాల నుంచి గ్రామాల్లో టాయిలెట్ల సర్వేల వరకు అన్ని ఉపాధ్యాయులకే అప్పగిస్తున్నారని చెప్పారు. అలాగే పుష్కరాల డ్యూటీల నుంచి కోడి పందేలు జరగ నీయకుండా కాపలా కాసే డ్యూటీల కూడా ఉపాధ్యాయులకే వేయడం అన్యాయం అన్నారు. అటు విద్యా బోధన తో పాటు ఇటు ప్రభుత్వం అప్పగించే పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం లో ప్రభుత్వం మొండి చేయి చూపిస్తుందని ఆరోపించారు. మున్సిపల్, ఎయిడెడ్ ఉపాధ్యాయుల పరిస్థితి మారలేదని స్పష్టం చేశారు. రోజు రోజుకు ఈ సమస్యలు మరింత రెట్టింపు అవుతున్నాయని వెల్లడించారు. సీనియారిటీ ఉన్న పదోన్నతులు లభించని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించకూడదని డిమాండ్ చేశారు. అలాగే తమ 15 డిమాండ్లను వెంటనే ప్రభుత్వం నేర వేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య ప్రతినిధులు శ్యామ్ కుమార్, పైడి రాజు, శ్రీను, సుధాకర్, ప్రసాద్, శాస్త్రి, మధు, లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల పోరాటానికి ముప్పై నాలుగు రోజులు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్:
మత్స్యకారులు ఎస్టీలో చేర్చాలని కోరుతూ నగరంలో జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి చేపట్టిన రిలేనిరహార దీక్షలు సోమవారానికి ముప్పై నాలుగు రోజులు గడిచాయి. ఈ మేరకు మత్స్య కార ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలో నినాదాలు చేశారు. నల్ల కండువాలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ మేరకు మత్స్యకార నాయకులు, మాజీ కార్పొరేటర్ బద్దా నీలకంఠం, కన్వీనర్ మూగి శ్రీరామూర్తి సంయుక్తంగా మాట్లాడుతూ ప్రభుత్వాలని నమ్మి ఓట్లు వేసిన అమాయకులైన మత్స్యకారులను మోసం చేయడం తగదన్నారు. గత 34 రోజులుగా పండుగల సైతం విడిచిపెట్టి తమకు ఇచ్చిన హామీ అమలు పై పోరాటం చేస్తున్న ఈ ప్రభుత్వాలు కనీసం స్పందన లేకపోవడం సిగ్గు చేటు అన్నారు. తీరప్రాంతాల్లో తుఫాన్లు వస్తే ముంగుగా నష్టపోయేది మత్స్యకారులేనని, గిరిజనులు కన్నా దయనీయపరిస్థితిల్లో వున్నామన్నారు. వేటకు వెళ్తే తిరిగివస్తామో రామో..అన్న ఆందోళనలో బిక్కు బిక్కుమని జీవనం సాగిస్తున్న తమకి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు పేర్ల విజయచంద్ర, ఓడరేవు సింహాచలం, ఉమ్మిడి సుజాత, చెన్నా దాస్, వాసుపల్లి జానీ, బడే యల్లాజీ, అప్పలరాజు, పేర్ల బాస్కర్, కంబాల షణ్ముక్, బడే అనిల్ తదితరులు పాల్గొన్నారు.


ఆనందపురంలోని జీవిఎస్ ఫంక్షన్ హాలులో మధురవాడ ట్రాఫిక్ ఏసీపీ కృష్ణవర్మ ఆధ్వర్యంలో సోమవారం ట్రాఫిక్ రూల్స్‌పై ఆటోడ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధురవాడ పోలీస్ స్టేషన్ సీఐ హిమబిందు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎ.ఎస్.గణేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం, ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. తమ సమస్యలను విన్నవించుకునేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన అర్జీదారులతో కలెక్టరేట్ ప్రాంగణం అంతా సందడి నెలకొంది. జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. పెన్షన్‌లు మంజూరు చేయాలని వికలాంగులు, వృద్ధులు అర్జీలను అందజేశారు. తమకు అన్ని అర్హతలు వున్న పెన్షన్‌లు మంజూరు చేయడంలో జాప్యం జరుగుతోందని కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. రేషన్ కార్డులు మంజూరు చేయాలని, భూ సమస్యలను పరిష్కరించాలని అర్జీదారులు కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రీవెన్స్‌కు వచ్చిన ఫిర్యాదులను జాప్యం చేయకుండా ఎప్పటికప్పుడే పరిష్కరించాలని ఆదేశించారు.


ఫిర్యాదులను వింటున్న కలెక్టర్

894 గెజిట్ జీవో రద్దు చేయాలి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
ప్రభుత్వం గెజిట్ లో పొందుపరిచిన 894 జీవోను తక్షణయే రద్దుచేయాలని ఏఐటియూసీ గౌరవ అధ్యక్షుడు వామన రావు తెలిపారు. ఈనెల 30తేదీన దేశవ్యాప్తంగా జరగబోయే జైల్‌భరో కార్య క్రమానికి మద్దతునిస్తూ సోమవారం సీతమ్మధార అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ప్రభుత్వ విధానాలకు వ్యతిరేఖంగా నిరసనా కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్‌సీలు లేని ఆటోలకు రోజుకు రూ.50 చొప్పున వసూలు చేస్తున్న అపరాదరుసుంను తక్షణమే నిలిపివేయా లన్నారు. భారీగా పెంచిన ఇన్సూరెన్స్ ను రద్దుచేయాలన్నారు. పెట్రోలు,డీజిల్ ధరలను జిఎస్‌టీ పరిధిలోకి తెచ్చి వేట్ సర్వీస్ ట్యాక్సులను నిలిపి వేయాలన్నారు. ఆటోవర్కర్ల సమస్యల పరిష్కారానికి ఫిబ్రవరి 2వతేదీన రాష్ట్రవ్యాప్తనిరసన చేపడుతున్నా మన్నారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పదాల గోవింద్,అధ్యక్షుడు అద్దు శంకర్రావు,కార్యదర్శి లంకా గోవింద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేతకు ప్రత్యేక టాస్క్‌ఫోర్సు

(మొదటి పేజీ తరువాయి)
టాస్క్‌ఫోర్సును నియమించామని విశాఖకు 10మందితో కూడిన ప్రత్యేకబృందాన్ని ఏర్పాటు చేశామని మున్సిపల్‌శాఖా మంత్రి నారాయణ తెలిపారు. సోమవారం జీవీఎంసీ ప్రధానకార్యా లయంలో వివిధశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.టౌన్‌ప్లానింగ్ విభాగంలో ఆన్‌లైన్ ద్వారా ప్లాన్ అప్రూవల్ పొందిన 90శాతం మంది సంతోషంగా వున్నారని మిగతా 10శాతం మంది సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.
ప్లాన్ వచ్చిన తర్వాత నిర్మాణం ప్లాన్ ప్రకారం జరుగుతోందో లేదో పోస్టువెరిఫికేషన్ చేయమన్నారు.టౌన్ ప్లానింగ్ విభాగానికి 7800 ప్లాన్ అప్రూవల్‌కు ధరఖాస్తులు రాగా కేవలం 250 మాత్రమే తిరస్క రించబడ్డాయని వాటిని కూడా సంబంధిత అధికారులను పరిష్కరించమని ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా 2019 డిసెంబర్ నాటికి 110మున్సిపాల్టీలలో వున్నవారందరికీ గృహాలు మంజూరుచేయడమే తన లక్ష్యమన్నారు.ఇప్పటికే 6.8లక్షల గృహాలు మంజూరు చేసినప్పటికీ ఇంకా 2.19లక్షల గృహాల అవసరముందన్నారు.కేంద్రం నుంచి ప్రతిపాధన రాగానే మిగతా గృహాలనుకూడా మంజూరుచేస్తామన్నారు. విశాఖ కు 1.58లక్షల ఇళ్ళులు అవసరంకాగా ఇప్పటికే 58వేల గృహాలను మంజూరుచేశామని మిగతా లక్ష గృహాలను విడతలవారీగా ఇస్తామన్నారు. గృహాలు మంజూరైన వారికి రాష్ట్రప్రభుత్వం ద్వారా రూ.2.5లక్షలు,కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.1.5లక్షలు సబ్సిడీ గా వస్తాయన్నారు.నగరశివార్లలో నివాసగృహాలకు అనువైన ప్రభుత్వస్థలాలుంటే తన దృష్టికి తేవాలని వుడాపీసీ, జిల్లాకలెక్టర్, జీవీఎంసీ కమీషనర్లకు ఆదేశించారు. ఇంజనీరింగ్ విభాగంలో ఎలక్ట్రానిక్ మెజర్‌మెంట్ బుక్‌లను ప్రవేశపెట్టారు.ఈవిధానం వలన వర్క్ నెంబర్ కొట్టగానే సదరు పనికి సంబందించిన పూర్తి వివరాలు వెల్లడవుతాయి. ఈవిధానం వలన గుత్తేదార్లు చేస్తున్న పని,కేటాయించిన నిధులు,సిమెంట్ వర్క్ తదితర వివరాలన్నీ తక్షణమే తెలిసే వీలుంటుంది.విశాఖలో 596 ఇంజనీరింగ్ విభాగంలో జరుగుతు న్నాయని,లోపాలు లేకుండా పనులు జరిగేలా అధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలన్నారు. వివిధశాఖలలో వున్న సమస్యలన్నింటినీ ఏప్రిల్ చివరినాటికి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.మార్చి31లోగా పరిపాలనా సంస్కరణలు చేస్తామన్నారు.విద్యావిభాగంలో విద్యార్థులు ఇంకా బాగా రాణించేలా విద్యాశాఖాధికారులు చర్యలు చేపట్టాలన్నారు.అంగన్వాడీని పటిష్టం చేయాలన్నారు. సమీక్షలో పాల్గొన్న ఎంఎల్ఏలు విష్ణుకుమార్ రాజు,వాసుపల్లి గణేష్‌కుమార్,పల్లా శ్రీనివాస్,బండారు సత్యన్నారాయణ మూర్తిలు వారి నియోజకవర్గాల సమస్యలను వివరించారు. మరో 15రోజుల్లో మరో సమీక్ష విశాఖలో నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని మంత్రి తెలిపారు.
ఈ సమావేశంలో కమీషనర్ హరినారాయణన్,సిఈ దుర్గాప్రసాద్,సీసీపీ విద్యుల్లత,అదనపుకమీషనర్లు ఎస్ఎస్ వర్మ,నకలారెడ్డి,జీవీవీఎస్ మూర్తి,ఎస్ఈలు వేణుగోపాల్, వినయ్‌కుమార్, పల్లంరాజు, డీసీపీలు, ఏసీపీలు, ఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

చోడవరంలో శివరాత్రి మహాజాగరణ ఉత్సవాలు



దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్:
శివరాత్రి పర్వదినం పురష్కరించుకుని చోడవరం కొత్తకోట గ్రామం శివాలయంలో ఆరోజు రాత్రి 7 గంటల నుండి తెల్లవారుజామున 4వరకు మహాజాగరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రాజన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు పీవీఎస్ఎస్ రాజు తెలియజేశారు. ట్రైకూన్ హోటల్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రాచుర్యం చెందిన సద్గురు రామకృష్ణా నంద చే రెండు గంటల పాటు ప్రవచనాలు జరుగుతాయన్నారు. కొండవీటి జ్యోతిర్మయితో అన్నమయ్య సంకీర్తనలు, వివిధ రాష్ట్రాలకు చెందిన వారితో సాంస్కృతి కార్యక్రమాలు, తమిళనాడ భజన బృందాలతో నృత్యాలు వైభవంగా జరుగుతాయన్నారు. శివునకి ప్రత్యేక పూజలతో పాటు మహా రుద్రాభిషేకం నిర్వహించనున్నామని వెల్లడిం చారు. ఈ మహా కార్యక్రమానికి 30 వేల మంది భక్తులు పాల్గొంటారని అంచనా వేశామన్నారు. వారికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు కల్గకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. చోడవరం నియోజకవర్గం అనేక సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నియోజకవర్గం నాలుగు మండాలల్లో ప్రజల జీవితాలు చాలా దయనీయంగా వున్నాయన్నారు. ఇక్కడ పూర్వం నుండి వున్న ఇసాకులు పరిశ్రమల తయారీ ఆదారపడి కొన్ని వేల కుటుంబాలు వున్నాయన్నారు. ఇప్పుడు ఆ పరిశ్రమ లేకపోవడం, ఒక్క ఉద్యోగం కూడా లేక యువత చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారన్నారు. తన వంతు సమాజ సేవలో బాగంగా వివిధ కార్యక్రమాలుతో పాటు పాఠశాలు దత్తత,కొంత మంది విద్యార్థులను మెడిసిన్ వరకు చదివిస్తున్నానన్నారు. నియోజకవర్గంలో దగ్గరగా వున్న గిరిజన ప్రాంతాలలో కూడా సేవలందిస్తున్నామన్నారు. మెడికల్ క్యాంపులు కూడా నిర్వహించామన్నారు. తన వెనుకబడిన తన ఊరికి ఏదోఒకటి చేయాలని సంకల్పంతో రాజన్న ఫౌండేషన్ ద్వారా వివిధ సేవలందించేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు. త్వరలో ఆ ప్రాంతలో పరిశ్రమ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగాలు కల్పించేదిశగా కృషి చేస్తానన్నారు.

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిరఋతువు మాఘమాసం శుక్లపక్షం

తి. చతుర్దశి రా. 10:24 వరకు
పునర్వసు రా 8:08 వరకు
వర్జ్యం ప. 9:31 నుండి 10.57 వరకు
దు.ము: రా. 10-40 నుండి 11-46 వరకు
రా.కా: మ.2-42 నుండి 4-24 వరకు

విజయానికి నిదర్శనం


మన దేశం డెబ్బయి పెళ్లకు పూర్వం మళ్లీ సర్వ స్వతంత్ర దేశంగా అవతరించేవరకు అనేక శతాబ్దులపాటు మన జాతి విదేశీయ బీభత్స దురాక్రమణ మూకలతో సంఘర్షణ సాగించవలసి వచ్చింది! ఈ సతత సంఘర్షణ కారణంగా మన దేశంలోని వివిధ క్షేత్రాలలో ప్రగతి వికాసం మోడువారింది. వంచనతో గెలిచిన విదేశీయులు శతాబ్దులపాటు మన నెత్తినెక్కి కూచున్నారు, మన దేశాన్ని కొల్లగొట్టుకొనిపోయారు.. గజనీ మహమ్మద్ నుంచి మౌంట్‌బాటెన్ వరకూ అరబ్బులు, తురుష్కులు, ఖిల్జీలు, తుగ్లక్‌లు, మొఘలాయిలు, బుడతకీచులు- పోర్చుగీసువారు - పరంగీ - ఫ్రాన్స్-లు వంటి విదేశీయ జాతులు మనదేశాన్ని కొల్లగొట్టారు. చివరిగా వచ్చిన ఆంగ్లేయులు దేశమంతటా తిష్టవేసి భారత జాతీయ స్వభావాన్ని చెరిచారు, భౌగోళిక స్వరూపాన్ని ముక్కలు చేశారు! అఖండ భారత్ నుంచి వివిధ సమయాలలో వివిధ భూభాగాలు విడిపోయాయి, పాకిస్తాన్ ఏర్పడడం పరాకాష్ఠ! అందువల్ల బ్రిటన్ సామ్రాజ్యవాద మూకలు మన దేశం నుంచి నిష్క్రమించేసరికి మనదేశం దొంగలు దోచిన ఇల్లువలె దారిద్ర్యగ్రస్తమైంది, సాంస్కృతిక పరాజయ భావగ్రస్తమై ఉంది! అలాంటి దుస్థితి నుంచి మళ్లీ ప్రాధాన్యం కలిగిన దేశంగా మనదేశం అంతర్జాతీయ పరిగణనను పొందడం మన రాజ్యాంగ ప్రక్రియ విజయవంతమౌతుండడానికి నిదర్శనం! మనదేశంతోపాటు విదేశీయ దాస్యం నుండి విముక్తమైన దేశాలు, అనేక ఇతర దేశాలు వివిధ రకాల 'నియంతృత్వ' పాశవిక పరిపాలనలకు బలి అవుతున్నాయి, మనదేశం ఈ అరవై ఎనిమిది పెళ్లలో అత్యంత పరిణత ప్రజాస్వామ్య వ్యవస్థగా అంతర్జాతీయ ఆదర్శం కావడం మన రాజ్యాంగ విజయం.. వైవిధ్యాలను విధ్వంసం చేస్తున్న అనాగరిక మతోన్మాద రాజ్యాంగ వ్యవస్థలు అనేక దేశాలలో కొనసాగుతుండడం వర్తమాన వైపరీత్యం. సర్వమత సమభావ రాజ్యాంగ వ్యవస్థకు అవశేష భారత్ సజీవరూపంగా విలసిల్లుతుండడం యుగయుగాల 'అఖండ భారత' స్వభావానికి సనాతనమైన సాక్ష్యం.. తిండిగింజలు లేక అర్ధాకలితో అల్లాడిన బ్రిటన్ ముక్తారీతం అరవై ఎనిమిది పెళ్లలో ఇతర దేశాల ఆకలి తీర్చగల 'అన్నపూర్ణ'గా మళ్లీ ఎదగడం మన 'రాజ్యాంగ' వ్యవస్థ ఘన విజయం.సనాతన భారత జాతీయ ప్రస్థానక్రమంలో స్మృతులకు సముత్కర్ష చిహ్నం... నిరంతరం ప్రసాదిస్తున్న ప్రగతికి సముజ్జ్వల దర్పణం! ఈ స్మృతులు శతాబ్దులపాటు స్వజాతీయులు విదేశీయ దురాక్రమణకు వ్యతిరేకంగా జరిపిన సంఘర్షణతో ముడిపడి ఉన్నాయి.. ఈ ప్రగతి యుగయుగాలుగా కొనసాగుతున్న భారతీయుల జీవన ద్యుతి! ప్రపంచంలో అతి ప్రాచీన జాతి భారతజాతి - అన్నది నిరాకరింపజాలని సనాతన సత్యం.. 'సనాతనం' అంటే 'శాశ్వతమైనది', పాతబడిపోయినది కాదు! భారత జాతీయ సనాతనత్వం విశ్వవ్యవస్థ సనాతన తత్త్వానికి ప్రతిబింబం కావడం అత్యంత రహితమైన చరిత్ర. బ్రిటన్ దాస్యవిముక్త భారత్ రచించుకున్న రాజ్యాంగానికి ఈ చరిత్ర నేపథ్యం, ఈ స్మృతులు నేపథ్యం.. 'సృష్టి' వైవిధ్యాల సమష్టి, ఈ వైవిధ్యాల వైరుధ్యం లేదు, సమన్వయం ఉంది, సమాన లక్ష్యం నిహితమై ఉంది. 'స్వరూప' వైవిధ్యాల మధ్య అద్వితీయ 'స్వభావం' విస్తరించి ఉండడం విశ్వవ్యవస్థ! భారతజాతి అనాదిగా ఈ విశ్వగత వాస్తవాన్ని జీవన సత్యంగా ఆచరణాత్మకం చేసుకోగలిగింది! అందువల్లనే 'రీతజాతి' అనాదిగా అసంఖ్యాక వైవిధ్యాల సమన్వయ సంపుటంగా మారింది! స్వరూపాలు అసంఖ్యాకమైనప్పటికీ స్వభావం ఒక్కటి కావడం మన జాతీయ విశిష్టత! మత, భాష, సంప్రదాయ, ఆహార, ఆహార్యాలు, ఆలోచనలు, ఆలోకనలు, ప్రాంతాలు, జనసముదాయాలు, శీతోష్ణ పర్యావరణ ప్రవర్తనలు అనేకానేకం ఉన్నప్పటికీ 'సంస్కృతి' మాత్రం ఒక్కటే, జాతి మాత్రం ఒక్కటే! వైరుధ్యం లేని ఈ వైవిధ్యాలకు మన 'జాతి' నిరంతరం ప్రతీక, మన రాజ్యాంగం ప్రతీక!! ఇలాంటి రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకోగలగడం యుగయుగాల మన జాతీయ స్వభావానికి పునరావృత్తి! సర్వ వైవిధ్య సమభావం ప్రజాస్వామ్యం.. మన ప్రజాస్వామ్య వికాసం మనం సాధించిన మౌలిక రాజ్యాంగ విజయం!అతి ప్రాచీనకాలంలోనే మనదేశంలో అట్టడుగు స్థాయిలో 'ప్రజాస్వామ్యం' వికసించింది! గ్రామసభలకు ఎన్నుకున్న చరిత్ర మనకుంది, ఈ 'గ్రామసభల' ద్వారా జన పదాలలో 'గణతంత్ర' వ్యవస్థ, వ్యవస్థలు ఏర్పడినాయి! 'వంశపారంపర్య పాలకులు' లేని జనపదాలలోను, 'వంశపారంపర్య పాలకులు' ఉండిన జనపదాలలోను కూడ 'జనవాక్యంతు కర్తవ్యం' - ప్రజల మాట మేరకు పాలన జరగాలి - అన్న 'గణతంత్ర' స్ఫూర్తి వికసించింది, 'జనతంత్రం' స్ఫూర్తి విస్తరించింది! ప్రాచీన స్వయంసమృద్ధ గ్రామ వ్యవస్థ ఈ 'జనతంత్రం', మహాత్మాగాంధీ ప్రస్తావించిన 'గ్రామ స్వరాజ్యం' ఇదీ! అరవై ఎనిమిది పెళ్లలో ఈ అట్టడుగు స్థాయి 'ప్రజాస్వామ్యం' ఎంతమేరకు వికసించిందన్నది మన రాజ్యాంగ విజయానికి గీటురాయి కావాలి! బాబూ రాజేంద్రప్రసాద్ రాజ్యాంగ సభకు అధ్యక్షుడు, బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ ప్రదాయకుడు! ఇలాంటి మహనీయులు ఆశించిన ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రాంతీయ జాతీయ స్థాయిలో పల్లవించి పరిమళిస్తోందా? అట్టడుగు పంచాయతీ స్థాయిలో ఫలిస్తోందా?? ఈ ప్రశ్నలకు సమాధానం అవును.. కాదు.."భారతీయ 'యోగం' అంతర్జాతీయ, ఉత్సవం కావడం 'రాజ్యాంగ' విజయం! పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు అవినీతికి, నేరాలకు పాల్పడుతుండడం శిక్షకు వెడుతుండడం ఈ జాతీయ 'జీవనయోగం'లో ధ్వనిస్తున్న పరాజయం! పల్లెలలోని జనంలో అక్షరాస్యత పెరిగింది, అవగాహన పెరిగింది.. కానీ పంచాయతీ అధ్యక్షులను 'ప్రత్యక్ష పద్ధతి'లో ఎన్నుకోవాలా? వద్దా అన్న మీమాంస అరవై ఎనిమిదేళ్ల తరువాత కూడా కొనసాగుతోంది.

కాముడి ముందు రామ్ గోపాల్ వర్మ "జీఎస్‌టి" కుప్పిగంతులు



రామతీర్థ
9849200385

వేల ఏళ్ల కిందట కామ శాస్త్ర రచించిన దేశం ఇది. అలనాడు భర్తృహరి, ఇటీవల కవి చౌడప్ప శృంగార శతకాలు చెప్పిన సంస్కృతి మనది. ధర్మార్థ కామ మోక్షాలు, జీవన రీతులుగా తెలిపిన సాంఘిక, అధిభౌతిక, అధ్యాత్మిక జ్ఞానభూమి ఇది. కామం అనేది గౌరవప్రదమైన మాట. వ్యాపార వస్తువు కాదు. భాస మహాకవి నాటకాల్లో దరిద్ర చారు దత్తుంలో రెండువేల అయిదువందల ఏళ్ల కిందటే, వసంతసేన అనే "గణిక" అంటే వేశ్యావృత్తిలో ఉన్నా, సిరి సంపదలున్నా, కళావంతుల స్త్రీగా సమాజంలో ఒక గుర్తింపు కలిగి ఉన్నప్పటికీ, తాను వివాహం జరిగి, కుటుంబ బంధంలో ఉండాలని కోరుకుంటుంది. స్త్రీ శరీరం ఆధారంగా జరిగే ఆర్థిక లావాదేవీ అతి పురాతనమైనది. ఇదొక ప్రాచీన ఉపాధి అనేక దేశాల్లో. 14,15 శతాబ్దాల నాటికే, జయదేవుని అష్టపదుల్లో, ఈ శృంగార భావన, ఆచరణ, వాంఛ తీర్చుకునే పద్ధతులు వివరంగా "గీత గోవిందం"గా భారతీయ సాహిత్యంలో సుప్రసిద్ధం. అయితే తమ ఇంటి స్త్రీలు తమ కట్టుబాటులో ఉండాలని, ఇటువంటి సౌందర్యం, ప్రతిభ గల స్త్రీలు తమకు అందుబాటులో ఉండాలనే, గ్రాహకుల గుంపు (విటులు) అందరూ వేల ఏళ్లుగా (కస్టమర్లందరూ మగవారే కనుక) వీరి అభిరుచిలో మగవారి విలాస పురుషత్వం, పలు స్త్రీలతో సంబంధాలు ఒక దుస్సత్యం కాగా, ఆమెకు ఒక వయసులో మగవారి ఉపయోగ వస్తువుగా తప్ప వేరే ఏ ప్రాధాన్యతా ఉండకూదదు. ఇట్టి స్థితిని 1893లో "మిసెస్ వారెన్స్ ప్రొఫెషన్" అనే ఒక నాటకం ద్వారా బెర్నార్డ్ షా ఎత్తి చూపగా, 1892లో నాటకంగా రాసి తిరిగి తను 1909లో విస్తరించి రాసిన "కన్యాశుల్కం" నాటకంలో కూడా, మధురవాణి పాత్రకు ఇటువంటి కుటుంబ జీవన అభిలాషలు ఉన్నట్టు గురజాడ కూడా రాశారు. శృంగారం, సెక్స్ నిద్ర, ఆకలి, భయం వలె మనిషికి ఆడ ఐనా, మగ ఐనా సహజాతాలు (ఇన్స్టింక్ట్ అంటారు). ఇవి పరిణామక్రమంలో ప్రతి ప్రాణికి సహజం. మనిషికే ప్రత్యేకం కాదు. అయితే, ఈ ప్రక్రియ చుట్టూ తాను ఆలోచన చేయగా, మాట్లాడగల ప్రాణి కనుక తన తలపులను బొమ్మలుగా, శిల్పాలుగా, అక్షరాలుగా, మానవ ప్రాణి మలుచుకోగలిగాడు. అభివ్యక్తి తప్ప శృంగార సహజాతం, ప్రాణులన్నిటికీ, వాటి వాటి స్థాయిల్లో బలీయమైనది. అన్నతః సంప్రాప్తమైన లక్షణం.ఇప్పుడు కొత్తగా కామ భావన ప్రాముఖ్యత గురించి రాంగోపాల్ వర్మ చెప్పేది ఏముంది. కేవలం తన పేరు కోసం చౌకబారు వ్యాపారం తప్ప. రోజూ తెల్లారి లేవగానే, దైవ ప్రార్థనో, చక్కని సంగీతమో, వినడంతో దినచర్య మొదలు పెట్టేవారు ఎందరో ఉన్నారు. కానీ తాను చెప్పుకున్నదాని ప్రకారమే, తెల్లారి లేవగానే రోజూ అరగంట పోర్న్ సైట్లు చూసి గానీ నిద్ర మంచం దిగని మనిషి రాంగోపాల్ వర్మ. తాను ప్రత్యేకమైన గుర్తింపు పొందికి కేంద్రంగా ఉండడం తనకి ఇష్టం. అందుకు సినిమా రంగం కొంత పనికి వచ్చింది. గతంలో పోర్న్ సైట్లు నిషేధించాలా అన్నప్పుడు కూడా, అవి చూడ్డం మానవ స్వేచ్ఛలో ఒక భాగంగా ఈయన తన అభిప్రాయం తెలిపారు. ఫోన్ల ద్వారా అరచేతుల్లోకి వయసుతో నిమిత్తం లేకుండా "డిజిటల్ థియేటర్లు" వచ్చిన కాలంలో, ఈ వేలం వెర్రి సైట్లను చూడ దానికి ఒక సమయం అంటూ లేదు. అతి చవకగా స్మార్ట్ ఫోన్లు, ఇంటర్నెట్ కనెక్షన్ తో సహా, ఫోన్ సేవ సంస్థలు పోటాపోటీలు పడి అందిస్తు న్నారు. ఈ ఫోన్లు ఎక్కువగా బాల్య / తొలి కౌమార దశలో ఉన్నవారికి అందుబాటులో ఉంటున్నాయి. ఉండి, కోట్లాది మందికి ఇదే పనిగా, వ్యసనంగా మారి పోయి, చివరికి, పిల్లలను ఆసుపత్రుల్లో చేర్పవలసిన అవసరం కూడా ఏర్పడుతున్నది. పోర్న్ హబ్ అనే ఈ బూతు చిత్రాల సైట్, భారత దేశంలో తమ 90 శాతం మార్కెట్ ఉన్నట్టుగా, ఇటీవల దేశాల వారీగా గణాంకాలు బయటపెట్టింది. సమాజ క్రమాన్ని దెబ్బ తీసే, ఇటు వంటి పోర్న్ సైట్లు రోజూ అరగంట చూసి గానీ తాను పడక దిగను అనే రామ్ గోపాల్ వర్మ ఎటువంటి మనిషో, ఎంత సామాజిక చైతన్యం ఉన్నదో, ఆయన మాటలే చెపుతాయి. వ్యాపారం అంటే, తక్కువ సొమ్ముతో, ఎక్కువ లాభం, పేరు, కీర్తి, గుర్తింపు, అటెన్షన్ పొందడమ్. దీనికి ఈ పని సరైనదా, కాదా, ఈ దశలో, ఏటో మన సెక్స్ జీవితానికి పెద్ద ఆపద వచ్చిన పద్ధతిలో, మన ప్రకటనలు, ఆదరణలు, సినిమాలు, వాదనలు, ఉండవచ్చా, వీటి వల్ల పసి తరాల పిల్లలు ఏమి గ్రహిస్తారు అనేది పట్టకుండా తమ కీర్తి (కీర్తి సంపాదన కూడా ఒక రకమైన కామమే) "కీర్త్యాతురాణాం నభయం నలజ్జా" అన్న చందాన, రామగోపాల్ వర్మ, తక్కువ పెట్టుబడితో, నేటి సామాజిక మాధ్యమాల్లో "జన వెర్రి" (పాపులారిటీ ని జనాదరణ అంటున్నాము కానీ, చాలా సందర్భాల్లో అది జన వెర్రి మాత్రమే) పొందే లక్ష్యంతో చేసిన పని జి.ఎస్.టి. అనే "గాడ్ సెక్స్ అండ్ ట్రూత్" పేరుగల అరగంట లోపు బాధ్యతారాహిత్య బూతు విడియో. దీనికి మియా మలకోవా అనే, అమెరి కన్ పోర్న్ సినిమాల కార్మికురాలిని ఎంచుకుని, దానికి ఆర్భాటంగా "ఫిలాసఫికల్ ట్రీటిస్ ఆఫ్ మియా మలకోవా" అని పేరు పెట్టి,ఆమె ఒక్కతే నటిగా, సెక్స్ గురించిన తన మాటలు, ఆలోచనలు, మధ్య మధ్యలో ఆమె ఎప్పుడూ ఎరిగి ఉండని పెద్దల కొటేషన్లు కూడా ఆమె చేత పలికిస్తూ, ధారాళంగా బూతులు మాట్లాడిస్తూ, ఆమె శరీరాన్ని విప్పి చూపెడుతూ, శృంగారం అంటే ఏమిటో, మనం అందరమూ ఆ శృంగారం లోకి, స్త్రీకి ఉండే రెండు దిగువ రంధ్రాలలోకి ఎలా ఆకర్షితులం కావాలో చెప్పే ఒక నీచమైన, హేయమైన ప్రయత్నం. "ఫిలాసఫికల్ ట్రీటిస్" అంటే విపులమైన అర్థం ఇది. A treatise is a formal and systematic written discourse on some subject, generally longer and treating it in greater depth than an essay, and more concerned with investigating or exposing the principles of the subject. అంటే ఆ విషయం పై నిపుణ పరిశోధకులెవరో, శాస్త్రంగా స్వీకరించి రాత మూలకంగా చెప్పే ఒక తాత్విక వివరణ. ఈ పాతికేళ్ళ అమ్మాయికి ఆ చదువూ, ఆ తెలివి, ఆ ఉద్దేశమూ, ఏమీ లేవు. సగటు నిరుద్యోగ అమెరికాలో, మరే అర్హతలూ లేక, తన కుటుంబ జీవిక కోసం, తన యవ్వన ఆకర్షణ పెట్టుబడిగా, శ్రమిస్తున్న కామ కూలీ ఈ పాతికేళ్ళ యువతి. అమెరికాలో వ్యభిచారం (అంటే సెక్స్ కు డబ్బు



తీసుకుని పాల్గొనడం) నేరం. కానీ, అదే సెక్స్ లో పాల్గొనేటప్పుడు, ఒక విటుడు కాక, ఒక ప్రొడ్యూసర్ లేదా ప్రొడ్యూసింగ్ సంస్థ, డబ్బులిచ్చి, వేరే రక రకాల వారితో సెక్స్ లో పాల్గొంటూ ఉండగా, తాము సినిమాలు తీస్తే, చూసే ఒక వీక్ మైండెడ్ ప్రేక్షక మార్కెట్ కు రెగ్యులర్గా కొత్త కొత్త వీడియోలుగా విడుదల చేస్తుంటే అది నేరం కాదు. ఇలా కామ కూలీలు అయిన ఆడ, మగా, అమెరికాలో చాలా మంది ఉన్నారు. వారికి గిరాకీ ఒక ఒక నాలుగైదేళ్ళు ఉండచ్చు. ఆ చిత్రాలకు మార్కెట్, "నెల నెలా విందు " పేరిట ప్రతినెలా ఒక కామ సుందరి ఎంపిక, అలాగే ఏడాదికి వీరందరిలో ఒకవనితకు "ట్విస్ట్ వార్షిక విందు" పేరిట కిరీటం, ఇదంతా, తమకే కామ స్వేచ్ఛ ఉంది అనుకునే అమెరికా పురుషస్వామ్య అహంకారపు ఆట. ఆడపిల్లలను "విందు" అని పిలుస్తున్నారంటే, తినడం పోర్నగ్రాఫ్యాక వాడిఎలోసే విస్తరి, ప్లేట్ వలె వారి జీవితం ఏమిటి అనే దానికి, అమెరికా వద్ద జవాబు లేదు. ఇందులో ఆడపిల్లలు కూడా ఉత్సాహంతో పాల్గొనే ఆటగత్తెలే. అదీ ఈ మియా మలకోవా నేపథ్యం. ఆమె అరగంట వ్యవధి (అంటే సెక్స్ విడియోల్లో ఆ వ్యవధి చాలా ఎక్కువ) ఉండే, ఈ పోర్న్ చిత్రీకరణలో పని చేయడానికి కేవలం రెండు వేల డాలర్లలోపే తీసుకుంటుంది. ఈ ధరలు కూడా ఆ పోర్న్ సినిమా నిర్మాతలు, తమ బూతు సినిమా నటీ నటులకు ముందుగానే నిర్ణయించి ఇచ్చే మార్కెట్ ధరలు. ఇవి చాలా స్పష్టంగా ఉన్నాయి. మామూలు ఆడ, మగా, సెక్స్ లో అయితే ఒక రేటు, ఇద్దరూ ఆడవాళ్ళైతే ఒక రేటు, అలాగే, ఒకే సారి ఇద్దరు మగ, ఒక ఆడ అయితే రేటు, వేసేటి స్వాభావిక సంప్రదాయ సెక్స్ అయితే ఒక రేటు, లేదూ, మల ద్వార సెక్స్ అయితే ఒక రేటు, ఈ పోర్న్ బజారులో ఈ రేట్లు అన్నీ ముం దే ఫిక్స్ అయిపోయి ఉనాయి అని అమెరికాకు చెందిన ప్రఖ్యాత సర్వే సంస్థ సిఎన్‌బిసి టెలివిజన్ - కేబుల్ నెట్ వర్క్

రీడింగ్ రూమ్


కంపెనీ ప్రకటించింది. ఇలాంటి చోట ఎందరో పోర్న్ కార్మికులు, కార్మికురాళ్ళు, వారు ఒక ధన స్వామ్య పెట్టుబడిదారీ సమాజం ఏర్పాటు చేసే కామ కాలక్షేపం కోసం, తమ దినమొల శరీరాలతో కెమెరాలముందు ఎగబడి, మూలుగుతో, లేని సుఖాలను నటిస్తూ, రోజుకి ఒకరితో, లేదా ఇద్దరితో, లేదా ఇంకా డిమాండ్ ఉంటే ఎంతమందితోనో, ఆడ, మగా తేడా లేకుండా సెక్స్ లో పాల్గొనే నికృష్ట ఉపాధి వ్యాపారంలోకి వెళ్ళాడు మన రామగోపాల్ వర్మ. పోనీ వారి జీవితాలు ఎంత హీనమైన దశలో ఉన్నాయో సినిమాగా చెప్తే, చూపిన శృంగారానికి, వారికి దక్కని జీవన గౌరవానికి ఎవరు కారణం అని ప్రశ్నించినా, ఒక సమాజ మనస్తత్వం పై కొన్ని ప్రశ్నలు వేసిన వాడుగా మిగిలేవాడు. అంతా అదృష్టం ఈ కామ (ప్ర) కోపాల వర్మకు లేదు. అందుకే పావలాకు పరకకు, రోజుకూలీగా తన దేహాన్ని, రోజూ ఏదో ఒక మగవాడికి అప్పగించే ఒళ్ళు హూనం చేయించుకునే వృత్తి తప్ప మరొక జీవనోపాధి లేని పాతికేళ్ళ మియా మల కోవా వద్దకు వెళ్ళాడు. నేను చూపే దానిలో, నీతో అసలు పార్ట్నర్ ఉండరు. కేవలం కెమెరా అలా అలా నీ దేహం పై ఫోకస్ చేస్తాను అంతే అంటూ, తన భావ సమర్పణలో, ఆమె దేహ సమర్పణలో, ఈ అసమర్థ వీడియో తీశాడు. పైపెచ్చు, ఇలాంటి విడియో, ఇండియాలో తీస్తే, లేదా, అటువంటి బూతు వీడియోల నిర్మాణం చట్ట విరుద్ధం అయిన ఏ దేశంలో తీసినా, ఆయన నిందితుడు అవుతాడు కనుక, ఏకంగా, ఇలాంటి కంపు వీడియోల వ్యాపార కేంద్రం అయిన అమెరికాలోనే "స్ట్రైక్ ఫోర్స్ ఎల్ ఎల్ సి" అనే బూతు వీడియోల నిర్మాణ కంపెనీ దీని ప్రొడ్యూసర్ గా ఈ నికృష్ట నిర్మాణం చేశాడు. మియా మలకోవా తన తల్లి కూడా, తనతో పాటు తాను పనిచేసిన వీడియోలు చూస్తుంది అని చెప్పింది. ఈ గిరాకీ ఉన్నా కొద్ది కాలంలోనే దీపం ఉండగానే ఇల్లు చక్కపెట్టుకోవాలన్న ఆమె ఆలోచనను తప్పు పట్టలేము. ఆడవారికి, అత్యంత ఆధునిక దేశంలో కూడా, ఇది ఒక జీవన ఉపాధి అవడం, తమ పనుల పట్ల ఏ సమాజ బాధ్యత లేకుండా, హింస, శృంగారంలో ప్రవర్తించడమూ, లక్షలాది మంది మనుషులను యుద్ధాల పేరిట చంపినా, ఏ రకమైన పశ్చాత్తాపం లేకుండా "అమెరికా ఫస్ట్", అంటూ దుర్మదతలు పాల్పడమూ, ఇవన్నీ చూసే, ఆర్నాల్డ్ టాయన్బీ అనే ప్రఖ్యాత చరిత్రకారుడు, వీరిని "ఇరవయ్యో శతాబ్దపు వికృత శిశువులు" అన్నాడు. రామ్ గోపాల్ వర్మకు "సెక్స్ దేవుడు" అనే భావన ఉంటే, అదే సత్యం అనే జ్ఞానం ఉంటే, ఆ తీవ్ర రక్తి, విరక్తికి, భక్తికి దారి తీసిన ఉదాహరణలు భారత దేశంలోనే ఎన్నో ఉన్నాయి. దేవదేవి మోహంలో పడి కొట్టుకుంటున్న యువకుడు విప్రనారాయణకు ఈమె కన్నా అందమైన నేత్రాలున్న వారిని చూపిస్తే అని ప్రశ్నించి, పరివ్రాజకులు తనతో తీసుకెళ్ళి , ఆ రంగనాథుని నేత్రాలను చూపినపుడు, ఇంత తీవ్ర రక్తిలో ఉన్న ఆ యువ పండితుడు, దేవుని వేపు మరలిపోయిన కథ కన్నా, ఇప్పుడు మీ అరగంట దేహ గానుగ ఏం చెప్తుంది? వెరసి, మూడు నాలుగు వేలు డాలర్ల కన్నా ఈ బూతు వీడియో ఏర్పాటుకి ఖర్చు కాదు. వ్యాపారంలో, తక్కువ పెట్టుబడి, ఎక్కువ లాభం అనేది, ఒక పరిమిత సూత్రం మాత్రమే %--% దాని ప్రభావం, సెక్స్ లోతులు ఎరిగిన భారతీయ సమాజానికి రామ్ గోపాల్ వర్మల దుష్కామ ప్రదర్శనలు అక్కరలేదు. మన సంస్కృతి, కామ కర్మ లాగే,, నిష్కామ కర్మ కూడా ఏమిటో తెలిపింది. దుష్కామ కర్మ ఏమిటో, ఇప్పుడు ఈ ప్రబుద్ధుడు మనకు చెప్తున్నారు. అది ఈ చౌకబారు వ్యాపార త్రిక్కే, మూడు నాలుగు వేల లోపే డాలర్ల ఖర్చు తో, ఒక వీడియో తీసి, అప్పటికే దాదాపు వందలాది బూతు విడియోల్లో పనిచేసిన ఒక పోర్న్ కార్మికురాలిని, నీకే నోప్పి లేకుండా నీ బాడీ పై వీడియో తీస్తాను అనే వాడిని, ఎంత వెర్రి వాడు అని ఆమె అనుకున్నదో, అలా, అప్పటికే ఆమెను ఎందరో మగ వాళ్లతో చూసి విసుగెత్తిపోయిన వీడియో కాముకులైన ప్రేక్షకులకి, ఆమె సెక్స్ సినిమాలో పని చేస్తే చూస్తారు కానీ, సెక్స్ అంటే లెక్చర్ ఇస్తే చూడరు అని మార్కెట్ ఏమిటో గ్రహించలేని వాడు ఈ సోకాల్డ్ నిర్మాత. ఆమె చేత సెక్స్, దేవుడు అని చెప్పించి, మధ్యలో సులువుగా గుర్తింపు పొందాలనుకున్న రామ్ గోపాల్ వర్మ, భిన్న దశల్లోని సమాజ పౌరుల శారీరక, మానసిక ఆరోగ్యాల ఈ అధిక కామ పరిశ్రమ వల్ల, ఎలా నీరు కారి పోతున్నదో చెప్పలేకపోయినా,ఆ చూసే వాళ్ళ మధ్య, అవి తయారు చేసే వల్ల మధ్యన చేరి, తన స్థాయి కూడా ఏమిటో దేశానికి తెలియ చెప్పారు. ఆ అమాయకమైన పోర్న్ కార్మికురాలిని పక్కన పెడితే, "కామం" అనే మాటకు తనకు అర్థం తెలీని వాడిగా, ఏ పరిణతి లేని ఈ వికృతాన్ని, స్వేచ్ఛ అంటున్నందుకు, ఈయనను పట్టించుకోకుండా ఇలా వదిలెయ్యడమే తగిన శాస్తి.

రాజకీయం... రాక్షస
క్రీడయ్యింది,
రాబందుల రెక్కల
చప్పుడయ్యింది,
'క్రౌర్యం' పెద్దపులి పంజా
విసురోంది!
కటిక చీకటి కరాళ నృత్యం
చేస్తోంది!!
తంత్రాలు, కుతంత్రాలు
మాయాజాలాల- మహాక్రీడల్ని
ఆడుతోంది.
అరచేతిలో వైకుంఠాన్ని
చూపుతోంది!!
అప్పుడు.. అప్పుడే..
అసలైన, సిసలైన, అసలు
సిసలైన
నికార్సైన, ఓ కాంతి కిరణం
దూసుకొచ్చింది!
వెలుగుని తీసుకొస్తూ,
వెలుతురు తీసుకొస్తూ
నువ్వు నేను మనమై
మనం మనం జనమై
జనం జనం ప్రభంజనమై
ప్రచండమై, ప్రజ్వలితమై
హితమై, సమ్మతమై

రేపటి వెలుగుల కోసం...

సమ్మోహితమై...
నాదంగా, నిదానంగా...
ఓ"నినాదంగా"...
జనశ్వాసే తన శ్వాసగా
ధ్యానగా... తనలోని ఘోషగా...
భుజం భుజం తట్టుకుంటూ
ప్రతి మనస్సును
తడుముకుంటూ ప్రతి మనిషిని
కలుసుకుంటూ రాజన్న కలల్ని
నెమరేస్తూ...
'నవ' రత్నాల్ని, నవరత్నాల్ని
మోసుకుంటూ...
భవిష్యద్వారాలు
తెరుస్తున్నాడతను!
బతుకుకి
'భరోసా'నందిస్తున్నాడను!!
అదే.. అదే... జగనన్న ప్రజా
సంకల్పయాత్ర!
భావి బాధల్ని తొలగించే
మహాద్భుత యాత్ర!!
అతడికి తోడవుదాం!
నీడవుదాం!!

అక్కున చేర్చుకుందాం!
అతడ్ని అనుసరిద్దాం
అతనీ వెంట నడుద్దాం
ఆశీస్సులిద్దాం ఆశీర్వదిద్దాం,
అందాల్ని, ఆనందాల్ని
సంతోషాల్ని, సరంభాల్ని
అందించే- రేపటి అందలాల్ని
ఆవిష్కరిద్దాం!
ఆగామి కాలాల ఆమని
కోయిలల్ని ఆహ్వానిద్దాం!!



రమాప్రసాద్ అదిభట్ల
డైరెక్టర్ డిడియు కౌశల్ కేంద్ర ఆఫ్ యుజిసి
9348006669

చరిత్రలో జనవరి 30



అమర వీరుల దినోత్సవం.

1889 : ఆధునిక హిందీ సాహిత్యంలో అత్యంత ప్రసిద్ధ వ్యక్తుల్లో ఒకరు జయశంకర్ ప్రసాద్ జననం (మ.1937).

1910 : భారత దేశం ఆహారధాన్యాల స్వయంసమృద్ధి సాధించడంలో దోహదపడిన సి.సుబ్రమణ్యం జననం (మ.2000).

1913 : ప్రముఖ చిత్రకారిణి అమృతా షేర్ జననం (మ.1941).

1927 : ఆంధ్రప్రదేశ్ కు చెందిన ప్రముఖ చర్మవైద్యులు బెండపూడి వెంకట సత్యనారాయణ జననం (మ.2005).

1948 : జాతిపిత మహాత్మా గాంధీని నాథూరాం గాడ్సే హత్య చేసాడు.

1981 : అల్జీరియన్ ఫుట్ బాల్ ఆటగాడు డిహిటార్ బెర్బటోవ్ జననం.

మోహన్ దాస్ కరంచంద్ గాంధీ (అక్టోబరు 2, 1869 – జనవరి 30, 1948) భారతీయులందరిచే ఆదరింపబడే ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు. ప్రజలు ఆయనను జాతిపిత గా గౌరవిస్తారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము ఆయన ఆయుధాలు. 20వ శతాబ్దిలోని రాజకీయనాయకులలో అత్యధికముగా మానవాళిని ప్రభావితము చేసిన రాజకీయ నాయకునిగా ఆయనను కేబుల్ న్యూస్ నెట్వర్క్ జరిపిన సర్వేలో ప్రజలు గుర్తించారు. కొల్లాయి గట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి, అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటి, ఆ మహాత్ముడు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించాడు. సత్యాగ్రహమూ, అహింస పాటించడానికి ఎంతో ధైర్యము కావాలని బోధించాడు. మహాత్ముడనీ, జాతిపిత అనీ పేరెన్నిక గన్న ఆయన ఆంగ్రేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యము సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. "మోహన్ దాస్ కరంచంద్ గాంధీ" 1869 అక్టోబరు 2 వ తేదీన (శుక్ల నామ సంవత్సరం బాధ్రపద బహుళ ద్వాదశి శనివారం) గుజరాత్ లోని పోర్ బందర్ లో ఒక సామాన్య సాంప్రదాయక కుటుంబములో జన్మించాడు. ఆయన తండ్రి పేరు కరంచంద్ గాంధీ. తల్లి పుతలీ బాయి. వారిది ఆచారములు బాగా పాటించే సత్య కుటుంబము. మోహన్ దాస్ కరంచంద్ గాంధీ కాస్త నిదానముగా ఉండే బాలుడు. చిన్నతనమునుండీ అబద్ధాలు చెప్పే పరిస్థితులకు దూరముగా ఉండే ప్రయత్నము చేశాడు. 13 ఏండ్ల వయసులో అప్పటి ఆచారము ప్రకారము కస్తూర్బాయితో వివాహము జరిగింది. వీరికి నలుగురు పిల్లలు (హరిలాల్ గాంధీ, మణిలాల్ గాంధీ, రామదాస్ గాంధీ, దేవదాస్ గాంధీ). చదువులో గాంధీ మధ్యస్థమైన విద్యార్థి.

దిన ఫలాలు

మంగళవారం -30-1-2018

మేషం: దైవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఓర్పు, పట్టుదలతో శ్రమించటంవల్ల అనుకున్న పనులు సకాలంలో పూర్తి చేయగలుగుతారు.

వృషభం: ఉద్యోగస్తులు ఎప్పటినుంచో వాయిదా పడుతున్న పనులు అనుకోకుండా పూర్తి చేస్తారు. కోర్టు వ్యవహారాలలో ప్లీడర్ల ధోరణి ఆందోళన కలిగిస్తుంది.

మిథునం: ఉపాధ్యాయులకు ఒత్తిడి, చికాకులు పెరుగుతాయి. ఫైనాన్స్, చిట్‌ఫండ్ రంగాల వారికి నిగ్రహశక్తి అవసరం. ఐరన్, సిమెంట్ స్టాకిస్టులకు పురోభివృద్ధి.

కర్కాటకం : చిన్నతరహా పరిశ్రమలలోని వారికి పురోభివృద్ధి. గత అనుభవాలు జ్ఞప్తికి రాగలవు. కొంతమంది మిమ్మల్ని తప్పు త్రోవ పట్టించే ప్రయత్నం చేస్తారు.

సింహం : ఉద్యోగస్తులకు స్థానమార్పిడికి అవకాశం ఉంది. ఏ విషయంలోనూ మొహమాటాలకు పోకుండా మీ నిర్ణయం ఖచ్చితంగా తెలియజేయటం శ్రేయస్కరం.

కన్య: స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల్లో వారికి చికాకు తప్పదు. మీ ఆలోచనలు, పథకాలు గోప్యంగా ఉంచటం మంచిది. ఇతరులకు వాహనం ఇవ్వటంవల్ల సమస్యలు తలెత్తుతాయి

తుల: గృహానికి కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. ఇతరుల విషయాలలో జోక్యం చేసుకోవటం వల్ల మాటపడక తప్పదు. కొత్తగా చేపట్టిన వ్యాపారాలలో నిలదొక్కుకునేందుకు ఎంతగానో శ్రమించాల్సి ఉంటుంది.

వృశ్చికం: వస్త్ర, బంగారు, వెండి, లోహ వ్యాపారస్తులకు పనివారితో సమస్యలు అధికం అవుతాయి. స్త్రీలకు పనిభారం అధికం కావటంతో ఆరోగ్యపరమైన సమస్యలను ఎదుర్కొంటారు.

ధనస్సు: ఉపాధ్యాయులకు విద్యార్థులవల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది, జాగ్రత్త వహించండి. ఆర్థిక ఒడిదుడుకులు తలెత్తవచ్చు, జాగ్రత్త వహించండి.

మకరం: పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులు అనుకూలిస్తాయి. ఒంటెత్తుపోకడ మంచిది కాదని గమనించండి. బ్యాంకింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెలకువ వహించండి.

కుంభం: స్త్రీలు దైవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని అందరినీ ఆకట్టుకుంటారు. పెద్దలను, ప్రముఖులను కలుసుకుంటారు. ఆకస్మికంగా దూర ప్రయాణాలు వాయిదా పడతాయి.

మీనం: కాంట్రాక్టు ఉద్యోగులకు వేతన సమస్యలు తలెత్తుతాయి. దైనందిన కార్యక్రమాలు అన్నీ సకాలంలో పూర్తవుతాయి. నూతన ప్రయోజాలలో నూతన పరిచయాలు ఏర్పడతాయి.

తిరుమల చరితామృతం

మతమార్పిడుల నిరోధానికి చుక్కెదురు!

హిందూ ధర్మానికి పెనుముప్పుగా పరిణమించిన మత మార్పిడులను నిరోధించటానికి దేశంలోని అన్ని పీఠాల, మఠాల అధిపతులు పాల్గొనేలా రూపొందించిన మూడవ ధార్మిక సదస్సుకి అన్ని ఏర్పాటూ పూర్తయ్యాయి. కాని, చివరి నిమిషంలో "పైనుండి వచ్చిన ఆదేశాలు" అడ్డం పడ్డాయి. ఆ సదస్సు జరగలేదు. ఇంక జరగదేమో! దక్షిణ భారతంలో హిందూ మతానికి ముప్పు వచ్చిన సందర్భాలలో శతాబ్దాలుగా తిరుమల-తిరుపతి దేవ స్థానాలు చేపట్టిన కార్యక్రమాలు గురించి కొంత చెప్పకు న్నాం. ప్రాచీన కాలంలో ఈ దేవస్థానాలు చేపట్టిన కార్యక మాలన్నీ పండితులను, ఆచార్య పురుషులను, గోసాయిలను అన్ని ప్రాంతాలకూ పంపి శ్రీవైష్ణవ మతప్రచారం చేయడానికి. ఆ కార్యక్రమాలు ముఖ్యంగా ముస్లిం దండ యాత్రలలో దేవాలయాల ధ్వంసం, మతమార్పిడులు- బలవంతంగానో ప్రలోభపెట్టి- జరిగిన సందర్భంలో జరిగాయి. ఈస్టిండియా కంపెనీ వారి పాలనలో, తర్వాత ఆంగ్లేయుల రాచరిక పాలనలో, వారి మత ప్రచారానికి కొంత ప్రోత్సాహం చేయడం జరిగినా, బలవంతపు మతమార్పిడులు చేసే ప్రయత్నం జరగలేదనే చెప్పాలి. వారికి రాజ్యపాలన, వారి అధికార స్థిరత్వంపై దృష్టి వున్నం దున, మత వ్యవహారంలో పెద్ద జోక్యం చేసుకోకుండా, ఎవరి మతం వారు ఆచరించడానికి, ప్రచారం చేసుకోవడానికి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ఈ మత వ్యవహారాల్లో తటస్థ వైఖరి పాటించడం జరిగింది. కాని స్వాతంత్ర్యం వచ్చాక దేశంలో పరిస్థితులు ఎలా మారాయో క్రిందటి వ్యాసంలో చూశాం. రాజ్యాలు పోయాయి, రాజులు పోయారు, జమీందారులు పోయారు. వాళ్లతో వారిచ్చే మతపరమైన ప్రోత్సాహాలు పోయాయి. ఇంకోవైపు కౌలుదారీ చట్టాలతో మఠాలు ఆర్థికంగా ఇబ్బందులలో పడ్డాయి. కొన్ని రాష్ట్రాలలో



ముఖ్యంగా మన రాష్ట్రంలో ఆలయపాలన ఒక రకంగా ప్రభుత్వం చేతులలోకి వెళ్లింది. ఆదాయాలున్న ఆలయాలు బాగు పడ్డాయేమో గాని, ధర్మరక్షణ, ధర్మప్రచారం మరుగున పడిపోయాయి. ఆదాయం లేని దేవాలయాల్ని పట్టించుకున్న వాడేలేడు. ఇతర మతాల వారు ఒక పథకం ప్రకారం విదేశాల నుంచి వచ్చిన వేల కోట్లతో వారి మతప్రచారం, హిందూ మతం నుండి మత మార్పిడులు చేస్తుంటే- హిందూ మతం, మత సంస్థలు, నాయకత్వం లేక, ఐకమత్యంలేక, వనరులున్నా వాటిని వినియోగం సరిగ్గా లేక దిక్కు తోచని స్థితిలో వుండిపోయాయి. మంచి ప్రణాళికలతో కొన్ని మత సంస్థలు ముందుకొచ్చినా వాటి మనుగడ కోసం, రాజకీయ పార్టీలతో పొత్తు పెట్టుకోవడంతో మిగతా పార్టీల వారినుండి వ్యతిరేకత. ఇలా విచ్ఛిన్నమైన హిందూ సమాజంలో మతమార్పిడులు అరికట్టాలంటే ఎవరు బాధ్యులో తెలియని నిస్సహాయ అయోమయ పరిస్థితి నెలకొంది. ఈనాటి హిందూ సమాజంలో అందరు హిందువులూ, అన్ని సంస్థలూ, ఆమోదించే ఏకైక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానాలే. తిరుమల శ్రీనివాసుడు అందరూ ఒప్పుకొనే సర్వోత్తమ దైవం. ఆయన నాయకత్వం అందరికీ ఆమోదయోగ్యమే. హిందూ ధర్మానికీ, మతానికీ గాని కష్టిసప్పుడు, అందరూ ఆశించేది – తిరుమల తిరుపతి దేవస్థానాలు నాయకత్వం వహించి, క్లిష్ట పరిస్థితులను ఎదిరించాలని! ఎన్నో శతాబ్దాలుగా అటువంటి సందర్భాలలో ఈ దేవస్థానాలు ప్రముఖ పాత్ర వహించి, ధర్మ పరిరక్షణకు ప్రయత్నాలు చేశాయి.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
మంగళవారం 30-1-2018

సుగర్స్ ఒప్పంద కార్మికులకు వేతనాలు చెల్లించాలి

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: తుమ్మపాల వీవీ రమణ సుగర్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు వెంటనే చెల్లించాలని అనకాపల్లి వీవీ రమణ కో-ఆపరేటివ్ సుగర్స్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్ష, కార్యదర్శులు వీవీ నర్సింగరావు, పి.ముత్యాలయ్య ఒక ప్రకటనలో కోరారు. ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులకు 42 నెలలుగా జీతాలు లేక పస్తులుంటున్నామని, అప్పులు చేసుకొని జీవనం సాగిస్తున్నామని, ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఎన్ఎంఆర్ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని వారు కోరారు. కార్యక్రమంలో కర్రి కూర్మారావు, పీవీ సత్యనారాయణ, డి.రామకోటేశ్వరరావు, కె.నాగేశ్వరరావు, సీహెచ్ రామకృష్ణ, ఆళ్ల గణేష్, కె.రాము, డి.అప్పారావు పాల్గొన్నారు.

రూ. 283 కోట్లతో అగ్రికల్చర్ యూనివర్సిటీల్లో మౌళిక సదుపాయాలు

రాష్ట్ర వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

ఘనంగా కిసాన్ మేళా

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్:



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గంటా



మాట్లాడుతున్న మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

రాష్ట్రంలోగల అగ్రికల్చర్ యూనివర్సిటీల్లో 283 కోట్ల రూపాయలతో మౌళిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. అనకాపల్లి వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో సోమవారం ఏర్పాటుచేసిన కిసాన్ మేళాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఇక్కడ 8 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయబోయే నూతన భవనాలకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఇక్కడ ఏర్పాటుచేసిన వివిధ రకాల స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో సోమిరెడ్డి మాట్లాడుతూ నాబార్డుద్వారా వచ్చే నిధులతో పరిశోధనా కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. అలాగే గతంలో సీఎం చంద్రబాబునాయుడు ఐటీ ఐటీ(ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ) వారని, ప్రస్తుతం ఏటీ ఏటీ(అగ్రికల్చర్ టెక్నాలజీ)అంటున్నారని, దానికి తగినట్లుగానే వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. 2014 ముందు పాదయాత్ర చేపట్టిన సమయంలో రాష్ట్రంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులు, కష్టాలు సమయంలో చంద్రబాబు స్వయంగా తెలుసుకున్నారన్నారు. దీంతో ఎన్నికల మేనిఫెస్టోలో రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే దానిని అమలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రుణమాఫీ విషయంలో ఏపీని దేశంలో అన్నిరాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయని, ఇటీవల యూపీ ఎన్నికల్లోకూడా ప్రధాని రైతు రుణమాఫీ ప్రకటించారని గుర్తు చేశారు. అలాగే 5 కోట్లలోపు జనాభాఉన్న ఏపీలో 24వేల కోట్లు రుణమాఫీ చేస్తే, 28కోట్లు జనాభాఉన్న యూపీలో కేవలం 33వేల కోట్లు రూపాయల రుణమాఫీ మాత్రమే జరిగిందన్నారు. అలాగే ఇక్కడ లక్షా50వేలు రుణమాఫీచేస్తే పక్కనేఉన్న తెలంగాణలో లక్ష మాత్రమే మాఫీ చేశారన్నారు. అలాగే రాష్ట్రంలో కొన్ని సాంకేతిక కారణాల కారణంగా రుణమాఫీ అందని రైతులకోసం జిల్లాల వారిగా ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటుచేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ రుణమాఫీ అందడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అలాగే రాష్ట్రంలో ఉద్యానవన పంటలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రైతులంతా ప్రస్తుతం అమలు చేస్తున్న నూతన విధానాలను అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. అలాగే రైతులకు ఎటువంటి సలహాలు, సూచనలు కావాలన్నా దగ్గరలోని శాస్త్రవేత్తలను కలవాలని కోరారు. అలాగే శాస్త్రవేత్తలుకూడా కొత్తగా నిర్వహించే పరిశోధనలకు రైతుల సూచనలు, సలహాలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ విషయంపైకూడా స్టడీ చేస్తామన్నారు. విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా టీడీపీ ప్రభుత్వం రైతులకు అనేక సదుపాయాలు కల్పిస్తూ వ్యవసాయరంగానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ సీఎం చంద్రబాబు నెరవేరుస్తున్నారన్నారు. అలాగే అందరి కోరిక మేరకు తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీని ఆధునీకరించి నడిపించాలని, అరకు కాఫీ పొడికి ఏ విధంగా అంతర్జాతీయ స్థాయి గుర్తింపు వచ్చిందో బెల్లం పొడికికూడా గుర్తింపు వచ్చేలా చూడాలని మంత్రిని కోరారు. ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ అనకాపల్లిలో ఉద్యానవన కేంద్రం ఏర్పాటు మంజూరు అయిందని, అయితే దాని నిర్మాణానికి ఇంతవరకు నిధులు మంజూరు కాలేదని మీరు స్పందించి వచ్చే కేబినెట్‌లో నిధులు మంజూరుచేసి పూర్తి అయ్యేలా చూడాలని మంత్రి సోమిరెడ్డికి విన్నవించారు. అనంతరం రైతులకు సబ్సిడీపై ఇచ్చే ట్రాక్టర్లను మంత్రి చేతులమీదుగా అందజేశారు. ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు, వ్యవసాయ విశ్వవి ద్యాలయం ఉపకులపతి వల్లభనేని దామోదరనాయుడు, డెడ్డీ చైర్‌పర్సన్ లాలం భవానీభాస్కర్, విస్తరణ సంచాలకులు కె.రాజారెడ్డి, పరిశోధన సంచాలకులు ఎన్‌వీ నాయుడు, సంయుక్త వ్యవసాయ సంచాలకులు పి.శివప్రసాద్, అనకాపల్లి పరిశోధన కేంద్రం ఏడీఆర్ జె.కృష్ణ ప్రసాద్‌జీ, ఎంపీపీ కొణతాల వెంకట సావిత్రి, కాయల మురళి, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



కిసాన్ మేళాలో పాల్గొన్న రైతులు



నూతన భవనాలకు శంకుస్థాపన చేస్తున్న మంత్రులు



రైతు రధాన్ని అందిస్తున్న మంత్రి సోమిరెడ్డి

జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రకు మద్దతు

పట్టణంలో వైసీపీ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:

వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే నవరత్నాలను అమలుపరిచి ప్రజల ఇబ్బందులను పారద్రోలుతారని వైసీపీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. సోమవారం ఉదయం స్థానిక రామచంద్ర థియేటర్ జంక్షన్ నుంచి పార్టీ నాయకులు ర్యాలీగా బయలుదేరారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి అమర్‌నాథ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర ప్రారంభించి వెయ్యి కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా ఈ ర్యాలీని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయనకు సంఘీభావంగా నిర్వహించడం జరిగిందన్నారు. గత ఎన్నికల ముందు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలం చెందిందన్నారు. విశాఖ ప్రజల చిరకాలవాంఛ అయిన రైల్వేజోన్‌ను ఎన్నికల ముందు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆ మాట మరిచిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికి, రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఈ ర్యాలీలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శులు దంతులూరి దిలీప్‌కుమార్, మళ్ల బుల్లిబాబు, గొర్లి సూరిబాబు,జాజుల రమేష్, ఆళ్ల నాగేశ్వరరావు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, భీశెట్టిజగన్, సూరిశెట్టి రమణఅప్పారావు, కుండల రామకృష్ణ, పేగి త్రినాథ్, విసకోట రాజాసతీష్, కరక సోమినాయుడు, టొడ్డేడ ఆదిబాబు, మరిపల్లి శోభ, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టొడ్డేడ

ఎలమంచిలిలో.., వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇడుపులపాయలో ప్రారంభించిన ప్రజా సంకల్పయాత్ర సోమవారం నాటికి వెయ్యి కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కన్వీనర్ టొడ్డేడ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎలమంచిలి పట్టణంలో సంఘీభావ యాత్ర నిర్వహించారు. ఈ యాత్రకు ముందుగా ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ జెండాను ఎగురవేసి కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ రాజన్న రామరాజ్యాన్ని ప్రజల ముందుకు తెచ్చేందుకు మన నాయకులు జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర నిర్వహిస్తున్నారని, ఈ సంకల్ప యాత్రలో అడుగడుగునా ప్రజలు నీరాజనాలు అందుకుంటూ టీడీపీ



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న అమర్‌నాథ్, దిలీప్‌కుమార్

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు విషయంలో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్య అడిగి తెలుసుకొని ప్రజల కష్టాలపై అవగాహన చేసుకొని వచ్చే ఎన్నికలలో రాజన్న రాజ్యం నిర్మాణం చేయడానికి పట్టుదలతో ఉన్నారని, దీనికి ప్రజలు కూడా సహకరిస్తారన్నారు. గతంలో వైఎస్సార్ పాలనలో పెట్టిన సంక్షేమ పథకాలే ప్రజల ముందుకు ఇప్పటికీ కూడా నడుస్తున్నాయన్నారు. టీడీపీ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. రానున్న రోజులలో వైఎస్సార్ పార్టీ ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాలకు శతశాతం సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి బోడెపు గోవింద మాట్లాడుతూ యువ నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రానున్న ఎన్నికలలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టి ముందుగా పేద ప్రజల సంక్షేమంపైనే దృష్టిసారిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలపార్టీ అధ్యక్షులు అచ్యుతాపురం నుంచి మారిశెట్టి సూర్యనారాయణ, రాంబిల్లి నుంచి ఎన్.సాయివర ప్రసాదు, ఎలమంచిలి నుంచి రాజాన శేషు, మునగపాక నుంచి మళ్ల సంజీవి, మునగపాక మండల అధ్యక్షురాలు దాసరి గౌరి లక్ష్మి, జిల్లా యువజన కార్యదర్శి లాలం రాంబాబు, ఎలమంచిలి నుంచి పెదాల శ్రీను, దాసరి అప్పారావు, రాయి సతీష్, మల్లిబాబు, నాలుగు మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితుల ఆందోళన ఉధృతం

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్:



తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న దళిత నాయకులు

మండలంలోని తుమ్మపాల గ్రామం ఇందిరా నగర్ కాలనీలో ఆదివారం జరిగిన అంబేద్కర్ విగ్రహం కూల్చివేతకు కారకులైన దళాయి రమణ, దళాయి నరేంద్ర వారి కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం పట్టణ పోలీసుస్టేషన్‌లో దళిత నాయకులు ఫిర్యాదు చేశారు, అనంతరం తహశీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి విగ్రహం కూల్చివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ సత్య నారాయణకు వినతిపత్రం అందించారు. కార్యక్రమం లో దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన స్థలం దళాయి నరేంద్ర ఇంటిని ఆనుకొని ఉండడంతో ఈ స్థలాన్ని కూడా కబ్జా చేసేందుకే అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చివేతకు పాల్పడ్డారని ఆరోపించారు. ఆ కుటుంబ సభ్యులే ఈ దుశ్చర్యకు ఒడిగట్టారని, వారిని కఠినంగా శిక్షించాలని తహశీల్దార్‌ను కోరారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ దళాయి రమణ స్థల విషయంపై సర్వే నంబరు, లేఅవుట్ నంబర్లపై విచారణ చేస్తామన్నారు. పట్టణ సీఐకు నివేదిక పంపిస్తామన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గోడి వెంకటేశ్వరరావు, మద్రా చంద్రశేఖర్, జి.వెంకటేష్, కె.సత్యనారాయణ, కొత్తపల్లి జయరాజ్, తట్టా పెంటయ్యనాయుడు, పందిరి దయాళ్‌రాజ్, కందిపూడి జగ్గారావు, మిట్టపాటి గంగరాజు, కంకణాల ఆదిమూర్తి, తుమ్మపాల అంబేద్కర్ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా బాండ్లు పంపిణీ



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్:

స్థానిక జీవీఎంసీ 42 వార్డులో చంద్రన్న బీమా బాండ్లు పంపిణీ సోమవారం జరిగింది. వార్డు టీడీపీ అధ్యక్షుడు కామాకుల నాగేశ్వరావు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు బాండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వార్డ్ పరిధిలో శాంతినగర్, గురజాడనగర్, సంజీవ నగర్, ఉదాకాలనీ, నేతాజీనగర్, పరిధిలో ఉన్న 1150 మందికి ఈ బాండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి

ఆర్టీసీ ఉద్యోగుల దీక్ష



దీక్షలో పాల్గొన్న ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూరు యూనియన్ కార్మికులు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:

ఏపీఆర్టీసీ కార్మికులకు అమలుకావాల్సి ఉన్న సమస్యలపై రాష్ట్ర కమిటీ యాజమాన్యంకు ఇచ్చిన మెమోరాండంపై స్పందించని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న దీక్షల్లో భాగంగా అనకాపల్లి ఆర్టీసీ డిపో ఎదుట సోమవారం దీక్షలకు బూనారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ 2015 నుంచి రావాల్సిన పే స్కేల్ వెంటనే అమలుజరపాలని, పనిష్మెంట్స్‌పై సర్వీస్ కండీషన్స్‌నందు మార్పులు చేయాలన్నారు. 2013 పే ఏరియల్ బాండ్సు రద్దుచేసి డబ్బులు ఇప్పించాలని, 8రోజుల సమ్మెలకాలానికి జీతం చెల్లించాలని, ఏపీఆర్టీసీ ఆస్తులు పరిరక్షించాలని, 60రోజుల సమైకాంధ్ర సమ్మె ప్రత్యేక సెలవులు వెంటనే అమలు చేయాలని, గ్యారేజీలనందు ఖాళీలు భర్తీచేసి అవసరమైన టూల్స్ సప్లయ్ చేయాలని కోరారు, అలగే వివిధ డిమాండ్లతో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షల్లో జేవీవీఎస్ఎన్ కుమారి, అన్నపూర్ణ, పీఆర్ లక్ష్మి, బి.సాయికృష్ణ, ఎస్-ఎస్ నారాయణ, బి.నాయుడు, కేఎస్ నారాయణ, కేఎం ఆనందర్, కె.నాగు, ఎంజే రావు, కేటీ రావు, బీవీ రావు తదితరులు దీక్షల్లో పాల్గొన్నారు.

నెహ్రూచౌక్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్ లైట్స్ ప్రారంభం



సిగ్నల్స్‌లైట్లు ప్రారంభిస్తున్న బండారు, ఎంపీ ముత్తంశెట్టి, ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:

పట్టణంలో నెహ్రూచౌక్ జంక్షన్‌లో ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన సిగ్నల్స్ లైట్స్‌ను పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, పార్లమెంట్ సభ్యుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించారు. జడ్పీ చైర్‌పర్సన్ లాలం భవాని లైట్లను స్విచ్ ఆన్‌చేశారు. గతంలో ఇక్కడ ఉండే ట్రాఫిక్ సిగ్నల్‌లైట్స్ 2015లో జరిగిన గోదావరి పుష్కరాల సమయంలో అర్ధరాత్రి వేళ గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అప్పటి నుంచి మూలకు చేరుకున్నాయి. దీనిపై స్పందించిన స్థానిక ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు నాలుగు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో నెహ్రూచౌక్‌లోని నాలుగు వైపులా ప్రయాణికులకు కనపడే విధంగా సిగ్నల్‌లైట్స్ ఏర్పాటు చేయడంతో పాటు ఉమ్మలాడ జంక్షన్, జలగలమదుం జంక్షన్‌ల్లో బ్లింకర్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, అనకాపల్లి డీఎస్పీ కె.వి.రమణ, టీడీపీ రాష్ట్ర నాయకుడు లాలం భాస్కరరావు, ముత్తంశెట్టి మహేష్, ట్రాఫిక్ సీఐ కె. శ్రీనివాసరావు, ఎస్ఐ లక్ష్మణరావు, టీడీపీ నాయకులు గుత్తా ప్రభాకర్‌చౌదరి, మళ్ల సురేంద్ర, కటారి శ్రీను, తాడి రామకృష్ణ, పలకా సత్యనారాయణ, బోడి వెంకటరావు, ఈకో రైల్వే డీఆర్‌యూ సీసీ సభ్యుడు గవర శ్రీను పాల్గొన్నారు.




స్విచ్ ఆన్ చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ భవాని

భూములు కోల్పోయే రైతులకు న్యాయం చేయాలి

అధికారులను కోరిన మాజీ మంత్రి దాడి

అనకాపల్లి, న్యూస్‌లీడర్:

అనకాపల్లి-ఆనందపురం రహదారి విస్తరణలో భూములు కోల్పోయే రైతులకు తగిన పరిహారం ఇప్పించి న్యాయం చేయాలని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు సంబంధిత అధికారులను కోరారు. ఈ మేరకు రైతులతో కలిసి సోమవారం విశాఖపట్నంలో ఎన్‌హెచ్-16 ప్రాజెక్ట డైరెక్టర్ శ్రీనివాసరావు, డిప్యూటీ కలెక్టర్ ఎ.సుబ్బరాజులను దాడి కలిశారు. దీనిలో భాగంగా రహదారి విస్తరణలో భూములు కోల్పోతున్న రైతులకు బైపాస్ రోడ్డుకు అనుకొనిఉన్న స్థలాల యజమానులకు ఎక్కువ రేటు ఇప్పించేలా మార్గదర్శకాలు తయారు చేయాలని దాడి అధికారులను కోరారు. ప్రభుత్వ మార్కెట్ ధర చదరపుగజానికి సుమారు 7వేల నుంచి 10వేల రూపాయల వరకు ఉన్నప్పటికీ ప్రైవేటు కొనుగోల్లు మాత్రం 20వేల రూపాయల వరకు క్రయ విక్రయాలు జరుగుతున్నాయన్నారు. దీనిలో దృష్టిలో ఉంచుకొని ధరలు నిర్ణయించేటప్పుడు జాతీయ రహదారికి అనుకొనిఉన్న మరియు జీవీఎంసీ పరిధిలోఉన్నందున గృహనిర్మాణ స్థలాలుగా గుర్తించి ఎక్కువ ధర రైతులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని దాడి కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి వ్యవసాయదార్ల సంఘం కార్యదర్శులు విల్లూరి రాము, భీశెట్టి కృష్ణ అప్పారావు, కొయిలాడ గంగాధర్ మళ్ల బుజ్జి, మాజీ కౌన్సిలర్ శేషు, కాండ్రేగుల నూకరాజు, దొడ్డి గోవింద, బుద్ద హనుమంతరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న దాడి

రమణాజీకి రోటరీ క్లబ్ ప్రశంసాపత్రం

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్:

అనకాపల్లి రోటరీక్లబ్ అధ్యక్షుడు బుద్ద రమణాజీ ఆదివారం విజయవాడ ఏటీ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన రోటరీ 3020 జిల్లా సమావేశంలో ప్రతిష్టాత్మకమైన ప్రశంసాపత్రాన్ని అమెరికాకు చెందిన బిట్స్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నుంచి శ్రీకాకుళం వరకు గల రోటరీ క్లబ్‌లు అన్నింటిలో అనకాపల్లి రోటరీక్లబ్ మూడు లక్షల 85వేల రూపాయలు రోటరీ ఫండ్‌ను వసూలు చేసిందని అందుకు గాను క్లబ్ అధ్యక్షుడు రమణాజీకి ఈ ప్రశంసా పత్రాన్ని అందజేశామన్నారు. మెరుగైన కంటి వైద్యసేవలందిస్తున్న అనకాపల్లి రోటరీ కంటి ఆస్పత్రికి కూడా మెరిట్ సర్టిఫికేట్‌ను అందజేశారని రమణాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జి.వి.రామరాజు, రవిరాం జవహర్, కె.ఎల్.ఎన్. కుమార్, వినకోట బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న రోటరీక్లబ్ అధ్యక్షుడు రమణాజీ

జగన్ పాదయాత్రతో ప్రభుత్వానికి కనువిప్పు: తిప్పల నాగిరెడ్డి

గాజువాక : న్యూస్‌లీడర్

రాష్ట్రంలో అరాచకపాలన కొనసాగుతుందని దాన్ని నివారించేందుకు వైసిపి అధినేత జగన్ చేపడుతున్న పాదయాత్ర ఉదాహరణగా ఉందని గాజువాక వైసిపి సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జగన్ పాదయాత్ర వెయ్యికిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు సంఘీభావంగా రాష్ట్ర వ్యాప్తంగా నాయకులు పాదయాత్రలు నిర్వహించారు. దానిలో భాగంగా బిసి రోడ్డు కాకతీయ కూడలి నుండి పాత గాజువాక కూడలి వరకూ సుమారు 7 వందల మంది వైసిపి కార్యకర్తలు, నాయకులతో ర్యాలీ నిర్వహించారు. ముందుగా బిసి రోడ్డులో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలు వేసిన అనంతరం ర్యాలీ ప్రారంభించారు. పాత గాజువాకలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించిన అనంతరం గాజువాక కూడలి వద్ద కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. జగన్ చేస్తున్న పాదయాత్ర ప్రజల సమస్యలు తెలుసుకొనేందుకు చక్కని వేదికగా ఉందని తెలిపారు. చంద్రబాబు, ఆయన అనుచరులు ఎక్కడి కక్కడ ప్రభుత్వ భూములు స్వాహా చేయడం, పథకాల పేరుతో ప్రజలను మోసం చేయడం లాంటి కార్యక్రమాలు తప్ప వేరే కార్యక్రమాలు రాష్ట్రంలో జరగడం లేదని తెలిపారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలు ఒక్కటీ నెరవేరకపోగా ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ నవరత్నాల పేరుతో మేనిఫెస్టో విడుదల చేసారని వాని ప్రజలముందు ఉంచి మరిన్ని కార్యక్రమాలు మేనిఫెస్టోలో పొందుపర్చేందుకు శ్రీకారం చుట్టారని నవరత్నాలు పేద, బడుగు, బలహీన వర్గాల జీవితాలకు వెలుగునింపే పథకాలని తెలిపారు. 2019లో జరగనున్న ఎన్నికల్లో వైసిపి ఘన విజయం సాధించేందుకు ప్రతీ ఒక్కరూ కృషిచెయ్యాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ వార్డులకు చెందిన అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా, రాష్ట్ర స్థాయి పార్టీ నాయకులు, పాల్గొన్నారు.



పాదయాత్రలో మాట్లాడుతున్న నాగిరెడ్డి

నేను చేసిన అన్యాయం నిరూపించండి

ప్రగడ నాగేశ్వరరావు

ఎలమంచిలి, న్యూస్‌లీడర్:

ఎలమంచిలి నియోజకవర్గంలో వైస్సార్‌సీపీ అధి నాయకత్వం ఒక నిర్ధారణ కమిటీ వేసి పార్టీ మనుగడను కాపాడాలని ఎలమంచిలి నియోజకవర్గం మాజీ సమన్వయకర్త ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల తనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పత్రికల్లో ప్రకటనలు తప్ప తనకు ఎలాంటి షోకాజ్ నోటీసులు రాలేదని ఇదేగాని నిజమైతే నిజ నిర్ధారణ కమిటీ వేసి తను పార్టీకి చేసిన అన్యాయం ఏమిటో నిర్ధారించాలన్నారు. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో మన పార్టీకి వెన్నుపోటు పొడిచిన వారికి పదవి ఇవ్వడం వల్ల ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు నాకు 70 వేల మంది ఓటు వేశారని వారంతా బాధపడే విధంగా ఈ నిర్ణయం తీసుకోవడం పార్టీకి తీవ్ర నష్టం అని నియోజకవర్గంలో పదవి వేరొకరికి ఇచ్చినా నేను బాధపడకుండా జగన్మోహన్‌రెడ్డి సీఎం కావాలనే ఆకాంక్షతోనే పార్టీకి పనిచేస్తున్నాను తప్ప వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించలేదని నిరూపిస్తే నేను పూర్తిగా రాజకీయం నుంచి విరమిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎర్రయ్యదొర, బి.నాగేశ్వరరావులు మాట్లాడుతూ ఫిబ్రవరి రెండో తేదీకి తిరిగి పార్టీలోకి తీసుకోకపోతే నియోజకవర్గస్థాయిలో నిరసనలు తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో నెట్టం సత్యనారాయణ, కొఠారు కొండబాబు, జె.కొండబాబు, బొద్దపు లక్ష్మి, జిల్లా జాయింట్ సెక్రటరీ నక్కా వెంకటరమణ, పి.నర్సింగ రావు, డి.నర్సింహమూర్తి, నాలుగు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

సంచలన వార్తాపత్రిక
లీడర్ ఉత్తరాంధ్ర జోన్
విశాఖపట్నం
మంగళవారం 30-1-2018

బాధితులను అన్నివిధాల ఆదుకుంటాం : మంత్రి కళా

శ్రీకాకుళం , న్యూస్‌లీడర్ : రణస్థలం మండలం సంచాం పంచాయితీ పరిధిలోని పున్నాన పాలెంలో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వారిని ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని మంత్రి కళావెంకటరావు అన్నారు. బాధితులు పరామర్శించిన మంత్రి అరబిందో ఫార్మా కంపెనీ ద్వారా బాధిత కుటుంబాలకు రూ.30వేల చెక్కును అందజేసారు. అనంతరం కొండములగాంలో నిర్మించనున్న మినీ స్టేడియం సముదాయానికి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో గొర్లె విజయకుమార్, గొర్లె రాజగోపాలరావు, తమ్మిరెడ్డి, చుక్కలరావు సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : క్షత్రియ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్యశిబిరంలో 600మంది రోగులకు వివిధ వైద్య పరీక్షలతో ఉచిత మందులు కూడా వైద్య శిబిరం నిర్వాహకులు అందజేసారు. క్షత్రియ సమితి కార్యవర్గ సభ్యులు, కన్వీనర్ డాక్టర్ కె.విజయ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ హరివర్మ, కార్యవర్గ సభ్యుల సహకారంతో విజయవంతంగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కనుమూరి సుబ్బరాజు, సెక్రటరీ కలిదిండి సాయిరాం, కృష్ణంరాజు పాల్గొన్నారు

పది విద్యార్థులకు ప్రజ్ఞా వికాసం పరీక్ష



పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

గాజువాక, న్యూస్‌లీడర్ : స్థానిక గాజువాక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఫిబ్రవరి 4న ప్రజ్ఞా పరీక్ష నిర్వహిస్తున్నటు ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి ఎం.గణేష్ తెలిపారు ఈ సందర్భంగా అయన 10వ తరగతి ప్రజ్ఞా వికాసం పరీక్ష పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ పరీక్షలో మొదటి స్థానంలో నిలిచినవారికి రూ.3వేలు, రెండోస్థానంలో నిలిచిన వారికి రూ.2వేలు, మూడోస్థానంలో నిలిచిన వారికి వెయ్యిరూపాయలు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జోన్ కార్యదర్శి ఎల్లాజీ, కె.ప్రసన్న, భాస్కర్, అప్పలరాజు, రాంశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

4న ఆపస్ సాగర్ ర్యాలీ



విజయనగరం, న్యూస్‌లీడర్ : కంట్రిబ్యూటరీ పింఛన్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానమే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు నరసింహం అన్నారు. దాసన్నపేట ఉపాధ్యా భవనంలో జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ కంట్రిబ్యూటరీ పింఛన్ రద్దుచేయాలని కోరుతూ ఏపీసీపీఎస్ అధ్వర్యంలో ఫిబ్రవరి 4న తలపెట్టిన సాగర్‌ర్యాలీ మద్దతు ఇవ్వాలని, అపస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అయన కోరారు

స్వచ్ఛ సిక్కోలు సాధనకు సహకరించండి



శ్రీకాకుళం, న్యూస్‌లీడర్ : సామాజిక సేవా కార్యక్రమాలు ఇతోధికంగా చేపట్టి స్వచ్ఛ సిక్కోలు సాధనకు, హరిత శ్రీకాకుళం సాధనకు వాకర్స్ సంపూర్ణ సహకారం అందించాలని ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి పిలుపునిచ్చారు. స్థానిక ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో వాకర్స్ ఇంటర్‌నేషనల్ సమన్వయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ నవ్యాంధ్ర ప్రదేశ్‌లో శ్రీకాకుళం జిల్లాకు ఒక ప్రత్యేకత వుందని అన్నిరంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో వాకర్స్ ఇంటర్‌నేషనల్ గవర్నర్ ఇందుకూరి గున్నేశ్వరరావు, కౌన్సిల్ సభ్యులు ఇందిరా ప్రసాద్‌తో పాటు మాజీ వాకర్స్ సంస్థల గవర్నర్లు ఉమామహేశ్వరరావు, సత్యనారాయణ, వివిధ వాకర్స్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

భారీ అన్నసమారాధన



అన్నసమారాధనలో పాల్గొన్న భక్తులు

శ్రీకాకుళం, న్యూస్‌లీడర్ : స్థానిక కృష్ణా పార్కుదరి తురాయి చెట్టు వీధిలో విజయదుర్గా అమ్మవారి 11వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి పాలభిషేకాలు, ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీ అన్నసమారాధన జరిగింది. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా వార్డు ఇన్‌చార్జి కెల్ల కొండలరావు వృద్ధులకు వస్త్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, వీధి పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగి హత్యకేసులో ఇద్దరు నిందితుల అరెస్టు



సమావేశంలో ఏసీపీ నర్సింహమూర్తి, వెనుకాల నిందితులు వరప్రసాద్, జగదీష్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : నెల 24న ఏయూ క్వార్టర్స్‌లో రైల్వే విశ్రాంత ఉద్యోగి వెంకటరమణను హత్య చేసిన సంఘటనలో నిందితులు ఏయూలో సీనియర్ అసిస్టెంట్ జల్లూరి వరప్రసాద్, సీతమ్మధారకు చెందిన అంబటి జగదీష్‌లను పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. మూడో పట్టణ పోలీసుస్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశంలో ఏసీపీ అన్నెపు నర్సింహమూర్తి వివరాలు వెల్లడించారు. పది సంవత్సరాలుగా వెంకటరమణతో వరప్రసాద్‌కు పరిచయం ఉంది. ఇటీవల ఇల్లు కొనుగోలు విషయంలో రుణం కూడా ఇప్పించడంలో వరప్రసాద్ సహాయం చేశాడు. అంత సహాయం చేస్తున్నా కొన్ని విషయాల్లో తన మాటకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని అతను వెంకటరమణపై కక్ష పెట్టుకొన్నాడు. ఎలాగైనా కడతేర్చాలని 24న సాయంత్రం పాత ఐటీఐ కూడలి వద్ద నివాసముంటున్న వెంకటరమణను ఏయూ వైపు తీసుకొచ్చాడు. అందరూ కలిసి మద్యం తాగారు. అక్కడ ఘర్షణ జరిగింది. తరువాత తన క్వార్టర్స్‌కు తీసుకొచ్చి సోదరుడు జగదీష్‌తో కలిసి విచక్షణారహితంగా తల, ముఖంపై సుత్తితో దాడిచేయడంతో వెంకటరమణ తప్పించుకునేందుకు పరుగులు తీశాడు. అయినా వదలకుండా వెంటాడి కొట్టి చంపారు. అనంతరం ఇంటి ముందున్న కాలువలో పడేసి పరారయ్యారు. సి.ఐ. ఇమాన్యు యల్‌రాజు కేసు నమోదు చేసి ఇద్దర్ని అరెస్టుచేశారు. నిందితుడి వరప్రసాద్‌పై ఏయూలోనూ పలు ఆరోపణలు ఉన్నాయని.. వాటిని కూడా విచారిస్తున్నామని పోలీసులు తెలిపారు. ఈ సమావేశంలో సి.ఐ. కృష్ణారావు, సిబ్బంది పాల్గొన్నారు.

సాగర తీరంలో 3న హనుమాన్ చాలీసా పారాయణ



పోస్టర్ అవిష్కరిస్తున్న దృశ్యం

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : ప్రకృతి శాంతికై విశాఖ సాగరతీరాన ఫిబ్రవరి 3న శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం నిర్వహిస్తున్నట్లు దత్తపీఠాధిపతి ఆశ్రమం ప్రతినిధి తాడేపల్లి రమేష్ చెప్పారు. ద్వారకానగర్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆశ్రమ ప్రతినిధులు, కార్యసిద్ధి హనుమాన్ సేవా సంఘం ప్రతినిధులు మహాయజ్ఞం బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దత్తపీఠాధిపతి జగద్గురు శ్రీగణపతి సచ్చిదానంద స్వామీజీ మహాసంకల్పంతో రామకృష్ణబీచ్ లో ఫిబ్రవరి 3వ తేది సాయంత్రం నాలుగు గంటల నుంచి పారాయణ మహా యజ్ఞం ప్రారంభం అవుతుందన్నారు. ఈ మహా యజ్ఞంనకు లక్షలాది మంది భక్తులు హాజరవుతారని చెప్పారు. మహా యజ్ఞంలో భాగంగా పర్యావరణాన్ని శాంతింపచేయటానికి సకాలంలో వర్షాలు పడటానికి వాతావరణం సమతుల్యంగా వుండటానికి నగరంలో 50వేల మొక్కలను నాటుతున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 4న విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ప్రకృతిపులకించేలా స్వామిజీ స్వయంగా సంగీత నాద చికిత్స కచేరి చేయనున్నారని చెప్పారు. ధర్మానికి దూరం అవుతున్న మనల్ని మరల ధర్మంతో అనుసంధానం చేస్తూ అందరిని ధర్మమార్గంలో పయనింపచేసేందుకు హనుమాన్ చాలీసా పారాయణ మహోత్తరమైన మార్గమని భావించిన శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజి నిత్యం చాలీసా పారాయణం చేయిస్తున్నారని వివరించారు. స్వామిజీ దేశవిదేశాలలో హనుమాన్ చాలీసా పారాయణ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారన్నారు. 2015 సంవత్సరంలో తెనాలిలో 2లక్షల 50 వేల మందితో శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం నిర్వహించగా ఆ కార్యక్రమాన్ని గిన్నిస్‌బుక్ రికార్డు చేసిందన్నారు. మీడియా సమావేశంలో స్వామిజీ ఆశ్రమం ప్రతినిధులు దుర్గాప్రసాద్, కోఆర్డినేటర్ పరిమిగిరి, కార్యసిద్ధి హనుమాన్ సేవా సంఘం ప్రతినిధులు ఎం అప్పారావు, కె అప్పలనాయుడు, సిహెచ్ కృష్ణప్రసాద్, తిరుపతిరావు తదితర్లు పాల్గొన్నారు.

ఝాన్సీ రైల్వే స్టేషన్‌లో కొణతాల నిరసన



ఝాన్సీ రైల్వే స్టేషన్‌లో నిరసన తెలియజేస్తున్న కొణతాల

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: తమ వాట తమకు దక్కలేదని గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత ప్రజలు ఉద్యమించినప్పుడు, ఆ సమస్య పరిష్కారంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ శ్రీకృష్ణ కమిషన్ ఉత్తరాంధ్ర వెనుకబాటుతనాన్ని ప్రముఖంగా ప్రస్తావించిందని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు సంఘీభావం తెలిపిన ఇతర నాయకులతో ఏపీ ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీ బయలుదేరి అయన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఝాన్సీ రైల్వే స్టేషన్‌లో కాసేపు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌కు బుందేల్ ఖండ్ తరహాలో ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇవ్వాలని ఉత్తరాంధ్ర చర్చావేదిక సభ్యుల నినాదాలు చేశారు. ఉత్తరాంధ్ర ఏం కోరుకుంటుందో తెలియజేసే కరపత్రాలను రైలు ప్రయాణీకులకు పంచిపెట్టారు.

జగనన్న రాజ్యం రావాలి : ధర్మాన కృష్ణదాస్



పాదయాత్రలో మాట్లాడుతున్న కృష్ణదాస్

నరసన్నపేట, న్యూస్‌లీడర్ : ఈ రాష్ట్రం జగనన్న రాజ్యం వచ్చినపుడు రాష్ట్ర ప్రజలకు తన తండ్రి దివంగనేత వైయస్.రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన పథకాలు పూర్తి స్థాయిలో అందుతాయని రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ప్రతినిధి ధర్మాన క్రిష్ణదాస్ అన్నారు. వైస్.జగన్మోహన్‌రెడ్డి 1000 కి.మీ.పాదయాత్రను పూర్తి చేసుకున్న సందర్భంగా నరసన్నపేట పట్టణంలో పాదయాత్ర పలు వీధులలో చేపట్టేరు. ఈ సందర్భంగా ధర్మాన క్రిష్ణదాస్ మాట్లాడుతు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన పథకాలే ప్రజలకు ఎంతో గుర్తింపు నిచ్చాయని, అదే పథకాలు అలాగే 108 సేవల వాహనాలను తగ్గించి, ప్రజలకు అందుబాటులో లేకుండా ఉన్నాయని అయన అన్నారు. అలాగే ఆరోగ్య శ్రీ పథకం రాష్ట్రంలో భ్రష్టు పట్టించారని అన్నారు. జగనన్న పాదయాత్రతో ప్రజలు సమస్యలు తెలుస్తున్నాయని, జగనన్న రాజ్యం వస్తే ప్రజలు సమస్యలు నేరవేరుతాయని ఆయన అన్నారు. రైతుల రాజ్యం అన్న చంద్రబాబు రైతులకే నట్టేట ముంచాడనిఅయన అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వంలా లేదని, తెలుగుదేశం పార్టీకార్యకర్తల రాజ్యంలా ఉందని ఆయనఅన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి ప్రతినిదులు ఆరంగి మురళి, చింతు రామారావు, కోరాడ చంద్రభూషణగుప్తా, రాజాపు అప్పన్న, మొజ్జాడ శ్యామలరావు,కరిమి రాజేశ్వరరావు, పతివాడు గిరిశ్వరరావు,ధర్మాన జగన్ మోహన్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

రాళ్ళపాడులో ఉచిత వైద్యశిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు గిరి, శ్రీనివాసరావు

నరసన్నపేట, న్యూస్‌లీడర్ : స్థానిక ఎంఎల్ఆర్‌నాయుడు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం రాళ్ళపాడులో ఏర్పాటు చేసారు. ఎన్ఎస్ఎస్ పిఓ వై.రాంబాబు సిరి ఆస్పత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరానికి అపూర్వస్పందన లభించింది. ఈశిబిరంలో డెంటల్ స్పెషలిస్టు డా.గిరి, చెవి ముక్కు స్పెషలిస్టు డా.శ్రీనివసరావు పాల్గొని తనిఖీలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసారు ఈ కార్యక్రమంలో ఎంఎల్ఆర్ నాయుడు కళాశాల కరస్పాండంట్ ముద్దాడ. బాలభూపాలనాయుడు,స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి చిట్టి.సింహాచలం తదితరలు పాల్గున్నారు.

గొట్టిపల్లిలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం


నరసన్నపేట, న్యూస్‌లీడర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల దేశానికి చేస్తున్న సేవాతత్పరత అమోఘమని పద్మావతి డిగ్రీ కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ అన్నారు.గొట్టిపల్లి లో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ఓడిఎఫ్ సర్వే కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు, ప్రమాదాలు సమయంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ముందుండి అందిస్తున్న సేవలు అభినందనీయం అన్నారు.ఎన్ఎస్ఎస్ శిక్షణ విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ ముద్దాడ రవి,విద్యార్థులు పాల్గొన్నారు.



విశాఖ స్టీల్ కల్చరల్ అసోసియేషన్, ద్వారం మ్యూజిక్ అకాడమీ, స్టీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉక్కునగరం స్టీల్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన శ్రీ త్యాగరాజ ఆరాధన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న విశాఖ రసజ్ఞ వేదిక అధ్యక్షులు డాక్టర్ జి.రఘురామరావు. -న్యూస్‌లీడర్, గాజువాక.

పరీక్షలకు వీసీసీ శిక్షణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : నగరంలో పలు చోట్ల వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ (వీసీసీ) ఆధ్వర్యంలో 9,10,ఇంటర్ విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేస్తూ శిక్షణ ఇవ్వడం జరిగింది. కంచరపాలెం జోన్‌లో బొట్టా నరసింగరావు భవనంలో, గోపాలపట్నం బోయ్స్ హైస్కూల్, పెందుర్తి కాలేజి, దేశపాత్రునిపాలెం, స్టీల్ ప్లాంట్ దగ్గర, భారతి విజ్ఞాన స్కూల్, అరిలోవ, రాజీ మెమోరియల్ స్కూల్ లో, మద్దిలపాలెం జోన్ ప్రాంతం, గాజువాక జోన్ కి జోగవానిపాలెం, పంతులు గారి మేడడ దగ్గర జరిగింది. అన్ని ప్రాంతాల నుంచి దాదాపుగా 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీసీసీ పిల్లలకి విజ్ఞానం ,వినోదం తో పాటు చదువులో కూడా రాణించడానికి వారికి మార్గదర్శకం చూపిస్తున్నది, అందులో భాగమే ఈ శిక్షణ అన్నారు. ఈ శిక్షణ శ్రీ వరాహ నరసింహ దాస్ చౌదరి , హెచ్. పి. సి.ఎల్ ఉద్యోగి, కౌన్సిలర్, ఎ.నరసింగ , సైకాలజిస్ట్, కౌన్సిలర్, ఎన్. ధనలక్ష్మి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, ప్రియాంక ఇచ్చారు ఈ శిక్షణా కార్యక్రమాలను స్థానిక వీసీసీ ఆర్గనైజర్లు సుశీల, అరుణ, శాంతి, దేవుడమ్మ, రోహిణి, వెంకటేష్, చంద్ర శేకర్, రజని, విజయలక్ష్మి,అనంతలక్ష్మి రవి, తులసి, మంగవేణి, సంతో షం, మనీషా, నాగమణి, అప్పారావు , రమణ, కుమారి నిర్వహించారు.



విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఆదిత్యారాధన



ఆదిత్యారాధన చేస్తున్న వేదపండితులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో సూర్య ఆరాధన, కలశారాధన, షోడపచార పూజ, అరుణ పారాయణ, యాంత్ర పూర్వక సూర్య సమస్కారములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డబ్బ్యు.భాస్కరరావు, ధర్మకర్త సీహెచ్. దుర్గాప్రసాద్, సహాయ కార్య నిర్వాహాధికారులు, వేధపండితులు. అర్చకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ వాదులను అవమానించడం తగదు



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జె.వి.ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలోను, రాష్ట్రంలోను అధికారంలో వున్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు బహిరంగంగా అంబేద్కర్‌పైన, అయన భావజాలంపైన, రాజ్యాంగంపైన, మనువాదం భావజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేస్తు భావ అస్పృశ్యతకు పాల్పడుతున్నారని విమర్శించారు. భీమ్ కోరే గాం స్మృతి సిష్టా బాధితుల సంఘీభావ ఐక్య బహుజన ఉద్యమ స్ఫూర్తితో దళితులపై అంబేద్కర్ భావజాలంపైన కుల-మనువాద చేస్తున్న దాడులను ఐక్యంగా ప్రతిఘటిద్దామని దళిత గిరిజన ప్రజా సంఘాల ఐక్య వేదికపై ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈకార్యక్రమంలో ఆర్పీ.రాజు, వీర్రాజు, శేఖర్, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

సబ్‌ప్లాన్ నిధులకు సంకెళ్లు



సమావేశంలో మాట్లాడుతున్న చిట్టిబాబు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఏపీ ఆదివాసీలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోవడంలోను, బడ్జెట్ నిధులు పొందుకోవడంలోను వెనుకబడి వున్నారన్నారు. సబ్‌ప్లాన్ నిధులకు సంకెళ్ళు పడడంతో వీరి అభివృద్ధి తూతూ మంత్రమేనని డీటీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబాబు అన్నారు. స్థానిక దళిత బహుజన శ్రామిక యూనియన్ కార్యాలయంలో అయన మాట్లాడుతూ దేశంలో ఎన్నో ప్రభుత్వాలు మారినా, ఎన్నో పథకాలు వచ్చిన ఎస్సీ, ఎస్టీ జీవితాల్లో ఎలాంటి మార్పురాలేదన్నారు. ప్రస్తుతం నూతన బడ్జెట్ విధానంలో ప్రణాళిక, ప్రణాళికేతర బడ్జెట్‌లను కలిపివేడంతో సబ్‌ప్లాన్ ద్వారా చేపడుతున్న అభివృద్ధికి సంకెళ్ళు పడినట్లేనని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత బ్యాంక్ మేనేజర్ ఎస్. ప్రకాష్‌రావు, దళిత మహిళా విభాగం కన్వీనర్ వరలక్ష్మి, ఏపీ రెల్లి కుల సంక్షేమ సంఘం కన్వీనర్ బి.దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ మిత్రపక్షాలను గెలించాలి



గాజువాక, న్యూస్‌లీడర్ స్టీల్‌ప్లాంట్ గుర్తింపు ఎన్నికల్లో సీఐటీయూ మిత్రపక్షాలను గెలిపించాలని అఖిల భారత సీఐటీయూ నాయకులు రామారావు కోరారు. ఉక్కు ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీనగర్, టీఎస్ఆర్ అండ్ టీబీకె కళాశాలలో జరిగిన సమావేశంలో అయన పాల్గొన్న అయన మిత్రపక్షాలను కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర కార్యదర్శి జగ్గునాయుడు, స్టీల్ సీఐటీయూ నేతలు కె.సత్యనారాయణ, అయోధ్య ఓపీ.రావు, వెంకటేశ్వర్లు, ఎంవీ.రమణ, కృష్ణమూర్తి, దుర్గాప్రసాద్, వై.రామారావు, సోమేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, రవిచంద్ర, కేవీఎల్.రెడ్డి, రామ్‌కుమార్, బి. తౌడన్న తదితరులు పాల్గొన్నారు.

30న ఆటో జాతా



ఆరిలోవ, న్యూస్‌లీడర్ : అసంఘటితరంగ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలనే సుప్రీంకోర్టు తీర్పును అములు చేయాలని, కనీస వేతనం రూ. 18 వేలు చెల్లించా లని, ఆటో, ముఠా, తోపుదు బండ్లు, బిల్డింగ్ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని అధిక ధరలు నియంత్రించాలని, అంగన్‌వాడీ, మిడ్డే మీల్స్ స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్న తదితర డిమాండ్లతో సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్ తదితర 11కేంద్ర కార్మిక సంఘాల అధ్వర్యం లో ఈ నెల 30 అన్ని జిల్లా ప్రధాన కార్యాల యాల వద్ద సత్యాగ్రహాలు నిర్వహి స్తున్నట్లు సీఐటీయూ నగర అధ్యక్షుడు కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన 3వ వార్డు రవీంద్రనగర్ చివరి బస్‌స్టాప్ నుంచి ఆటో ప్రచార జాతా ప్రారంభించారు. ఈ జాతాలో సీఐటీయూ ఆరిలోవ అధ్యక్ష, కార్యదర్శులు ఐసీ.నాయుడు, నరేంద్రకుమార్, నాగరాజు, పి.శేఖర్, లక్ష్మీనారాయణ, రమణ, సూరిబాబు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వెయ్యొద్దు..

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన మధ్యప్రదేశ్ టీచర్లు!



మధ్యప్రదేశ్:

పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు రాజకీయ నాయకుల అవతారమెత్తారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయవద్దని ప్రతిజ్ఞ చేయించారు. అది కూడా గణతంత్ర దినోత్సవం నాడు. ఆలస్యంగా వెలుగుచూసిన ఈ ఘటన మధ్యప్రదేశ్‌లోని ఇటార్సీలో చోటుచేసుకుంది. ఇక్కడి విజయలక్ష్మి ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో 26న గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో చేయించిన ప్రతిజ్ఞ ఇప్పుడు వివాదాస్పదమైంది. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

విద్యార్థులను వరస క్రమంలో నిలబెట్టిన టీచర్లు.. వచ్చే లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయబోమని ప్రతిజ్ఞ చేయించారు. ఆన్‌లైన్ పరీక్ష విధానాన్ని బీజేపీ ప్రభుత్వం రద్దు చేసే వరకు బీజేపీకి సహకరించబోమని చెప్పించారు.

సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న ఈ వీడియో నిమిషం నిడివితో ఉంది. వరుసగా నిల్చున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు పలుమార్లు బీజేపీకి ఓటు వేయబోమని ప్రతిజ్ఞ చేయించడం వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ బీజేపీకి కానీ, ఆ పార్టీ వలంటీర్లు, కార్యకర్తలకు కానీ మద్దతు ఇచ్చేది లేదని విద్యార్థులతో చెప్పించారు.

ప్రస్తుతం మధ్యప్రదేశ్‌లో బీజేపీ అధికారంలో ఉంది. శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీకి ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కొంత వ్యతిరేకత వ్యక్తమైంది. అంతేకాదు.. పరీక్షలను ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహిస్తుండడంపై విద్యార్థుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ నేపథ్యంలో విద్యార్థులతో ఇలా ప్రతిజ్ఞ చేయించారు.

డ్రైవర్ రహిత రిక్షాలు

న్యూఢిల్లీ:

త్వరలో డ్రైవర్ రహిత రిక్షాలు ఢిల్లీ వీధుల్లో పరుగులు తీయనున్నాయి. ఇంద్రప్రస్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ) విద్యార్థులు విద్యుత్‌తో స్వతంత్రంగా నడిచే ఈ-రిక్షాలను రూపొందిస్తున్నారు. నగరాల్లోని మెట్రో వంటి ప్రజారవాణా వ్యవస్థకు అనుబంధంగా వీటిని నడుపనున్నట్టు చెప్తున్నారు. సెంటర్ సిబ్బందితోపాటు ఐఐఐటీ ప్రొఫెసర్లు, పీహెచ్‌డీ విద్యార్థులు ఇందులో భాగస్వాములుగా ఉన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, 3డీ మ్యాప్‌ల ద్వారా మార్గాన్ని నిర్దేశించుకునేలా వీటిని రూపొందిస్తున్నామని సెంటర్ హెడ్ మయాంక్ వత్స తెలిపారు. 2016లో ఈ ప్రాజెక్టును ప్రారంభించామని త్వరలోనే క్యాంపస్‌లో డ్రైవర్ రహిత ఈ-రిక్షాలను పరుగులు పెట్టిస్తామన్నారు.

మ్యాపింగ్‌కి హబ్‌గా విశాఖ

ఇన్వెస్ట్‌మెంట్ రోడ్ షోలో మంత్రి లోకేష్

అమెరికా:

అమెరికాలో మంత్రి నారా లోకేష్ ఇన్వెస్ట్మెంట్ రోడ్ షో నిర్వహించారు. ఈ క్రమంలోనే లాస్ యాంజిల్స్‌లో సైబర్ సెక్యూరిటీ, ఎనర్జీ సెక్యూరిటీ,పునరుత్పాదక ఉత్పతుల తయారీలో ఉన్న ఎలిక్సిస్ సంస్థ సిటిఓ డాక్టర్ లోగనాథన్‌తో భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద ఎత్తున టెక్నాలజీ వినియోగిస్తున్నామని, అదే సమయంలో సైబర్ ఎటాక్స్ జరిగే అవకాశం కూడా ఉందని అందుకే సైబర్ సెక్యూరిటీ కోసం సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ ఏర్పాటు చెయ్యబోతున్నామని లోకేష్ తెలిపారు. ఎలిక్సిస్ ఈ సెంటర్ ఏర్పాటులో భాగస్వామ్యం కావొచ్చని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనప్పుడు నగరాల్లో సర్వీసులు నిలిచిపోకుండా..పునరుత్పాదక శక్తిని ఉపయోగించి ఎలిక్సిస్ రూపొందించిన నూతన ఉత్పతులతో పైలెట్ ప్రాజెక్ట్ చెయ్యాలని మంత్రి నారా లోకేష్ కోరారు. ఇందుకు స్పందించిన లోగనాథన్ మాట్లాడుతూ టెక్నాలజీకి పేటెంట్ ఉంది త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌లో పైలెట్ ప్రాజెక్ట్ చేస్తామన్నారు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే విధంగా పునరుత్పాదక శక్తితో



అనేక ఉత్పత్తులు రూపొందించామని చెప్పారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్టాఫింగ్, కన్సల్టింగ్, బిజినెస్ ప్రాసెస్ సర్వీసెస్,సాఫ్ట్ వేర్ ప్రొడక్ట్స్ సర్వీసెస్‌లో ఉన్న ఐ స్పేస్ సిఈఓ రాజేష్ కొత్తపల్లితో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. కేవలం ఒకే చోట కాకుండా విశాఖపట్నం, అమరావతి, తిరుపతి, అనంతపురంలో ఐటి అభివృద్ధికి ఐటి హబ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఐటి రంగంలో పూర్తి స్థాయి ఎకో సిస్టమ్ రాష్ట్రానికి తీసుకురావడానికి కేవలం పెద్ద కంపెనీలు మాత్రమే కాకుండా చిన్న,మధ్య తరగతి కంపెనీల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని చెప్పారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని పాలసీలు, రాయితీలు ఇస్తున్నామని లోకేష్ స్పష్టం చేశారు. విశాఖపట్నం మ్యాపింగ్‌కి హబ్‌గా మార్చాలి అనుకుంటున్నామని, ఆంధ్రప్రదేశ్‌లో కంపెనీ ఏర్పాటుకు పూర్తి స్థాయి సహకారం అందిస్తామని తెలిపారు.

ఘనంగా జగన్ విత్ వాక్



గుంటూరు:

వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర1000 కి.మీ చేరుకున్న సందర్భంగా జగన్ విత్ వాక్ పేరుతో సోమవారం ఉదయం10గంటలకు రాజధాని జిల్లాలైన గుంటూరు, కృష్ణాలో వైసీపీ కార్యకర్తలు,అభిమానులు 2కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. కైకలూరులో సంతమార్కెట్ వద్ద వైఎస్ విగ్రహం నుంచి ఆటపాక సంఘీభావం తెలుపుతూ పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ సమన్వయకర్త దూలం నాగేశ్వరరావు బొడ్డు నోబుల్ ముంగర నరసింహారావు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గుంటూరు జిల్లాలో ఎమ్మెల్యే ఆర్కే ఆధ్వర్యంలో వాక్ విత్ జగన్ పేరుతో మంగళగిరి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ చేపట్టిన పాదయాత్రకు భారీసంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.

జనాల్లో 5శాతం సంతోషం పెరిగింది

నీరు-ప్రగతి, సాగుపై సీఎం చంద్రబాబు నాయుడు

విజయవాడ:

"ఈ ఏడాది తొలి అర్థసంవత్సరంలో 11.5శాతం వృద్ధి సాధించాం, 62శాతం ప్రజల్లో సంతృప్తికి చేరుకున్నాం. 15శాతం వృద్ధి, 80శాతం ప్రజా సంతృప్తి లక్ష్యంగా అందరూ పనిచేయాలి. సక్రమంగా పనిచేస్తే 15 శాతం వృద్ధి సాధించడం సులభమే" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సోమవారం ఉండవల్లిలోని తన నివాసం నుంచి నీరు-ప్రగతి, వ్యవసాయం పురోగతిపై సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గతనెలలో 5శాతం సంతృప్తి ప్రజల్లో పెరిగిందని, ఏప్రిల్ నాటికి మరో 5శాతం సంతృప్తి పెందేలా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు. పెన్షన్లపై సంతృప్తి గతనెలలో ఉన్నట్లే 79శాతం ఉండగా, ఈనెలలో రేషన్‌పై సంతృప్తి 69శాతం నుంచి 76శాతానికి పెరగడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. జన్మభూమిలో వచ్చిన వినతుల పరిష్కారంపై శ్రద్ధ చూపిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. జనవరి 31లోపు వినతులన్నీ పరిష్కారం అయ్యేలా కృషిచేయాలన్నారు. ఇటీవల జరిగిన దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో 'వ్యవసాయం-ఆహార భద్రత'పై ఫలప్రదమైన చర్చ జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పెట్టుబడులు లేని ప్రకృతి వ్యవసాయంలో ఆంధ్రప్రదేశ్ నమూనా ప్రపంచ దృష్టిని ఆకర్షించిందన్నారు. ప్రపంచంలో మేలైన విధానాలు, మెరుగైన పద్ధతులను అధ్యయనం చేసి వాటిని రాష్ట్రానికి తెస్తున్నామన్నారు. 'సకాలంలో సాగునీరు అందించాం, తొలకరికే సేద్యం పనులు ప్రారంభించాం,అందుకే పంట దిగుబడులు పెంచగలిగాం. ఈ ఏడాది వర్షాభావాన్ని అధిగమించి రాయలసీమ రైతాంగానికి సాగునీరు అందించడం సంతృప్తిగా ఉంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. సాగు ఉత్పత్తుల కొనుగోళ్లకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఈ ఏడాది వేరుశనగ దిగుబడులు గణనీయంగా పెరిగాయంటూ వేరుశనగ, మినుము, అపరాల రైతులకు మద్దతు ధర లభించేలా చూడాలన్నారు. పెరుగుతున్న పంట దిగుబడులను దృష్టిలో ఉంచుకుని జిల్లాలలో గోదాముల అందుబాటుపై కలెక్టర్లు శ్రద్ధ వహించాలన్నారు. ఎక్కడెక్కడ ఎంత విస్తీర్ణంలో గోదాముల సదుపాయం ఉందో, ఎంత పెంచవచ్చో నివేదిక రూపొందించాలన్నారు. ఆక్వాలో కాలుష్యం బెడదను పూర్తిగా నిర్మూలించాలని తెలిపారు.కాలుష్యం కారణంగా ఆక్వా ఉత్పత్తులకున్న ప్రాధాన్యం తగ్గే ప్రమాదం ఉందంటూ అజాగ్రత్తగా ఉంటే వృద్ధిరేటుపై గణనీయ ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. అజాగ్రత్తగా ఉన్న చోట వెనుకబడుతున్నామని, జాగ్రత్తగా ఉన్న చోట ముందంజలో ఉన్నామని సోదాహరణంగా వివరించారు.

ప్రపంచకప్ ఫైనల్లో ఆస్ట్రేలియా



క్రైస్ట్‌చర్చ్:

అండర్-19 ప్రపంచకప్ ఫైనల్లో చోటు దక్కించుకున్న తొలి జట్టేదో తెలిసిపోయింది. సోమవారం జరిగిన తొలి సెమీఫైనల్లో అఫ్గానిస్థాన్‌పై విజయం సాధించిన ఆస్ట్రేలియా ఫైనల్ బెర్తును ఖాయం చేసుకుంది.

టాస్ గెలిచిన అఫ్గాన్ మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. జొనథన్ మెర్లో విజృంభించడంతో అఫ్గాన్ బ్యాట్స్‌మెన్లు విలవిలలాడారు. ఇక్రం అలీ (80, 119 బంతుల్లో) తప్ప ఆ జట్టులో ఆటగాళ్లెవరూ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. ఏడుగురు ఆటగాళ్లు రెండంకెల స్కోర్లు కూడా నమోదు చేయలేకపోయారు. దీంతో ఆ జట్టు 48 ఓవర్లలో 181 పరుగులకే ఆలౌటైంది. 182 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఆసీస్ సునాయాసంగా విజయం సాధించింది. ఓపెనర్ ఎడ్వర్డ్స్ (72, 65 బంతుల్లో) రాణించడంతో లక్ష్యాన్ని సులువుగా ఛేధించింది. 37.3ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికే ఆసీస్ లక్ష్యాన్ని ఛేధించి ఫైనల్ బెర్తును ఖాయం చేసుకుంది.

మంగళవారం రెండో సెమీఫైనల్ భారత్-పాకిస్థాన్ మధ్య జరగనుంది. ఈ మ్యాచ్‌లో విజేతగా నిలిచిన జట్టుతో ఆసీస్ ఫిబ్రవరి 3న జరిగే ఫైనల్లో తలపడనుంది.

భారత్‌లో జీవన వ్యయం ఎంతో చౌక

ప్రపంచంలో దక్షిణాఫ్రికాకు మొదటి స్థానం

హూస్టన్:

ఈ ప్రపంచంలో చాలా చౌకగా జీవించేందుకు అనువైన దేశాల్లో భారత్ రెండో స్థానం దక్కించుకుంది. దక్షిణాఫ్రికా మొదటి స్థానంలో ఉంది. గోబ్యాంకింగ్‌రేట్స్ అనే సంస్థ ఇటీవలి కాలంలో 112 దేశాల్లో ఈ సర్వే నిర్వహించింది. స్థానికంగా కొనుగోలు శక్తిని ప్రతిబింబించే సూచీ, ఇంటి అద్దె సూచీ, గ్రోసరీల సూచీ, వినియోగ ధరల సూచీ అనే ఈ నాలుగు కొలమానాల ఆధారంగా ప్రపంచ దేశాలకు గోబ్యాంకింగ్ ర్యాంకులను కేటాయించింది.



ఇంటి అద్దె నేపాల్ తర్వాత చాలా తక్కువగా ఉన్నది భారత్‌లోనే.

వినియోగ ఉత్పత్తులు, గ్రోసరీలు కొన్ని మన దగ్గరే చాలా తక్కువ ధరలకు లభ్యమవుతున్నాయి. కోల్‌కతా నగరంలో ఓ వ్యక్తి నెలసరి వ్యయం 285 డాలర్లు.

50 చౌక దేశాల్లో అధిక జనాభా ఉన్నది కూడా మనదగ్గరే (125 కోట్లు). టెక్స్‌టైల్స్, కెమికల్స్, ఫుడ్ ప్రాసెసింగ్ ఇక్కడి ప్రధాన పరిశ్రమలు.

భారత్‌లో స్థానిక కొనుగోలు శక్తి 20.9 శాతం తక్కువ. అద్దె 95.2 శాతం చౌక. గ్రోసరీలు 74.4 శాతం చౌక. స్థానిక సరుకులు, సేవలు కూడా 74.9 శాతం తక్కువే. స్థానిక కొనుగోలుశక్తిని, ఇంటి అద్దెలను, ఆహారోత్పత్తుల ధరలను న్యూయార్క్ సిటీతో పోల్చారు.

కొలంబియా (13), పాకిస్థాన్ (14), నేపాల్ (28), బంగ్లాదేశ్ (40) కంటే కూడా భారత్ నివాసానికి ఎంతో చౌక.

జీవించడానికి, విశ్రాంత జీవనానికి దక్షిణాఫ్రికా ప్రపంచంలోనే అత్యంత చౌకైన దేశంగా ఈ సర్వే పేర్కొంది. ఖరీదైన ప్లాటినం, బంగారం, క్రోమియం లోహాలను భారీగా ఉత్పత్తి చేస్తుండడంతో ఈ దేశ ప్రజల కొనుగోలు శక్తి న్యూయార్క్ వాసుల కంటే ఎక్కువే ఉంది.

ఇక జీవించేందుకు అత్యంత ఖరీదైన దేశంగా బెర్ముడా ముందుంది. దీని స్థానం 112 దేశాల్లో చిట్ట చివరిది. బహామాస్ 111, హాంగ్‌కాంగ్ 110, స్విట్జర్లాండ్ 109, ఘనా 108 చొప్పున చివరి స్థానాల్లో ఉన్నాయి.

న్యూయార్క్‌లో ఘనంగా గ్రామీ వేడుక

ఆల్బమ్ ఆఫ్ ది ఇయర్ - 24కే మేజిక్..
2018 గ్రామీ అవార్డుల జాబితా



న్యూయార్క్:

హాలీవుడ్ అవార్డుల సీజన్‌లో భాగంగా ఈ ఏడాది గ్రామీ అవార్డుల వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఇంగ్లిష్ సంగీత కళాకారులకి పట్టం గట్టే గ్రామీ అవార్డుల వేడుక న్యూయార్క్‌లోని మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో జరిగింది. జేమ్స్ కార్డెన్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ వేడుకలో పాప్ సింగర్లు తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. గతేడాది విడుదలైన ఉత్తమ పాటలు, గాయనీగాయకులకు అవార్డులు ఇచ్చారు. ఆ అవార్డులు అందుకున్న వారి వివరాలివిగో!

రికార్డ్ ఆఫ్ ది ఇయర్ - 24కే మేజిక్ (బ్రూనో మార్స్)
ఆల్బమ్ ఆఫ్ ది ఇయర్ - 24కే మేజిక్ (బ్రూనో మార్స్)
సాంగ్ ఆఫ్ ది ఇయర్ - దట్స్ వాట్ ఐ లైక్ (బ్రూనో మార్స్)
ఉత్తమ న్యూ ఆర్టిస్ట్ - అలీసియా కారా
ఉత్తమ పాప్ సోలో పెర్ఫార్మెన్స్ - షేప్ ఆఫ్ యూ (ఎడ్ షీరన్)
ఉత్తమ పాప్ వోకల్ ఆల్బమ్ - డివైడ్ (ఎడ్ షీరన్)

ఇండియా అంటే ఇష్టం : మలాలా



భారత్ పర్యటనకు రావాలని ఉందని నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, పాకిస్థాన్ యువతి మలాలా యూసుఫ్ జాయ్ ఆకాంక్ష వ్యక్తం చేసింది. డబ్ల్యూఈఎఫ్‌లో పాల్గొన్న సందర్భంగా దావోస్ లో ఆమె మాట్లాడుతూ, భారత్ అంటే తనకు చాలా ఇష్టమని తెలిపింది. భారతీయ సినిమాలు, టీవీ కార్యక్రమాలు చూసి హిందీ నేర్చుకున్నానని చెప్పింది. తనకు మద్దతిస్తూ ఉత్తరం రాసిన ఓ భారతీయ బాలిక భవిష్యత్తులో తాను ఇండియాకు ప్రధాన మంత్రినవుతానని పేర్కొందని గుర్తు చేసుకుంది. నేటి బాలికల ఉన్నత ఆశయాలకు నిదర్శనంగా నిలిచిన ఆ ఉత్తరం తన హృదయాన్ని తాకిందని తెలిపింది. భవిష్యత్తులో తాను పాకిస్థాన్ ప్రధానినై, తమ రెండు దేశాల మధ్య శాంతి నెలకొల్పేందుకు కృషి చేస్తానని మలాలా ఆశాభావం వ్యక్తం చేసింది. తన పోరాటం భారత్ లోని బాలికల కోసం కూడా కొనసాగుతుందని ఆమె స్పష్టం చేసింది. భావితరాలకు బాలికలే భవిష్యత్తు అన్న సంగతి మరువవద్దని ఆమె సూచించింది.

పెళ్లిపీటలపై నుంచి పారిపోయిన వధూవరులు

కల్యాణ మంటపంలో ఖాళీగా ఉన్న కుర్చీలు
మంటపంలో ఒంటరిగా పురోహితుడు



కర్ణాటక :

పెళ్లి మంటపంలో వధూవరులు కనిపించకుండా వెళ్లిపోయిన ఘటన ఆదివారం కోలారు జిల్లా, మాలూరులోని పద్మావతి కళ్యాణ మంటపంలో చోటు చేసుకుంది. వివరాలు... తాలూకాలోని చన్నకల్లు గ్రామానికి చెందిన గురేష్, బంగారుపేట తాలూకా నేర్నహళ్లి గ్రామానికి చెందిన ఎస్. సౌమ్యలకు వివాహం జరగాల్సి ఉంది. శనివారం రిసెప్షన్, ఆదివారం వివాహం నిశ్చయించారు. పెళ్లికి వంటలతో పాటు అన్ని ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. బంధువులు, వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు. పురోహితుడు కూడా సిద్ధంగా ఉన్నారు. అయితే శనివారం రాత్రి నిశ్చితార్థ సమయానికి వధువు సౌమ్య కళ్యాణ మండపానికి రాలేదు. రాత్రి 10 గంటలు గడిచినా కల్యాణ మంటపానికి పెళ్లి కూతురు వారి తరుపు వారు రాకపోవడంతో ఆగ్రహించిన వరుడి తాలూకా వారు ఇదే ముహూర్తానికి వధువు సౌమ్య చిన్నాన్న కూతురు వెంకటరత్నమ్మతో గురేష్ వివాహం చేయడానికి నిశ్చయించారు. ఈమేరకు నిశ్చితార్థం ఇతర శాస్త్రాలను ముగించారు. అంతా సుఖాంతం అనుకుంటున్న సమయంలో ఆదివారం పెళ్లి జరగాల్సి ఉండగా ఉదయం వరుడు పెళ్లి మంటపంలో నుంచి కనిపించకుండా పోయాడు.షేవింగ్ చేసుకుని వస్తానని బయటకు వెళ్లినవాడు తిరిగి రాలేదు. తన మొబైల్ ఫోన్‌ను స్విచాఫ్ చేసుకున్నాడు. దీంతో కల్యాణ మండపంలో తిరిగి గందరగోళం నెలకొంది. ఎంతకీ వరుడు తిరిగి రాకపోవడంతో పెళ్లికి వచ్చిన వారు తిరుగుముఖం పట్టారు. పెళ్లికి చేసిన పిండి వంటలు అలాగే ఉండి పోయాయి.

మనిషిని మేకగా మార్చాడని దాడి..!



నైజీరియా:

మనిషిని మేకగా మార్చవచ్చని నమ్మే ప్రజలు ఇంకా ఈ భూమండలంపై ఉన్నారు. మనిషిని మేకగా మార్చాడని ఆరోపిస్తూ ఓ వ్యక్తిని పలువురు మూర్ఖులు చితకబాదారు. సదరు అభాగ్యుడికి ఈ భూమిపై ఇంకా నూకలు మిగలడంతో కొంత మంది రక్షించి పోలీస్ స్టేషన్‌కు చేర్చారు. ఈ ఘటన దక్షిణ నైజీరియాలోని హార్‌కోర్ట్‌కు 20 కిలోమీటర్ల దూరంలోని రుక్‌పోకులో జరిగింది. గ్రామంలోని మంత్రగాడిగా పేరున్న 36ఏళ్ల ఒక ఆసామి బయటకు వెళ్లేటప్పుడు తన మేకకు బిస్కెట్లు పెట్టడం అలవాటు. ఇదే అతని ప్రాణం మీదకు తెచ్చింది. ఇటీవల ఓ దుర్ముహూర్తాన అతను బయటకు వెళ్లాడు. బిస్కెట్లు పెట్టకుండా బయటకు వెళ్లిన యజమానిని ఆ మేక అనుసరించడం మొదలుపెట్టింది. దాని కళ్లుగప్పి వెళ్లేందుకు అతను పరుగునందుకున్నాడు. కానీ ఆ మేక అతన్ని వెంటాడింది. ఇదంతా చూస్తున్న స్థానికులు ఎవరో మనిషిని ఆ మంత్రగాడు మేకగా మార్చాడని.. అందుకే ఆ మేక అతని వెంటపడుతోందని భావించారు. ఇంక అంతే స్థానికులంతా గుంపుగా పోగై అతనిమీద దాడికి దిగారు. తన మంత్రాలపై జనానికి ఉన్న నమ్మకాన్ని చూసి సదరు వ్యక్తి గుండెపగిలినంత పనైంది. ఏం జరిగిందో తెలుసుకునే లోపే ఆ దెబ్బలకు స్పృహ తప్పాడు. ఆ గుంపులోని ఇద్దరు పెద్దమనుషులు స్థానికులకు సర్దిచెప్పి బాధితుడిని, మేకను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ స్పృహలోకి వచ్చిన బాధితుడు తాను మనిషిని మేకగా మార్చడం ఏమిటని..? వాపోయాడు. పాపం ఆ పిచ్చి మేక మాత్రం తన యజమాని బిస్కెట్లు పెడతాడని ఇంకా ఆశగా చూస్తోంది.

మిత్ర ధర్మమా..? విభేదమా..?

టీడీపీకి కీలకం పార్లమెంట్ సమావేశాలు

అమరావతి:

సోమవారం మొదలవుతున్న పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు టీడీపీకి కీలకంగా మారాయి. బీజేపీపై తెలుగుదేశం పార్టీ స్టాండ్ ఏమిటో ఈ సమావేశాలు తేల్చనున్నాయి. అధికారం చేపట్టిన ఈ మూడున్నరేళ్లల్లో కేంద్ర ప్రభుత్వం ఏ దశలోనూ ఏపీలోని టీడీపీని లెక్క చేయలేదు. ఎన్డీఏ మిత్రపక్షమే అయినా చంద్రబాబు నాయుడును ప్రధానమంత్రి నరేంద్రమోడి ఏ విషయంలోనూ అంతగా పరిగణలోకి తీసుకున్న దాఖలాలు లేవు. టీడీపీ ఎంపీలందరూ మూకుమ్మడిగా ప్రధానిని బతిమిలాడితేనే చంద్రబాబుకు ఏడాదిన్నర తరువాత అపాయిట్మెంట్ ఇచ్చారు. పోలవరం నిర్మాణం, రాజధాని, విశాఖపట్నం కేంద్రంగా ప్రత్యేక రైల్వేజోన్ ఏర్పాటు, రెవిన్యూలోటు భర్తీ ఇలా..ఏ అంశం తీసుకున్నా రాష్ట్రానికి కేంద్రం స్పష్టమైన హామీ ఇవ్వలేదు. ఇంతకాలం కేంద్రాన్ని చంద్రబాబు పల్లెత్తు మాటనలేదు. టీడీపీ నుంచి ఇపుడిప్పుడే ధిక్కారస్వరం వినిపిస్తున్నది. మూడున్నరేళ్ళ పాలనపై ప్రజల్లో పెరిగిపోతున్న వ్యతిరేకతను కేంద్రంపై మళ్ళించేందుకు చంద్రబాబు యత్నిస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. మిత్రపక్షం భారతీయ జనతాపార్టీ కూడా చంద్రబాబుకు ఎదురుదాడి మొదలుపెట్టింది. మొత్తానికి టీడీపీ, బీజేపీ మధ్య క్షీణించిన సంబంధాలు తేటతెల్లమవుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో సోమవారం నుంచి పార్లమెంటు



బడ్జెట్ సమావేశాలు మొదలవుతున్నాయి. విభజన హామీల అమలు, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై టీడీపీపై ఒత్తిడి పెంచుతున్నది. కేంద్ర మంత్రి అనంతనాగ్ ఆధ్వర్యంలో ఎన్డీఏ మిత్రపక్షాల సమావేం జరిగింది. సమావేశంలో కేంద్రంమంత్రితో పార్లమెంటరీ పార్టీ నేత తోట నరసింహం విభజన హామీల గురించి ప్రస్తావించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ విభజన హామీల అమలుపై కేంద్రంపై ఒత్తిడి పెంచుతామని చెప్పారు. మూడున్నరేళ్ళు గడిచినా కేంద్రం హామీలు అమలు కాకపోవటం అన్యాయమన్నారు. జనాల కోసమైనా కేంద్రప్రభుత్వాన్ని నిలదీయక తప్పదని టీడీపీ సంకేతాలు తెలియజేస్తోంది. అందులో భాగంగానే పోయిన శీతాకాల సమావేశంలో 'తలాక్' బిల్లును వ్యతిరేకించింది.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
మంగళవారం 30-1-2018

అలాంటి కథలుంటే చెప్పండి



సక్సెస్ ఫుల్ కమర్షియల్ కథని చేయడం కంటే ఒక ప్రయోగాత్మకమైన కథను చేసి రిజల్ట్ తో సంబంధం లేకుండా మంచి గుర్తింపు తెచ్చుకోవడం బెటర్ అనే విషయం అందరి హీరోలకు తెలియదు. కొంత మందికి అలాంటి ఆలోచన వచ్చినా కూడా ఎందుకో నచ్చదు. కానీ అందరికంటే డిఫెరెంట్‌గా టాలీవుడ్‌లో మాణిక్యం లాంటి హీరో అనేలా సినిమాలను చేస్తున్నాడు రానా. అంతే కాకుండా తన మార్కెట్‌ను కూడా పెంచుకుంటున్నాడు. బాలీవుడ్‌లో కూడా రానా స్పెషల్ క్యారెక్టర్స్‌తో రానిస్తున్న సంగతి తెలిసిందే. అయితే కమర్షియల్ కథలకంటే రానా ప్రయోగాత్మ కమైన కథలనే ఎక్కువగా చేస్తాను అని సోషల్ మీడియా ద్వారా అందరికి అర్థమయ్యేలా చెప్పాడు. ముఖ్యంగా దేశభక్తి సినిమాలంటే తనకు చాలా ఇష్టమని అలాంటి కథలంటే తనకు చెప్పవచ్చని తెలియజేశాడు. లీడర్, ఘాజీ, నేనే రాజు నేనే మంత్రి సినిమాలు దేశభక్తి సంస్కరణల వంటి విషయాలకు అర్థం చెప్పాయి. ఆ మూవీస్ నా హృదయానికి బాగా దగ్గరయ్యాయి. అలాంటి సినిమాలను మరిన్ని చేయాలని అనుకుంటున్నా. దేశభక్తి కి సంబందించి మంచి సినిమాలు సిల్వర్ స్క్రీన్ పై చూడాలని అనుకుంటున్నారా?? అయితే ఆ తరహా కథలు మీ దగ్గర ఉంటే నాకు చెప్పండని రానా వివరణ ఇవ్వడం నిజంగా చాలా మంచి ఆలోచన అని నెటిజన్స్ ప్రశంసలను అందిస్తున్నారు. ఇక ప్రస్తుతం రానా తనకు నచ్చిన అలాంటి కథలోనే నటిస్తున్నాడు. 1945 అనే సినిమాను చేస్తున్నాడు. తెలుగు తమిళ్ లో తెరకెక్కుతోన్న ఆ సినిమా త్వరలోనే రిలీజ్ కానుంది.

మరీ స్లిమ్‌గా రకుల్



తెలుగులో అగ్ర హీరోలందరి సరసన సినిమాలు చేసి టాప్ చైర్ ని ఎంజాయ్ చేసిన రకుల్ ఈ మధ్య బాగా స్లో అయిపోయింది. జయ జానకి నాయకి సినిమా తర్వాత ఇక దేంట్లోనూ కనిపించలేదు. ఆ సినిమా ఆశించిన ఫలితం ఇవ్వకపోవడం - తన పాత్ర సెకండ్ హాఫ్ మొత్తం డీ గ్లామర్ తరహాలో కనిపించడం మైనస్ గా మారింది. దానికి తోడు టాలీవుడ్ లో కొత్త హీరొయిన్లు - మలయాళం బ్యూటీల ఎంట్రీ మహ జోరుగా ఉంది. ఈ నేపథ్యంలో ఇక్కడ కొంచెం రిస్క్ అని భావించింది కాబోలు బాలీవుడ్ వైపు తన మొదటి అడుగులు వేసేసింది రకుల్. తన మొదటి సినిమా అయారి ఫిబ్రవరి 9న విడుదల కానుంది. సిద్దార్థ్ మల్హోత్రాకు జోడిగా రకుల్ ప్రీత్ సింగ్ ప్రాధాన్యం ఉన్న పాత్రే పోషించినట్టు ట్రైలర్ ను బట్టి అర్థమయ్యింది. అంతా బాగానే ఉంది కాని ఇప్పుడు ఉన్నట్టుంది ఇంకా బరువు తగ్గి నాజూకుగా మారాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో అభిమానులకు అర్థం కావడం లేదు. ఇప్పుడు డిమాండ్ ఉన్న హీరొయిన్లను ఎవరిని తీసుకున్నా మరీ కరెంట్ తీగంత సన్నగా ఉన్న వాళ్ళు ఎవరు లేరు. సో పోటీ కోసమైతే కాదు. ఇంకే సినిమా కోసమైనా పాత్ర డిమాండ్ మేరకు బరువు తగ్గుతోందా అనేది మాత్రం బయటికి చెప్పలేదు. ఇలా నాజూగ్గా మారడానికి రకుల్ ప్రీత్ సింగ్ ప్రత్యేకంగా జిమ్ లో కోచింగ్ కూడా తీసుకుందట. బాడీ సంగతి ఏమో కాని అవసరానికి మించి ఒళ్ళు తగ్గడం మొహం మీద కూడా ప్రభావం చూపించి కొంత పీలగా మారింది. ఇలా మాత్రం వద్దు మమూలుగా బూరెల్లాంటి బుగ్గల తో చక్కని బాడీ షేపింగ్ ఉన్న పాత రకుల్ లా ఉంటే చాలని ఫాన్స్ కోరుతున్నారు.

పరిణీతికి ప్రశంసలు



ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో సెలబ్రిటీలపై కామెంట్లు ట్రోలింగ్ ఎక్కువైంది. అందు లోనూ మహిళా సెలబ్రిటీలు హీరోయిన్లు డ్రెస్ ల పై - ఫొటోల పై కొంద రు నెటిజన్లు తీవ్రస్థా యిలో విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే కొన్ని సందర్భాల్లో నెటిజన్లు .....ట్రోలింగ్‌కు బదులు ప్రశంసలు కురిపించి బాలీవుడ్ హీరోయిన్లకు షాక్ ఇస్తున్నారు. కొద్ద రోజుల క్రితం కరీనాకపూర్ కూడా తన పోస్ట్ ప్రెగ్నెంట్ స్ట్రెచ్ మార్క్స్ ఉన్న ఫొటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయగానే నెటిజన్లు దుమ్మెత్తిపోశారు. తాజాగా పరిణీతీ చోప్రా అదే తరహా పిక్ పెడితే....ప్రశంసలలో ముంచెత్తారు. ఎంతగా అంటే.....ఆ పిక్ వైరల్ అయ్యేంత! సోషల్ మీడియాలో సినీ హీరోయిన్లకు విపరీతమైన ఫాలోయింగ్ ఉంటుంది. వాళ్లు ఏ పిక్ పెట్టినా దానిపై పాజిటివ్ లేదా నెగెటివ్ కామెంట్లు కూడా ఓ రేంజ్ లో ఉంటాయి. తాజాగా బాలీవుడ్ బ్యూటీ పరిణీతి చోప్రా నడుం మీద స్ట్రెచ్ మార్క్స్ కనిపిస్తున్న ఓ ఫొటోను ఇన్ స్టాగ్రాంలో పోస్ట్ చేసింది. అంతే ఆమె అభిమానులకు ఆ పిక్ తెగ నచ్చేసింది. సాధారణంగా హీరోయిన్లు తమ స్ట్రెచ్ మార్క్స్ వంటి వాటిని కవర్ చేసేందుకు ట్రై చేస్తారు. కానీ పరి..బోల్డ్ గా ఆ పెట్టడంపై నెటిజన్ తో ప్రశంసలు కురిపిస్తున్నారు. ఏకంగా ఆ ఫొటోకు 4 లక్షలకు పైగా లైక్స్ వచ్చాయంటే ఆ పిక్ వారికెంత నచ్చిందో అర్థమవుతోంది. వాస్తవానికి గతంలో పరిణీతి బొద్దుగా ఉండేది. ఫిట్ నెస్ మెయింటెన్ చేసిన పరి స్లిమ్ కావడంతో నడుం మీద స్ట్రెచ్ మార్క్స్ పడ్డాయి. అయితే అవి కనిపిస్తున్నప్పటికీ పట్టించుకోకుండా ఆ పిక్ పెట్టే సరికి పరిణీతిని పొగడ్తలతో ముంచెత్తారు నెటిజన్లు. బహుశా కరీనా తల్లి అయ్యాక స్ట్రెచ్ మార్క్స్ పిక్ పెట్టడంతో నెటిజన్లు ట్రోల్ చేశారు కాబోలు.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 8099492993

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖ రూరల్

జగన్‌కు మద్దతుగా పాదయాత్ర

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: వైసిపి అధ్యక్షులు వైయస్. జగన్ ప్రజాసంకల్పయాత్ర 1000 కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త పెట్ల ఉమాశంకరగణేష్ ఆధ్వర్యంలో వాక్ విథ్ జగనన్న కార్యక్రమం కింద నర్సీపట్నంలో పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, కౌన్సిలర్లు తమరాన అప్పలనాయుడు, బోడపాటి సుబ్బలక్ష్మి, గొలుసు నర్సింహమూర్తి, నాయకులు బేతిరెడ్డి విజయకుమార్, చోటి తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం | మంగళవారం 30-1-2018

డైట్‌లో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటి)పై

మూడు రోజుల వర్క్‌షాప్ ప్రారంభం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఉమామహేశ్వరరావు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: న్యూస్‌లీడర్:
పట్టణంలోని డైట్ ఇంజనీరింగు కళాశాలలో సోమవారం ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటి)పై మూడు రోజుల వర్క్‌షాప్‌లో మొదటి రోజు ఏపీఎస్ఐడీసీ ట్రైనర్ కమ్ రిసోర్సుపర్సన్ ఉమామహేశ్వరరావు చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్‌వోడీఈసీఈ బి.ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో వస్తువుల పనితీరు వ్యక్తిగతగా పరిశీలించడం జరిగేదని, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వలన ప్రస్తుత రోజుల్లో వస్తువుల పనితీరు కంప్యూటర్లు, వివిధ ఎలక్ట్రానిక్ పరికరాలు ద్వారా తనకు తానుగా పనిచేసే విధానం అవలంభించడం జరుగుతుందని, ఉదాహరణకు వాషింగ్ మెషిన్స్, వాటర్ ప్యూరిఫైర్స్, జెట్ ఇంజన్స్, రిఫ్రిజిరేటర్స్, వివిధ ఎలక్ట్రానిక్స్ పరికరాల పనితీరును ఇంటర్నెట్ ద్వారా నియంత్రించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ ప్రభాకరరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీఎస్ ఈశ్వరరావు, పాలిటెక్నిక్ కో-ఆర్డినేటర్ సీహెచ్ రోహిత్‌కుమార్, వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

30న పరదేశిమాంబ పండగ



తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: మండలంలోని మార్టూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీపరదేశిమాంబ పండగ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించడానికి ఏర్పాటు చేసినట్లు కమిటీ వారు తెలిపారు. ఈ సందర్భం అమ్మవారి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించబడునని తెలిపారు. రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మహోత్సవాన్ని పురస్కరించుకొని కబడ్డీ పోటీలు, భారీ కాగడాల ఊరేగింపు, కుండల పోటీలు, ముగ్గుల పోటీలు, తీన్‌మార్, కూచిపూడి నృత్యం వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని మాజీ ఎంపీటీసీ పోల్నాటి అప్పారావు, సర్పంచ్ కరణం కృష్ణ తెలిపారు.

పూర్వ విద్యార్థుల కలయిక



బొజ్జన్న కొండవద్ద కలిసిన పూర్వపు విద్యార్థులు

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: మండలంలోని తుమ్మపాల పంచాయతీ పరిధిలో గల బొజ్జన్న కొండ వద్ద ఆదివారం తుమ్మపాల జెడ్పీటీసీ స్కూలు 1999 -2000 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు కలిశారు. ఈ సందర్భంగా వారందరూ ఆటపాటలలో మునిగి అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఇకపై ప్రతీ ఏటా కలిసి సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని తీర్మానించుకున్నారు. కార్యక్రమంలో బుద్ద లవోరి, దొరబాబు, అప్పారావు, సుధాకర్, జానకీరామ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

31న ధర్మసాగరంలో ఇంటర్‌స్టేట్ యూత్ ప్రోగ్రాం

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: విశాఖజిల్లా నర్సీపట్నం మండలం ధర్మసాగరం గ్రామంలో ఈ నెల 31న ఇంటర్‌స్టేట్ యూత్ ఎక్ఛేంజ్ ప్రోగ్రాం ఏక్ భారత్‌శ్రేష్టభారత్ కార్యక్రమంలో భాగంగా పంజాబ్ రాష్ట్రం నుండి 50 మంది యువత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి 50 మంది యువత వచ్చి వంద మంది మొదట గ్రామ సందర్శన చేసి యువజన సంఘాలు, స్వయం సహాయ సంఘాలు(ఎస్‌హెచ్‌జి) గ్రూపుతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, నర్సీపట్నం ఎంపిపి సుకల రమణమ్మ, నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్, రాజేష్, తహసీల్దార్ వివి.రమణ, నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ జి.చందన, ఎంపిడిఒ జయమాధవి, ధర్మసాగరం సర్పంచ్ నల్లబెల్లి సత్యవతి పాల్గంటారని క్రాంతి సాంస్కృతిక, గ్రామీణ అభివృద్ధి సంఘం సెక్రటరీ ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తెలిపారు.

నవరత్నాలతో ప్రజల జీవితాల్లో వెలుగు

వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కరణం ధర్మశ్రీ

రావికమతం, న్యూస్‌లీడర్:
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్.జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రవేశపెట్టే నవరత్నాల పథకం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాయని మాజీ ఎమ్మెల్యే, వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కరణం ధర్మశ్రీ తెలిపారు. సోమవారం ఆయన జగన్మోహనరెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర 1000 కిలో మీటర్ల పూర్తయినా సందర్భంగా ఆయనకు మద్దతుగా మండల కేంద్రం రావికమతం నుండి మేడివాడ వరకు వందలాది మంది కార్యకర్తలు పాదయాత్ర చేశారు. తదనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలతో గద్దెనెక్కిన చంద్రబాబు నాయుడు హామీలను తుంగలో తొక్కారన్నారు. రైతు రుణ మాఫీ, డ్వాక్రా రుణమాఫీ, ఇంటికో ఉద్యోగం నిరుద్యోగ భృతి వంటి హామీలు నెరవేర్చడంలో చంద్రబాబునాయుడు విఫలమయ్యారన్నారు. గ్రామంలో జన్మభూమి కమిటీలు అరచకాలు సృష్టిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలు టీడీపీ కార్యకర్తలకి కట్టబెడుతున్నారన్నారు. వైసిపికి చెందిన కార్యకర్తలను భయభ్రాంతులు గురి చేస్తూ వారికి వచ్చే ఇళ్ల నిర్మాణం, పింఛన్లు, మరుగుదొడ్ల పథకాలను కోత విధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ హయాంలో పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు, పింఛన్లు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు అందజేశారన్నారు. ప్రభుత్వం చేస్తున్న అరాచకపాలనపై అసెంబ్లీ లో నిలదీసిన స్పందించకపోవడం దారుణమన్నారు. ప్రజాసంకల్పయాత్ర చేపట్టిన జగన్మోహనరెడ్డి వెయ్యి కిలో మీటర్లు నడక సాగించారన్నారు. ఆయనకు వైసిపి కాంగ్రెస్ శ్రేణులు తమ సంపూర్ణ మద్దతు తెలిపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నలుమూలల నుండి వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కరణం ధర్మశ్రీ



పాదయాత్ర చేస్తున్న దృశ్యం

రోలుగుంటలో.. వైసిపి అధినేత జగన్ పాదయాత్ర వెయ్యి కిలో మీటర్లు అయిన సందర్భంగా రోలుగుంట వైసిపి మండల అధ్యక్షులు మద్దు అప్పలనాయుడు ఆధ్వర్యంలో మండలంలో వైసిపి నాయకు లందరూ మూడు కిలో మీటర్ల మేర పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో కొమరవోలు సర్పంచ్ గొర్లె చల్లమ్మనాయుడు, జానకిరాంపురం మాజీ సర్పంచ్ తమరాన వెంకటరమణ, కొప్పూరు నాయకులు రాజారావు, కొండపాలెం సర్పంచ్ సన్యాసిదేముళ్లు, సక్కా రమణ, రోలుగుంట నాయకులు పోతల లక్ష్మిశ్రీనివాసరావు, వెంకట్రావు పాల్గొన్నారు.

ఉత్తమ పాత్రికేయునిగా కృష్ణకు అవార్డు

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్:
ఉత్తమ వ్యవసాయ పాత్రికేయుని అవార్డును అనకాపల్లి సీనియర్ పాత్రికేయుడు దాడి కృష్ణ(సాక్షి) అందుకున్నారు. అనకాపల్లి వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో సోమవారం నిర్వహించిన కిసాన్ మేళాలో ఈ అవార్డును ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ చేతులమీదుగా అందుకున్నారు. కృష్ణకు అవార్డు రావడంపట్ల పలువురు జర్నలిస్టులు అభినందనలు తెలియజేశారు.



ఎమ్మెల్యే పీలా చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న కృష్ణ

మార్టూరులో సామాజిక బృందం విచారణ

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్:
మండలంలోని మార్టూరు గ్రామంలో సోమవారం పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. సామాజిక తనిఖీ బృందం ఆధ్వర్యంలో మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై సమగ్ర విచారణ జరిపారు. సామాజిక బృంద సభ్యుడు ఏజీ మోహన్ మాట్లాడుతూ గ్రామంలో 23లక్షల రూపాయలతో ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులు జరిగాయని అన్నారు. గ్రామంలో టీగార్డ్స్ నిర్వహణ సరిగా లేదని, డ్వాక్రా మహిళలకు ఇన్సూరెన్సు, అభయ హస్తం, పింఛన్లు వాటిపై సమగ్ర విచారణ చేపట్టామన్నారు. వీటిని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారిణి విశాలక్ష్మి, సామాజిక తనిఖీ బృందం సభ్యుడు మన్మథరావు (ఎస్‌ఆర్‌పీ), సర్పంచ్ కరణం కృష్ణ, మండల నాయకులు కోడి నాగేశ్వరరావు, ఎంపీటీసీ బాలది చంద్రవతి తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న బృంద సభ్యులు

మైన్స్ వాహనాలు నిలిపివేయకుంటే అడ్డుకుంటాం

నర్సీపట్నం, న్యూస్‌లీడర్:
నాతవరం మండలంలో గల సరుగుడు గ్రామ పంచాయతీలో మైన్స్ తవ్వకాలు జరుగుతున్నందున మైన్స్ రవాణా చేయడంలో మించిన బరువుతో వాహనాలు వెళ్లడం వలన ఆ ప్రాంతంలో ఉన్న రోడ్లన్నీ పాడైపోతున్నాయని, వెంటనే మైన్స్ యాజమానులు, రవాణా వాహనాలపై చర్యలు తీసుకోవాలని నర్సీపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పెట్ల ఉమాశంకరగణేష్ నర్సీపట్నం ఆర్డీవో కె.సూర్యారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ దీని వల్ల రాబోయే రోజుల్లో పూర్తిగా రోడ్లపై ప్రజలు ద్విచక్ర వాహనాలపై వెళ్లే అవకాశం కోల్పోయే ప్రమాదముందన్నారు. 10 రోజుల్లో సమస్య పరిష్కరించకపోతే ప్రజలందరితో కలిసి మైన్స్ వాహనాలను నిలుపుదల చేస్తామని తెలియజేశారు.



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

వరి కుప్పలు దగ్ధం

రోలుగుంట, న్యూస్‌లీడర్:
మండలంలోని కె.నాయుడుపాలెం గ్రామానికి చెందిన పారుపల్లి పాకల వద్ద ఉన్న రైతుల యొక్క వరి కుప్పలు ప్రమాదవశాత్తు నిప్పంటుకని దగ్ధమయ్యాయి. గ్రామానికి చెదిన గుములూరు బంగారి, అడిగర్ల సత్తిబాబు, గాలి బాబులు, అడిగర్ల యర్రయ్యమ్మ, కొరుప్రోలు చినబ్బాయి, పారుపల్లి రాజుబాబు, పైల దేముడు, గుములూరు బాల, ఇటంశెట్టి జ్యోతి, మాకిరెడ్డి సన్యాసయ్యలకు చెందిన వరి కుప్పలను సిందుగొండ గ్రామానికి వెళ్లే రహదారిలో ఉన్న పారిపల్లి కళ్లాల వద్ద కుప్పలను పెట్టారు. అయితే ఆదివారం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని పొగలు రావడంతో అక్కడ ఉన్న పశువుల కాపరులు చూసి గ్రామస్థులకు సమాచారం అందించడంతో గ్రామానికి చెందిన రాయపురెడ్డి ప్రసాద్ నర్సీపట్నం ఫైర్ సిబ్బంది సమాచారం అందించడంతో అప్రమత్తమై మంటలను అదుపు చేశారు. ఫైర్ సిబ్బంది మాకిరెడ్డి సత్తిబాబు చాకచక్యంగా వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం భారీ అస్తినష్టమే తప్పింది. ఈ ప్రమాదంలో రూ.లక్ష వరకు ఆస్తి నష్టం సంభవించింది.

గిరిజనుల శ్రమదానం

గొలుగొండ, న్యూస్‌లీడర్:
ఉమాధారమల్లేశ్వరస్వామి ఆలయంలో పాతమల్లంపేట, గదబపాలెం గ్రామానికి చెందిన గిరిజనులు స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. మండలంలో ధారమఠంలో గిరిజనులు ఐక్యవేదిక అధ్యక్షుడు వి.రాజుబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనుల వెనుకుబాటు తనంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలపై పోరాటాలు సాగించేందుకు యువకులు ముందుకు రావాలన్నారు. గిరిజనుల హక్కులకై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు గిరిజనులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాతమల్లంపేట మాజీ ఎంపిటిసి సభ్యుడు దేముడు, రేచికట్ల కన్నయ్య, వాడపల్లి అప్పారావు, యువకులు పాల్గొన్నారు.

ముత్యాలపాప వైఖరి స్పష్టం చేయాలి

నాతవరం వైసీపీ నాయకుల డిమాండ్



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

నాతవరం, న్యూస్‌లీడర్:
మాజీ ఎమ్మెల్యే బోళెం ముత్యాలపాప వైఖరి స్పష్టం చేయాలని నాతవరం వైసిపి నాయకులు డిమాండ్ చేశారు. నాతవరంలో వైసిపి నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వైసిపి మండల నాయకులు శెట్టి సూకరాజు మాట్లాడుతూ ఇప్పటి వరకు నిశబ్ధంగా ఉన్న ముత్యాలపాప ఇప్పుడు వైసిపి పార్టీ అంటూ తిరగడం సరైంది కాదన్నారు. నాలుగు సంవత్సరాలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు చూడని ముత్యాలపాప ఇప్పుడు సడగ్గా వైసిపి పార్టీ అంటూ ప్రచారం చేసుకోవడం తగదన్నారు. గతంలో టీడీపీకి ఏజెంట్‌గా వ్యవహరించిన ముత్యాలపాప ప్రస్తుతం వైసిపి అనడం హాస్యస్పదంగా ఉందన్నారు. నిజంగా వైసిపి పార్టీపై అభిమానం ఉంటే వైసిపి అధ్యక్షులు జగన్మోహనరెడ్డి వద్దకు వెళ్లి పార్టీ కండువా వేసుకొని రావాలని చెప్పారు. ఎన్నికలు రానున్న నేపధ్యంలో తన ఉనికి చాటుకునేందుకు ఇలా చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబరు పైల పోతురాజు, పైల సునీల్, జిల్లేడుపూడి సర్పంచ్ లాలం లోవ, వరహాలబాబు, ఇటంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేత్ర వైద్యులను పూర్తిస్థాయిలో నియమించాలి

మాడుగుల, న్యూస్‌లీడర్:
మాడుగుల ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో నేత్ర వైద్యుడిని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి మరువాడ ఈశ్వరరావు కోరారు. ప్రతీ సోమవారం, గురు, శనివారాలలో ఆసుపత్రికి ఎక్కువ మంది రోగులు వస్తుంటారని, దీనికి సంబంధించి నేత్రవైద్యులను వెంటనే ఏర్పాటు చేయాలని, సోమవారం ఒక్కరోజే డాక్టర్ రావడం, మిగతా రోజులలో రాకపోవడం సరైంది కాదన్నారు. ఈ విషయాన్ని మాడుగుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు దృష్టికి తీసుకెళ్లి ఆయన ద్వారా ఉన్నత అధికారులకు తెలియజేస్తామని ఆయన అన్నారు. ఇదే విషయాన్ని నేత్ర వైద్యుడు కె.వెంకటరావును వివరణ కోరగా ప్రతీ సోమవారం ఒక్కరోజే ఆసుపత్రికి వస్తున్నామని, మిగతా రోజులలో పెందుర్తిలో పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం 30 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తున్నామని చెప్పారు.



నేత్ర రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ వెంకటరావు

కొణతాలకు మద్దతుగా తరలివెళ్లిన అభిమానులు



దీక్షలో పాల్గొన్న మాజీ మంత్రి కొణతాల, అభిమానులు

మాడుగుల, న్యూస్‌లీడర్: మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ఢిల్లీలో నిర్వహిస్తున్న దీక్షకు మాడుగుల మండలం, చీడికాడ మండలాలకు చెందిన జెడ్పీటీసీ పి.సత్యవతి, పీవీజీ కుమార్, కనిశెట్టి నగేష్, అడపా నర్సింహమూర్తితో పాటు కొణతాల అభిమానులు 66 మంది సోమవారం ఉదయం కొణతాల రామకృష్ణతో కలిసి ఇండియా గేట్ వద్ద దీక్ష చేపట్టారు. ఈ విషయంపై పీవీజీ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ఇవ్వాలని, రైల్వేజోన్ ఏర్పాటు చేయాలని, పోలవరానికి నిధులు కేటాయించాలని పలు రకాల సమస్యలపై దీక్షలు చేపట్టామని ఆయన తెలిపారు.

జగనన్నతో నడుద్దాం

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్:
వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర 1000 కి.మీ.కి చేరుకోవడంతో పార్టీ ఆదేశాల ప్రకారం ప్రతి మండలంలో వాక్‌విత్ జగనన్న పేరుతో పాదయాత్ర నిర్వహించాలని పార్టీ ఆదేశించడంతో మండలంలోని వడ్డాది కూడలి నుండి విజయరామరాజు పేట వరకు సోమవారం వైసీపీ పాదయాత్ర నిర్వహించింది. పార్టీ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో పాదయాత్ర ఉత్సాహంగా కొనసాగింది. మండలంలోని వివిధ గ్రామాల నుండి పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ చంద్రబాబు ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. జగన్ పాదయాత్రకు విశేష స్పందన లభిస్తుందన్నారు. నాలుగేళ్లయినా ఎన్నికల హామీలను తేదేపా అమలు చేయలేక పోయిందన్నారు.మళ్లీ రాజశేఖర్‌రెడ్డి స్వర్ణయుగం రావాలంటే జగన్ ముఖ్యమంత్రి కావలసి ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలశాఖ అధ్యక్షుడు కె.అచ్చింనాయుడు, పార్టీ నాయకులు దేగల అచ్చింనాయుడు, కె.తమ్మునాయుడు, తమరాన రామకోటి, ఎస్ నానాజీ, సాయం రమేష్, దొండా శ్రీరామూర్తి, దొండా నారాయణమూర్తి, పొలిమేర కృష్ణ, వీర్ల సురేష్, పాల్గొన్నారు.



వడ్డాది నుండి పాదయాత్ర చేస్తున్న వైసీపీ

పాడేరు సభలను జయప్రదం చేయాలి

నాతవరం, న్యూస్‌లీడర్:
ఫిబ్రవరి 9, 10, 11 తేదీల్లో పాడేరులో జరుగు 23వ మహాసభలను సిపిఐ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యుడు చంద్రశేఖరరావు హాజరవుతారన్నారు. కావున పార్టీ కార్యకర్తలు పార్టీ శ్రేణులు అందరూ పాడేరులో జరుగు మహాసభలకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ సమితి అధ్యక్షులు ఎస్‌కె.రజాక్, సిపిఐ మండల కార్యదర్శి అజయ్‌బాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాలేపల్లి వెంకటరమణ

మామిడిపూతను దెబ్బతీస్తున్న పొగ మంచు

నాతవరం, న్యూస్‌లీడర్:
ప్రస్తుత సీజన్‌లో మామిడి చెట్లు పూతతో కళకళలాడుతున్నాయి. మండల పరిధిలోని ములగపూడి, నాతవరం, మర్రిపాలెం, తాండవ, శృంగవరం, మర్రిపాలెం తదితర గ్రామాల్లో మామిడిచెట్లు పూతలో ఉన్నాయి. పూత రాలిపోకుండా ఉండేందుకు కొన్ని గ్రామాల్లో రైతులు ముందస్తుగా రసాయనిక మందులు పిచికారీ చేస్తున్నారు. వారం రోజులుగా విపరీతంగా కురుస్తున్న పొగ మంచు రైతులను కలవరపెడుతోంది. ప్రస్తుతం మామిడి పూత పిందె దశలో ఉంది. ఈ పరిస్థితుల్లో మంచు అధికంగా కురవడం వల్ల పూత రాలిపోయి దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉదయం రెండు నుంచి నాలుగు గంటల పాటు మంచు ప్రభావం ఎక్కువగా ఉండటంతో తమకు నష్టాలు తప్పేలా లేవని మదనపడుతున్నారు. పొగమంచు ప్రభావం తగ్గితే దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయని అంటున్నారు. మంచు ప్రభావం తగ్గి మామిడి పూత ఆశించిన స్థాయిలో ఉండాలని, మంచి దిగుబడులు సాధించాలని రైతులు ఆశాభావంతో ఉన్నారు.



పూతతో కళకళలాడుతున్న మామిడి చెట్టు

బియ్యంతోనే కడుపు నిండుతుందా..?

ప్రజాపంపిణీ వ్యవస్థ నిర్వీర్యం

చక్కెర, కిరోసిన్‌కు మంగళం



రావికమతం, న్యూస్‌లీడర్:
చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు గత ప్రభుత్వం 9 రకాల సరుకులు అందించేది. దీని వల్ల పేద లబ్ధిదారులు సంతోషంగా ఉండేవారు. ప్రస్తుత ప్రభుత్వం కొన్ని నెలలుగా కేవలం బియ్యం మాత్రమే పంపిణీ చేస్తూ మధ్యతరగతి, నిరుపేదల కడుపు కొడుతోంది. ఆధార్ అనుసంధానంతో రేషన్ కార్డులను తొలగించిన ప్రభుత్వం బయోమెట్రిక్ అంటూ నిత్యావసర సరుకుల పంపిణీని అస్తవ్యస్తం చేసింది. ఏదో విధంగా ఉపయోగపడే చక్కెర, కిరోసిన్ కూడా నిలుపుదల చేయడంతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని నెలలుగా రేషన్ దుకాణాల్లో నిత్యావసర సరుకుల పంపిణీని ప్రభుత్వం నిలిపేయడంతో బయట మార్కెట్లో సరుకులు కొనాలంటేనే సామాన్య ప్రజలు భయపడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో బియ్యం, పంచదార, కందిపప్పు, పామాయిల్, గోధుమపిండి, ఉప్పు వంటి సరుకులు ఇచ్చేవారు. కానీ ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం బియ్యం తప్ప మిగతా సరుకులకు మంగళం పాడేసింది. సెప్టెంబర్ నుంచి రేషన్ సరుకులు పెంచుతామని ప్రభుత్వం హామీ ఇచ్చినా నేటి వరకు నెరవేర్చలేదు. బియ్యం మాత్రమే పంపిణీ చేస్తే కడుపు ఎలా నిండుతుందని కార్డుదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని పూర్తిస్థాయిలో సరుకులు సరఫరా చేయాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు

తహశీల్దార్ రామారావు



మాడుగుల, న్యూస్‌లీడర్:
మండలంలో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని, దానికి సంబంధించి ఇసుక అక్రమ రవాణాకు దిగువ స్థాయి సిబ్బంది సహకారం అందిస్తున్నారనే విషయం తన దృష్టికి వచ్చిందని, ప్రభుత్వం అనుమతిలేనిదే ఇసుక రవాణా జరిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మాడుగుల తహశీల్దార్ లోకవరపు రామారావు అన్నారు. సోమవారం ఉదయం వీఆర్వోలతో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ మండలంలో మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి పంచాయతీ కార్యదర్శులతో కలిసి వీఆర్వోలు పనిచేయాలన్నారు. ఈ నెల 31వ తేదీలోపు మరుగుదొడ్లు నిర్మాణం వందశాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెండవ విడత రెవెన్యూ రికార్డుల స్వచ్ఛీకరణ కార్యక్రమం ఆరవ తేదీ నుంచి ప్రారంభిస్తున్నామని దానికి సంబంధించి రికార్డులను తయారు చేసేవిధంగా వీఆర్వోలకు ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. రెండు, మూడు రోజులలో జిల్లా కలెక్టర్ కె.ప్రవీణ్‌కుమార్ మాడుగుల మండలంలో పర్యటిస్తారని తెలిపారు. రెవెన్యూ కార్యాలయానికి వచ్చిన వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని పనులను వెంటనే చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతుల పాస్ పుస్తకాలకు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేసి అందిస్తున్నామని చెప్పారు.